# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -16 | శుక్రవారం 22-9-2023 | పేజీలు -4. | వెల రూ.2/-




## ఆమెతో శృంగారం..

వెన్నులో వణుకు పుట్టింది..

12లో

## పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే సిఎం ధ్యేయం



2లో

- పేద ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి కేసీఆర్
- దేశంలో ఎక్కడా లేని విధంగాడబుల్ బెడ్ రూమ్ ఇండ్లు
- మొదటి విడతలో 11,700 మందికి ఇండ్లు
- రెండో విడతలో 13,200 మందికి ఇండ్లు

## కెనడా సేవలు నిలిపివేసిన భారత్



- భారత్-కెనడా మధ్య ఉద్రిక్తత
- కెనడియన్లకు వీసా సేవలను ఆపేసిన భారత్
- ఖలిస్థాన్ అనుకూల అంశాలకు వ్యతిరేకంగా చర్యలు

వివరాలు 2లో

## చంద్రబాబుది ముమ్మాటికీ అక్రమ అరెస్టే

2లో

- లోక్‌సభలో గళమెత్తిన రామ్మోహన్ నాయుడు

-చంద్రబాబు అరెస్ట్‌పై గడ్కరీతో నానిప్రస్తావన



## మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చలో

### విజయసాయి రెడ్డి విజ్ఞప్తి

- శాసన మండలిలో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి

-ఏపీలో మహిళలకు 50 శాతానికి మించే రిజర్వేషన్...



న్యూఢిల్లీ:**జనవాహిని**

రాజ్యసభ, రాష్ట్రాల శాసన మండలిలో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాజ్యసభలో గురువారం మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లుకు విస్పష్టంగా మద్దతు తెలుపుతోందని ఆయన ప్రకటించారు.

లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించిన ఈ బిల్లు రాజ్యసభ, రాష్ట్రాల శాసనమండలిలో మహిళల రిజర్వేషన్‌ను విస్మరించడం తగదని అన్నారు. రాజ్యసభ, మండలిలో సభ్యులు తమ టర్మ్ పూర్తవగానే రిటైర్ అవుతుంటారు. అందువలన రెండేళ్ళకు ఒకసారి ఖాళీలు ఏర్పడుతుంటాయని అన్నారు. కాబట్టి రాజ్యసభ, మండళ్ళలో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 80, 171లను సవరించాలని ఆయన న్యాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. చట్ట సభలలో

మిగతా 2లో

# డబుల్ ఇళ్ల పంపిణీ

- హైదరాబాద్‌లో 30వేళ ఇళ్ల పంపిణీ పూర్తి
- త్వరలోనే మరో 70వేల ఇళ్ల పంపీణీ చేస్తాం
- ఒక్కపైసా ఖర్చు లేకుండా ఇళ్ల అప్పగింత
- అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నాం
- మళ్లీ ఆశీర్వదిస్తే మరిన్న కార్యక్రమాలు పూర్తి చేస్తాం
- దుండిగల్‌లో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీలో కేటీఆర్

మిగతా 2లో





మేడ్చెల్,సెపస్టెంబర్21 **జనవాహిని,** డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ అత్యంత పారదర్శకంగా జరుగుతున్న దని.. ఏ ఒక్కరికీ ఒక్క పైసా ఇవ్వవద్దని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఇల్లు కట్టి చూడు.. పెళ్లి చేసి చూడు అని పెద్దలు చెబుతుంటారు. సొంతంగా ఇల్లు కట్టాలన్నా.. ఇంట్లో ఆడబిడ్డ పెండ్లి చేయాలన్నా కష్టమని పాతకాలంలో ఈ సామెత చెప్పేవారు. కానీ ఇవాళ తెలంగాణలో అద్భుతమైన అనుభూతి కలుగుతోంది. ఇల్లు నేనే కట్టిస్తా.. పెళ్లి నేనే చేస్తా.. ఆడబిడ్డకు మేనమామగా సీఎం కేసీఆర్ అండగా ఉంటున్నారని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్‌లో రెండో విడత డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీని కేటీఆర్ ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో కట్టిన లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లలో 30 వేల ఇండ్ల పంపిణీ ఇవాల్టితో పూర్తవుతుందని అన్నారు. మిగిలిన 70 వేల డబుల్ బెడ్రూం ఇండ్లను కూడా అత్యంత పారదర్శకంగా రాబోయే నెల, నెలన్నర కాలంలో పేదల చేతిలో పెడతామని తెలిపారు. దుండిగల్‌లోని 4వేల ఇండ్లు కట్టేందుకు ఒక్కో ఇంటికి రూ.10 లక్షల చొప్పున ఖర్చయ్యింది. లక్ష ఇండ్లు హైదరాబాద్‌లో కడితే 9,718 కోట్లు ప్రభుత్వం ఖర్చు పెట్టింది. ఒక్కో డబుల్ బెడ్రూం ఇల్లు కట్టేందుకు ప్రభుత్వానికి అయిన ఖర్చు పది లక్షలు. కానీ లక్ష ఇండ్ల మొత్తానికి మార్కెట్ విలువ 50వేల నుంచి

## చంద్రయాన్-3లో మళ్లీ కదలిక

### ల్యాండ్ రోవర్‌ను నేడు నిద్రలేపే యత్నం



బెంగళూరు,సెప్టెంబర్21 **జనవాహిని**

ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 మిషన్‌లో భాగంగా గత 23న చంద్రుడి ఉపరితలంపై దక్షిణ ధృవంలో దిగి సేవలందించిన ల్యాండర్, రోవర్‌లను రీయాక్టివేట్ చేసేందుకు ఇస్రో సన్నద్ధమవుతోంది. ఇప్పటికే రోవర్ చంద్రుడి ఉపరితలంపై సుమారు 200 మీటర్ల దూరం ప్రయాణించి అక్కడి సమాచారాన్ని అందించింది.

అనంతరం దక్షిణ ధృవం సూర్యరశ్మి లేకుండా చీకటితో నిండిపోయే సమయం ఆసన్నమవ్వడంతో.. ఇస్రో శాస్త్రవేత్తలు ముందు జాగ్రత్తగా ఈనెల 2న రోవర్‌ను, 4న ల్యాండర్‌ను స్లీపింగ్ మోడ్‌లోకి పంపించారు.ఇప్పుడు మళ్లీ ల్యాండర్, రోవర్‌లు ఉన్న ప్రాంతంలో సూర్య కిరణాలు ప్రసరించనున్నాయని ఇస్రో శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. బుధ, గురువారాల్లో సూర్యరశ్మిని ఉపయోగించుకొని.. ల్యాండర్, రోవర్‌లోని బ్యాటరీలు రీచార్జ్ అవువితాయని భావిస్తున్నారు. ఈనెల 22న ల్యాండర్, రోవర్ పనితీరును ఇస్రో పునరుద్ధరించే అవకాశముంది. బ్యాటరీలు రీచార్జ్ అయ్యి ల్యాండర్, రోవర్ మళ్లీ పనిచేస్తే.. ఇస్రో అంతరిక్ష చరిత్రలో ఇది మరో అద్భుతం కానుంది.

## కాంగ్రెస్, బిజెపిలను నమ్మితే

# నట్టేట ముంచుతారు



- సంక్రాంతి ముందు వచ్చే గంగిరెద్దుల లాంటివారు
- ఎన్నికల ముందు ఇచ్చే హామీలతో మోసపోవద్దు
- కొత్తరూపాలు..కొత్త మోసాలతో వస్తున్నారు జాగ్రత్త
- దుండిగల్ సభలో ప్రజలకు మంత్రి కెటిఆర్ హెచ్చరిక



## కెనాడా నుంచి వెళ్లిపోండి..

### ఖలిస్థాన్ ఉగ్రవాది బెదిరింపు



వివరాలు 2లో

## కెనడా అడ్డాగా ఉగ్రవాద కార్యకలాపాలు

- పలు సందర్భాల్లో ఆధారాలు
- ఇచ్చినా చర్యలు శూన్యం
- నిజ్జర్ హత్యపై ట్రుడో ఆరోపణలు రాజకీయ దురుద్దేశ్యం
- మరోమారు కెనడా తీరును
- తప్పుపట్టిన భారత విదేశాంగశాఖ



2లో

# కాంగ్రెస్,బిజెపిలను నమ్మితే నట్టేట ముంచుతారు

మేడ్చెల్,సెపస్టెంబర్21ఢిల్లీ, బెంగళూరు నంచి వచ్చి వచ్చే హామీలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు మంత్రి కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్, బిజెపిలను నమ్ముకుంటే నమ్మేట మునుగుతారని హెచ్చరించారు. సంక్రాంతికి గంగిరెద్దు వచ్చినట్టుగా ఎన్నికల ముందు ఇష్టమొచ్చినట్టు మాటలు చెప్పే వాళ్లు వస్తున్నారని ఎద్దేవా చేశారు. అలాంటి వాళ్ల మాటలకు మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.దిల్లీ నుంచి వచ్చిన వారి హామీలను నమ్మొద్దని అన్నారు.దుండిగల్‌లో రెండో విడత డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్,బిజెపిల తీరుపై మండిపడ్డారు. పనితో గెలవలేక.. ఇదివరకు ఏం చేసింర్రో చెప్పలేక.. కొత్త రూపాల్లో వస్తున్నారని.. ఇష్టమొచ్చిన హామీలు ఇస్తున్నారని తెలిపారు. వాళ్లు ఇచ్చి హామీలు నమ్మి మోసపోదామా అని ప్రశ్నించారు. ప్రజలు తొందరపడొద్దని.. ప్రజలు, రైతులపై కేసీఆర్ కంటే ఎక్కువ ప్రేమ ఉన్న నాయకులు భారతదేశంలో ఎవరైనా ఉన్నారా అని ఆలోచించుకోవాలని సూచించారు.వాళ్లు చెప్పినదానికంటే ఎక్కువ సంక్షేమ కార్యక్రమాలు చేయాలని కేసీఆర్‌కు కూడా ఉందని అన్నారు. తప్పకుండా వాళ్లు చెప్పినదానికంటే బ్రహ్మాండగా పేదలను ఆదుకోవాలని కేసీఆర్ ఆలోచన చేస్తున్నారని తెలిపారు. ఆ విషయాలను తొందరలోనే సీఎం కేసీఆర్ చెబుతారని పేర్కొన్నారు. కొత్తగా రాష్ట్రం ఏర్పాటైనప్పటికీ ఈ తొమ్మిదేండ్లలో అభివృద్ధి,

సంక్షేమంలో జోడెద్దుల మాదిరిగా తెలంగాణ రాష్ట్రం ప్రగతి బాటలో ముందుకెళ్తున్నదని అన్నారు. 'ఒకప్పుడు హైదరాబాద్‌లో ఏ బస్తీకి పోయినా మంచి నీళ్ల కోసం లొల్లి కనిపించేదని, ఖైరతాబాద్ జలమండలి ముందు నుంచి వెళ్దామంటే భయంగా ఉండేదన్నారు. ఎప్పుడు చూసినా ఖాళీ బిందెలు, ఖాళీ కుండలు పెట్టి ధర్నాలు చేసేవాళ్లు. కరెంటు గోస చెప్పక్కర్లేదు. అపార్ట్‌మెంట్ కిందకు వెళ్తే డీజిల్ కంపుతో ముక్కులు పగిలిపోయేవి. ఇన్వర్టర్లు, జనరేటర్లు లేకపోతే జ్యూస్ స్టాల్, జిరాక్స్ సెంటర్లు నడుపుకోలేని అవస్థ. గణేశ్ పండగ వచ్చిందంటే వారం రోజులు కర్ఫ్యూ కంపల్సరీ ఉండేవని గుర్తుచేశారు. ఇవాళ ఆ పరిస్థితులు ఉన్నాయా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగున్నాయని.. మంచినీళ్ల సౌలత్ మంచిగైందని.. రోడ్లు బాగైనయని.. పేదలకు కడుపు నిండా పింఛన్ వస్తున్నదని.. డబుల్ బెడ్రూం ఇండ్లు వస్తున్నాయని తెలిపారు. ఇన్ని పనులు చేసుకుంటూ ముందుకు పోతున్న ఈ ప్రగతి చక్రాలను ఆపేందుకు.. వాటికి అడ్డుకట్ట వేసేందుకు ఎన్నికల ముందు కొంతమంది

వస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీపై మంత్రి కేటీఆర్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. చాయ్ అమ్ముకునేవారు దేశాన్ని మోసం చేయొద్దని వ్యాఖ్యానించారు. ఇళ్ల పట్టా అందుకున్న ఓ మహిళను ఏం చేస్తావని కేటీఆర్ ప్రశ్నించగా.. చాయ్ అమ్ముకుంటానని ఆమె బదులిచ్చారు.

ఈ క్రమంలో చాయ్ అమ్ముకునే వాళ్లు దేశాన్ని మోసం చేయొద్దని కేటీఆర్ అన్నారు. ఆయన మాటలతో ఆ మహిళ ఒక్కసారిగా కంగారు పడ్డారు. 'నీ గురించి అనలేదు.. కంగారుపడొద్దు' అని కేటీఆర్ మహిళకు సూచించారు. చాయ్ అమ్మి దేశాన్ని మోసం చేసే వాళ్ల గురించి అన్నానని తెలిపారు.

# కెనడా అడ్డాగా ఉగ్రవాద కార్యకలాపాలు

న్యూఢిల్లీ,సెపస్టెంబర్21 ఖలిస్థానీ అంశంపై కెనడా వ్యవహరిస్తున్న తీరును భారత్ మరోసారి తీవ్రంగా తప్పుబట్టింది. ఆ దేశం తీవ్రవాదులు, అతివాదులకు స్వర్గధామంగా మారిందని ధ్వజమెత్తింది. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రికత్తలు నెలకొన్న వేళ.. కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరీందమ్ బాగ్చి ఈ వ్యవహారంపై గురువారం మీడియాతో మాట్లాడారు. ఖలిస్థానీ సానుభూతిపరుడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉండొచ్చని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలు.. రాజకీయ ప్రేరేపితమేనని దుయ్యబట్టారు. ఇక, భద్రతాపరమైన పరిస్థితుల కారణంగానే కెనడియన్లకు వీసా సర్వీసులను నిలిపివేసినట్లు ధ్రువీకరించారు. భారత్‌పై కెనడా చేసిన ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమేనని అనిపిస్తోంది. హర్‌దీప్ సింగ్ నిజ్జర్ ఘటన గురించి ఆ దేశం ఎలాంటి అధికారిక సమాచారం ఇవ్వలేదు. కానీ, కెనడా గడ్డపై జరుగుతున్న నేరపూరిత కార్యకలాపాలు, వ్యతిరేక శక్తులకు సంబంధించి అన్ని ఆధారాలను ఆ దేశానికి ఇచ్చాం. గత కొన్నేళ్లుగా దాదాపు 20-25 మంది వ్యక్తులను మన దేశానికి అప్పగించాలని కెనడాను కోరాం. అయితే, అటు వైపు నుంచి ఎలాంటి స్పందనా లేదు. మన డిమాండ్లపై కెనడా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఆ దేశం వ్యవస్థీకృత నేరాలకు అడ్డాగా మారుతోంది. తీవ్రవాదులు, అతివాదులకు స్వర్గధామంగా ఉంటోంది. అంతర్జాతీయంగా పోతున్న పరువు గురించి



కెనడా ఆలోచించుకోవాలని బాగ్చి దుయ్యబట్టారు. కెనెడా దేశంలో మన హైకమిషన్లు, కాన్సులేట్లను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు పెరుగుతున్నాయి. ఈ పరిణామాలు సాధారణ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నాయి. భద్రతాపరమైన ఉద్రిక్తతల కారణంగానే కెనడియన్ల వీసా దరఖాస్తులను పక్రియలను హైకమిషన్లు, కాన్సులేట్లు పూర్తిచేయలేకపోతున్నాయి. అందుకే, అన్ని రకాల వీసాల జారీలను నిలిపివేశాం అని అన్నారు. ఇతర దేశాల నుంచి దరఖాస్తులు చేసుకునే కెనడియన్లకు కూడా వీసాలు ఇవ్వలేం. కెనడియన్లు భారత్‌కు రాకుండా అడ్డుకోవాలనేది మా విధానం కాదు. సరైన వీసాలతో వారు ఎప్పుడైనా ఇండియాకు రావొచ్చన్నారు. కానీ ఆ దేశంలోని పరిస్థితులు మన హైకమిషన్ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నాయని బాగ్చి వివరించారు. కెనడాలో ఉన్న మన దౌత్యవేత్తల కంటే.. భారత్‌లో ఆ దేశ దౌత్యవేత్తల సంఖ్య చాలా ఎక్కువ. ఈ విషయంలో ఇరు దేశాల మధ్య సమానత్వం ఉండాలి. అంతేగాక, భారత అంతర్గత వ్యవహారాల్లో కెనడా దౌత్యవేత్తలు జోక్యం చేసుకుంటున్నారు. కెనడా తమ దౌత్య సిబ్బందిని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. ఇక, మన దేశంలో ఉన్న విదేశీ దౌత్యవేత్తలకు పూర్తి భద్రత కల్పిస్తున్నాం. కెనడా కూడా మన దౌత్యవేత్తల భద్రత పట్ల అంతే నిబద్ధతతో ఉండాలని మేం కోరుతున్నామని బాగ్చి వెల్లడించారు. ఇక, ట్రూడో ఆరోపణలను ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లామని, ఆయన వాటిని తోసిపుచ్చారని తెలిపారు. కెనడాలోని భారత పౌరులకు అడ్వైజరీ జారీ చేశామని, ఎలాంటి సమస్య ఎదురైనా వారు కాన్సులేట్‌ను సంప్రదించొచ్చని చెప్పారు.

# పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే సిఎం ధ్యేయం

హైదరాబాద్ : పేదలు గొప్పగా బతకాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు అందజేస్తున్నారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చర్లపల్లిలో వెయ్యి మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండటం మన అదృష్టం అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభ్యత్వమే అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఉచితంగా అందిస్తున్నది. నగరంలో పేదల కోసం

లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిస్తుందని, దశల వారీగా అర్హులైన పేదలందరికి పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా అర్హులకు ఇండ్లను కేటాయిస్తామన్నారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందన్నారు.

మొదటి విడతలో 11,700 మందికి ఇండ్లు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. రెండో విడతలో 13,200 మందికి ఇండ్లు కేటాయిం చామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యసభ ముందుకు మహిళా బిల్లు




న్యూఢిల్లీ,సెప్టెంబర్21:చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధినియం' బిల్లు గురువారం ఉదయం రాజ్యసభ ముందుకు చేరింది. సభ ప్రారంభంకాగానే కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మహిళా బిల్లును సభలో ప్రవేశపెట్టారు. దీనిపై సభలో చర్చ చేపట్టారు. చర్చ అనంతరం బిల్లుపై ఓటింగ్ నిర్వహిస్తారు. అయితే, ఈ బిల్లుకు విపక్ష సభ్యులు మద్దతు తెలుపుతుండటంతో ఎగువ సభలో బిల్లు ఆమోదం పొందడం లాంఛనంగా కనిపిస్తోంది. ఉభయ సభల ఆమోదం అనంతరం రాష్ట్రపతి ముద్రతో బిల్లు చట్టరూపం దాల్చనుంది. అయితే, నియోజకవర్గాల పునర్విభజన పూర్తైన తర్వాతే ఈ బిల్లు అమల్లోకి రానున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది.

# పారదర్శకంగా డబుల్ ఇళ్ల పంపిణీ

(మొదటి పేజి తరువాయి)

60 వేల కోట్ల వరకు ఉన్నది. ఆ ఆస్తులను కేసీఆర్ ప్రభుత్వం పేదల చేతిలో పెడుతున్నది. ఒక్క రూపాయి లంచం చెల్లించాల్సిన అవసరం లేకుండా పారదర్శకంగా ఈ ఇండ్ల కేటాయింపులు చేశామని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా మొదటి విడత డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో జరిగిన ఆసక్తికర విషయాన్ని వివరించారు. జగద్గిరిగుట్ట డివిజన్ 126వ డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కౌసల్యకు మొదటి విడతలో డబుల్ బెడ్రూం ఇల్లు వచ్చిందని.. అదే డివిజన్‌లోనే బీజేపీ నాయకురాలు సునీతకు కూడా మొదటి విడతలోనే ఇల్లు వచ్చిందని తెలిపారు. ఇవాళ దాదాపు 13,300 డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేస్తున్నాం. ఇవాల్టితో హైదరాబాద్‌లో కట్టిన లక్ష ఇండ్లలో 30వేల ఇండ్ల పంపిణీ ఇవాళ పూర్తవుతుంది. మిగతావి కూడా రాబోయే నెల, నెలన్నర కాలంలో ఇదే పద్ధతిలో.. ఇంతే పారదర్శకంగా మీ చేతులో పెడతాం. ' అని మంత్రి కేటీఆర్ అన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం ఏ ఒక్కరికీ ఒక్క పైసా ఇవ్వకండి అని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. కేసీఆర్ ఆలోచన మేరకు ఈ ఒక్క రోజు 8 ప్రాంతాల్లో పంపిణీ చేసిన 13300 ఇండ్లలో దివ్యాంగులకు 470, దళితులకు 1,923.. గిరిజనులకు 655, మిగిలినవారికి 8652 పంపిణీ చేశామని తెలిపారు. ఇవాళ వచ్చేటప్పుడు పేపర్‌లో ఒక వార్త చూసిన. అర్హులేమో పెద్ద సంఖ్యలో ఉన్నరు. ఇస్తున్నవి సరిపోతలేవని అంటున్నరు. మీ అందర్నీ ఒక్కటే ఆలోచించమని చెబుతున్న. ఈ ప్రభుత్వం వచ్చి తొమ్మిదేండ్లు అయ్యింది. ఈ ప్రభుత్వం వచ్చినంక నీళ్ల వసతి బాగు చేసుకున్నం. రోడ్లు బాగు చేసుకున్నం. కరెంటు బాగు చేసుకున్నం. శాంతిభద్రతలను పటిష్టం చేసుకుని.. పెట్టుబడులను ఆకర్షిస్తూ దేశంలో

నంబర్‌వన్ స్థానానికి వచ్చినం. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనలో నంబర్‌వన్ స్థానంలో ఉన్నాం. హైదరాబాద్ నగరం శరవేగంగా విస్తరిస్తున్నం. కొత్త లింక్ రోడ్లు వేసుకుంటున్నం.. బ్రహ్మాండమైన నాలాలు ఏర్పాటు చేసుకుంటున్నం. ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటున్నం. లక్ష డబుల్ బెడ్రూంల కోసం దాదాపు 9,718 కోట్లు ఖర్చు పెట్టినం. మా మీద విమర్శలు చేసే నాయకులను అడుగుతున్న. భారతదేశంలో ఇంకో 27 రాష్ట్రాలు ఉన్నాయి కదా ఎక్కడైనా ఒక్క రాష్ట్రంలో ఇంత అద్భుతమైన డబుల్ బెడ్రూం ఇండ్లు చూపిస్తారా అని మంత్రి కేటీఆర్ సవాలు విసిరారు. ఎక్కడైనా 560 చదరపు అడుగుల్లో రెండు పడక గదులు, రెండు బాత్‌రూంలు, ఒక హాలు, ఒక కిచెన్‌తో కూడిన డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ కానీ, బీజేపీలో కానీ ఎక్కడైనా ఉన్నదా? అని ప్రశ్నించారు.

భారతదేశంలో ఏ నగరంలో కూడా ఇంత పెద్ద ఎత్తున బస్తీల రూపురేఖలు మార్చిన దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాతనే మన జీవన ప్రమాణాలు బాగుపడుతున్నాయని.. కేసీఆర్ నాయకత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు. అర్హులైన వారందరికీ ఇండ్లు ఇచ్చే బాధ్యత మాదేనని తెలిపారు. తప్పకుండా భవిష్యత్తులో వారందరికీ ఇచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఒకేసారి అందరికీ ఇవ్వాలని మాకు కూడా ఉన్నది.

కానీ ఇన్ని కార్యక్రమాలు, మధ్యలో రెండేండ్లు కరోనాలాంటి సంక్షోభం. దానివల్ల ఆర్థిక పరిస్థితి కూడా దెబ్బతిన్నది. అయినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రైతులకు రెండుసార్లు రుణమాఫీ చేసుకున్నం. రైతుబంధు కింద 73వేల కోట్లు రైతుల ఖాతాలో వేస్తున్నాం. దళితబంధు వంటి విప్లవాత్మక పథకం తెచ్చి దళితోద్ధరణలో భారతదేశానికే ఆదర్శంగా నిలిచాం. పారిశ్రామికీకరణ, కొత్త పరిశ్రమలు ఆకర్షించడంలోనూ ముందున్నాం. దుండిగల్‌కు కూడా కొత్త పరిశ్రమను తీసుకురాబోతున్నాం.

ఈ ప్రాంతం రూపురేఖలు తప్పకుండా మారుస్తాం. అని మంత్రి కేటీఆర్ చెప్పారు.వాళ నగర వ్యాప్తంగా 9 ప్రాంతాల్లో మేయర్ ఆధ్వర్యంలో మంత్రులు రెండో విడతగా 13,300 ఇళ్లను పంపిణీ చేస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చలో విజయసాయి రెడ్డి విజ్ఞప్తి

(మొదటి పేజి (తరువాయి)

మహిళలకు రిజర్వేషన్ కల్పించే చారిత్రాత్మకమైన బిల్లును ఈరోజున సభలో ప్రవేశపెట్టినందున ప్రతి ఏటా జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మాదిరిగానే చరిత్రలో మహిళల ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా సెప్టెంబర్ మాసాన్ని చారిత్రక మహిళా మాసంగా జరుపుకునేలా ప్రకటించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఏపీలో మహిళలకు 50 శాతానికి మించే రిజర్వేషన్...

1992లో రాజ్యాంగంలోని 73, 74 ఆర్టికల్స్‌ను సవరించడం ద్వారా పంచాయతీలు, మునిసిపాలిటీలలో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు విజయసాయిరెడ్డి. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం చట్టబద్దంగా నిర్దేశించిన 33 శాతానికి మించే పంచాయతీలు, స్థానిక సంస్థలలో ప్రాతినిధ్యం కల్పించి మహిళా అభ్యున్నతి పట్ల తమ చిత్తశుద్ధిని చాటుకుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళకు ఏ విధంగా పెద్ద పీట వేసిందో గణాంకాలతో సహా ఆయన వివరించారు.

# కెనాడా నుంచి వెళ్లిపోండి..

## ఖలిస్థాన్ ఉగ్రవాది బెదిరింపు

ఒట్టావా (కెనడా), సెప్టెంబర్ 21 ఇండియాకు వెళ్లిపోవాలని కెనడాలోని భారతీయ హిందువులను ఖలిస్థాన్ ఉగ్రవాది బెదిరించాడు. కెనడా పట్ల, ఆ దేశ రాజ్యాంగం పట్ల విధేయతను భారతీయ హిందువులు తిరస్కరించారని నిషేధిత ఖలిస్థాన్ అనుకూల గ్రూప్, సిక్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జే) నాయకుడు, ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ ఆరోపించాడు. ఖలిస్థాన్ అనుకూల సిక్కులు కెనడాకు ఎల్లప్పుడూ విధేయులుగా ఉన్నారని తెలిపాడు. అలాగే వారు ఎప్పుడూ కెనడా వైపు ఉంటారని, ఎల్లప్పుడూ ఆ దేశ చట్టాలు, రాజ్యాంగాన్ని సమర్థించారని చెప్పాడు. 'మీ గమ్యం భారత్. కెనడా వదిలి భారతదేశానికి వెళ్ళండి' అని కెనడాలోని భారతీయ

హిందువులను తాజా వీడియోలో బెదిరించాడు.కాగా, జూన్‌లో కెనడా భూభాగంలో జరిగిన ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యకు భారత ప్రభుత్వ ఏజెంట్లతో సంబంధం ఉందని, నమ్మదగిన ఆధారాలు ఉన్నాయని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో సోమవారం హౌస్ ఆఫ్ కామన్స్‌లో ఆరోపించారు. భారత్‌ను రెచ్చగొట్టడం లేదన్న ఆయన, నిజ్జర్ హత్యను

త్యంత తీవ్రంగా పరిగణించాలని భారత ప్రభుత్వాన్ని కోరారు.మరోవైపు జస్టిన్ ట్రూడో వ్యాఖ్యల నేపథ్యంలో కెనడా, భారత్ మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు దౌత్య అధికారులను బహిష్కరించాయి. అయితే కెనడా ఆరోపణలను భారత్ ఖండించింది. అలాగే కెనడాలోని భారతీయులు, విద్యార్థులు, ఆ దేశానికి వెళ్లే పౌరులు అప్రమత్తంగా ఉండాలంటూ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బుధవారం సూచన జారీ చేసింది.

# చంద్రబాబును జైల్లోనే చంపే కుట్ర

(మొదటి పేజి (తరువాయి)

తెలిపారు. చంద్రబాబు ఇదే జైలులో ఉండటంతో.. ఈ అంశం తమకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని రామకృష్ణ చెప్పారు. చంద్రబాబుకు జైలులో సరైన రక్షణ కల్పించాలని నందమూరి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీ గంజేటి వీర వెంకట సత్యనారాయణ మృతిపై జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్ స్పందించారు.

దోపిడీ కేసులో ఈనెల 6న సత్యనారాయణ జైలుకు వచ్చాడని.. జ్వరం, ప్లేట్‌లెట్లు లక్షన్నరకు పడిపోవడంతో 7న రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చేర్పించామన్నారు.

అత్యవసర వైద్య సహాయం కోసం ఈనెల 19న కాకినాడ జీజీహెచ్‌కు తరలించామని డీఐజీ చెప్పారు. డెంగ్యూతో రిమాండ్ ఖైదీ బుధవారం మృతిచెందారని తెలిపారు. జైలులో దోమల నివారణకు సంబంధిత శాఖతో కలిసి చర్యలు చేపట్టామన్నారు. ఫాగింగ్ చేశామని.. ఇవాళ కూడా చేస్తామని చెప్పారు. జైలులో దోమల లార్వా ఆనవాళ్లేమీ లేవని డీఐజీ తెలిపారు.

# చంద్రబాబుది ముమ్మాటికీ అక్రమ అరెస్టే

న్యూఢిల్లీ,సెపస్టెంబర్21 తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుపై ఆ పార్టీ ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు లోక్‌సభ వేదికగా మరోసారి గళమెత్తారు. ఇంధన రాకెట్ల ప్రయోగాలు చేసిన ఇస్రో మాజీ శాస్త్రవేత్త నంబి నారాయణ్‌ను తప్పుడు కేసులతో ఎలా నిర్బంధించారో తమ నాయకుడ్ని కూడా అలాగే అరెస్టు చేశారన్నారు. ఎంతో మంది యువనాయకులకు స్ఫూర్తినిచ్చిన నాయకుడిపై రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే తప్పుడు కేసులు పెట్టారని చెప్పారు. మరోవైపు రూ.43 వేల కోట్ల దేశ సంపదను దోచుకున్న నాయకుడు.. బెయిల్‌పై వచ్చి 10 ఏళ్లయినందుకు కొందరు సంబరాలు చేసుకుంటున్నారని రామ్మోహన్ ఎద్దేవా చేశారు. ఇదిలావుంటే తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఎలాంటి తప్పు చేసే వ్యక్తి కాదని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. గురువారం పార్లమెంట్ వద్ద తెదేపా ఎంపీ కేశినేని నానితో మాట్లాడిన గడ్కరీ.. చంద్రబాబు యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు మచ్చలేని ప్రజా సేవకుడు. భగవంతుని ఆశీస్సులతో కడిగిన ముత్యంలా కేసు నుంచి బయటపడతారని గడ్కరీ చెప్పినట్టు కేశినేని నాని ట్వీట్ చేశారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన చంద్రబాబు రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న విషయం తెలిసిందే.

# కెనడా సేవలు నిలిపివేసిన భారత్

న్యూఢిల్లీ,సెప్టెంబర్21 భారత్-కెనడా మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో కెనడియన్లకు వీసా సేవలను భారత్ గురువారం నిలిపివేసింది. ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ ప్రమేయం ఉందని కెనడా ఆరోపించిన అనంతరం ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. నిర్వహణ పరమైన కారణాలతో సెప్టెంబర్ 21 నుంచి భారతీయ వీసా సేవలు తదుపరి నోటీసులు వెలువడే వరకూ నిలిచిపోయాయని కెనడియన్ల వీసా దరఖాస్తులను పరిశీలించేందుకు



నియమించిన ప్రైవేట్ ఏజెన్సీ బీఎల్ఎస్ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. కాగా, కెనడియన్ల వీసా సేవల నిలిపివేతను భారత్ అధికారులు ధ్రువీకరించారు. మరోవైపు భారత్, కెనడా మధ్యసంబంధాలు దెబ్బతినడంతో కెనడాలో భారతీయులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తమ పౌరులకు భారత్ మార్గదర్శకాలకు జారీ చేసింది. ఇక కెనడాలోని ఖలిస్థాన్ అనుకూల అంశాలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలన్న భారత్ పిలుపు పట్ల ఆ దేశ ప్రభుత్వం ఉదాసీనత కారణంగా ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించినట్లు తెలిపింది. దీంతో కెనడాలో భారత వ్యతిరేక కార్యకలాపాలు, రాజకీయ ప్రేరేపిత, ద్వేషపూరిత నేరాలు, హింస పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. భారత వ్యతిరేక ఎజెండాను వ్యతిరేకించే భారత పౌరులకు బెదిరింపులు వస్తున్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో కెనడాలోని భారత పౌరులు, విద్యార్థులు, ఆ దేశానికి వెళ్లాలనుకునే భారతీయులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అత్యవసర పరిస్థితుల్లో కెనడాలోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని భారత పౌరులను కోరింది. ఈ మేరకు బుధవారం సూచనలు జారీ చేసింది. ఒట్టావాలోని భారత హైకమిషన్ వెబ్‌సైట్ ప్రకారం కెనడాలో 2,30,000 మంది భారతీయ విద్యార్థులు, 7,00,000 మంది ప్రవాస భారతీయులు ఉన్నట్లు అంచనా.

# తెలంగాణ ఎన్నికలపై అస్పష్టత

## జమిలితో షెడ్యూల్ మారుతుందా అన్న చర్చ

## స్పష్టమైన సంకేతాలు ఇవ్వలేక పోతున్న ఇసి




హైదరాబాద్,సెప్టెంబర్21 షెడ్యూల్ ప్రకారం డిసెంబర్‌లో రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరగాల్సి ఉంది. జమిలి అన్న ఊహాగానాలతో అసలు సకాలంలో ఎన్నికలు జరుగుతాయా లేదా అన్న చర్చ సాగుతోంది. జమిలి ఉంటుందా లేక..తెలంగాణలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయా అన్నది ఎవ్వరూ స్పష్టం చేయడం లేదు. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని భావించిన టీఆర్ఎస్ 115 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను ప్రకటించింది. ఆ తర్వాతే రకరకాల గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్, బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించాయి. కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు దాదాపు వెయ్యి మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. బీజేపీ నుంచి పోటీకి ఆరు వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. అయితే ఇసి మాత్రం తన పని తాను చేసుకుంటూ పోతోంది. రాష్ట్రంలో ఎన్నికలకు ఇప్పటికే ఈసీ ఏర్పాట్లు మొదలుపెట్టింది. జమిలితో సంబంధం లేకుండా అక్టోబర్ నెలలో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశముందని ప్రచారం జరుగుతోంది.

రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం బృందం అక్టోబర్ 3వ తేదీ నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించనుంది. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ సంసిద్ధతను సమీక్షించడంతోపాటు రాజకీయ పార్టీలతో సమావేశం కానుంది. అక్టోబర్ 3వ తేదీన జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రాజకీయ పార్టీల నేతలతో సమావేశమై ఎన్నికల నిర్వహణాపరమైన అంశాలపై చర్చించనుంది. మరోవైపు, ఎక్సైజ్, ఆదాయపన్ను, జీఎస్టీ, రవాణా, తదితర నిఘా విభాగాల అధికారులు, బ్యాంకర్లతో కూడా సమావేశం కానుంది. ఈ సందర్భంగా డబ్బు, మద్యం, ఉచిత కానుకల ప్రవాహాన్ని కట్టడి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తుంది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, కేంద్ర, రాష్ట్ర పోలీస్ బలగాల నోడల్ అధికారులతో సమావేశమై భద్రతా పరమైన ప్రణాళిక, ఏర్పాట్లపై సమీక్షించనుంది.

ఇక జిల్లాలవారీగా ఎన్నికల ప్రణాళిక ఏర్పాట్లపై సమీక్షించనుంది. మూడో రోజు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు సీఎస్, డీజీపీ, తదితర అధికారులతో సమావేశమై ఎన్నికల ఏర్పాట్లపై కేంద్ర ఎన్నికల సంఘం బృందం సమీక్షించనుంది. ఆ తర్వాత అధికారులు ఓటర్ల అవగాహనా కార్యక్రమాలపైనా అధికారులు దృష్టి సారించనున్నారు. ఓటర్ల జాబితా, పౌరుల భాగస్వామ్యానికి సంబంధించి ప్రచారం నిర్వహిస్తున్న ప్రముఖులు, దివ్యాంగ ఓటర్లు, యువ ఓటర్లతో ఈసీ బృందం సమావేశం కానుంది. దీంతో వీలైనంత త్వరగా అభ్యర్థులను ఫైల్ చేయాలనే ఆలోచనలో కాంగ్రెస్ ఉంది. దీని వల్ల ప్రచారం చేసుకోవడానికి ఎక్కువ సమయం ఉంటుందని, అభ్యర్థులు కూడా ప్రజల్లోకి ఇప్పటి నుంచే వెళ్లడం ద్వారా సానుకూలత లభిస్తుందని భావిస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ లోనే జరిగే అవకాశం ఉంది. ఈ మేరకు ఈసీ కూడా కార్యకలాపాలు వేగవంతం చేసింది. మొన్నటి వరకు జమిలీ ఎన్నికలు జరుగుతాయని ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. దీంతొ కొంత గందరగోళం ఏర్పడింది. మంత్రి కేటీఆర్ ఏప్రిల్ లేదా మేలో జమిలీ ఎన్నికలే జరగొచ్చని చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. దీనికి కౌంటర్ గా బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని ప్రకటించారు. ఇంతలోనే జమిలీ ఎన్నికల కోసం మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్రం కమిటీ వేసింది. కమిటీ తొలి సమావేశం సైతం జరిగింది. దీంతో ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం కాకుండా ఏప్రిల్ లో పార్లమెంటు ఎన్నికలతోపాటు జరుగుతాయనే చర్చ మొదలైంది. ఆ తర్వాత కేంద్రం మహిళా బిల్లును ప్రవేశపెట్టడంతో రిజర్వేషన్లు ఖరారు చేశాక ఎన్నికలు నిర్వహిస్తారని, ఈ క్రమంలో ఆరునెలల వరకు జాప్యం జరగొచ్చనే మరో చర్చ తెరమీదకు వచ్చింది.

దీనికి కేంద్రం వెంటనే తెరదించింది. 2027 తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని తెలిపింది.కొంత మేర స్లీప్ మోడ్ లోకి వెళ్లిన పార్టీలు మళ్లీ యాక్టివ్ అయ్యాయి. అభ్యర్థులను ఖరారు చేసే పనిలో నిమగ్నమయ్యాయి. అటకెక్కించిన దరఖాస్తులను

పరిశీలించే పనిలో నిమగ్నమయ్యాయి. వారం పది రోజుల్లో తొలి జాబితాలను విడుల చేసేందుకు రెడీ అవుతున్నాయి. డిసెంబర్ లో ఎన్నికలు నిర్వహించాలంటే అక్టోబర్ లో నోటిఫికేషన్ రిలీజ్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఎన్నికల కమిషన్ సైతం ఏర్పాట్లు చేస్తున్నది.

## కాంగ్రెస్ తొలి జాబితాలో

# 50 గెలుపు గుర్రాలు



న్యూఢిల్లీ,సెప్టెంబర్21ః గెలుపే ప్రధానంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, మొదటి దశలో 50-55 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన ఉంటుందని సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం ఢిల్లీలోని కాంగ్రెస్ వార్ రూమ్ లో తెలంగాణ అభ్యర్థుల ఎంపికపై స్క్రీనింగ్ కమిటీ భేటీ జరిగింది. అనంతరం మధుయాష్కీతో కలిసి భట్టి మీడియాతో మాట్లాడారు. స్క్రీనింగ్ కమిటీ సమావేశం మధ్యలో ఆగిందని, అయినప్పటికీ అభ్యర్థుల ఎంపికపై చాలా వరకు చర్చ జరిగిందని ఆయన చెప్పారు. 'టికెట్ల కేటాయింపులో సర్వేలు, పార్టీతో అభ్యర్థులకు ఉన్న అనుబంధం రెండింటినీ పరిగణనలోకి తీసుకుంటాం. కాంగ్రెస్ సిద్ధాంతాలతో నడిచే వారిని వదులుకోం. అదే సమయంలో గెలిచే సత్తా ఉంటే కొత్త వారికి అవకాశం ఇస్తాం. టికెట్ రాని వారికి ఏదో విధంగా సర్దుబాటు చేస్తాం' అని భట్టి పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ నుంచి మొదలుపెట్టి, రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించామని వెల్లడించారు. యాత్ర ఎప్పుడు

ప్రారంభించేది త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. అందులో తాను, రేవంత్, ఇతర సీనియర్ నేతలు పాల్గొంటారని చెప్పారు. లెఫ్ట్ పార్టీలతో పొత్తు అంశం హైకమాండ్ చూసుకుంటుందన్నారు. అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమతుల్యం పాటిస్తామని మధుయాష్కీ అన్నారు. కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీలో భేటీలో మాణిక్ రావ్ ఠాక్రే, జిగ్నేష్ మేవానీ, రేవంత్, భట్టి విక్రమార్క, మధుయాష్కీ గౌడ్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. సాయంత్రం 7 గంటలకు మొదలైన సమావేశం.. దాదాపు 45 నిమిషాల పాటు సాగింది. అభ్యర్థుల ఎంపిక, బస్సుయాత్ర, ఎన్నికల వ్యూహాలు, ఇతర అంశాలపై చర్చించారు. అయితే ఇదే సమయంలో మహిళా రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంట్ లో ఓటింగ్ జరగడంతో కమిటీ చైర్మన్ కె.మురళీధరన్ అక్కడే ఉండిపోయారు. ఎంపీలు రేవంత్, ఉత్తమ్, కోమటిరెడ్డి మాత్రం కాంగ్రెస్ వార్ రూమ్ లో ఉన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఓటింగ్ కు దూరంగా ఉన్నారని బ్రేకింగ్ రావడంతో, ఉన్నపళంగా సమావేశం మధ్యలో నుంచి పార్లమెంట్ కు వెళ్లారు. దీంతో ముఖ్య నేతలు లేని కారణంగా గురువారం మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

మరోవైపు, వైఎస్సార్ టీపీ విలీనంపై తనకు ఎలాంటి సమాచారం లేదని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే తెలిపారు. రేవంత్, భట్టి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి దామోదర్

రెడ్డి, జి.వినోద్ బుధవారం ఆయనతో సమావేశమయ్యారు. ఈ భేటీలో ఉమ్మడి ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోని కొన్ని స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. అనంతరం ఠాక్రే మీడియాతో మాట్లాడుతూ.. షర్మిల కాంగ్రెస్ లో చేరే అంశం తన దృష్టికి రాలేదని చెప్పారు.

## ఎలక్షన్ స్క్రీనింగ్ కమిటీలోకి కోమటిరెడ్డి, మధుయాష్కీ





హైదరాబాద్,సెప్టెంబర్21 కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీలోకి మరో ఇద్దరు సీనియర్ నేతలకు స్థానం దక్కింది. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ గౌడ్‌లకు చోటు కల్పించారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిర్ణయం తీసుకున్నారు. ÷-రస్తుతం ఎంపీ మురళీధరన్ అధ్యక్షతన సభ్యులుగా గుజరాత్ ఎమ్మెల్యే జిగ్నేష్ మేవాని, బాబా సిద్ధికి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. తాజాగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మధు యాష్కి లకు అందులో స్థానం లభించింది.

## ఆర్టీసీని కాపాడేందుకే..
## సర్కార్ లో విలీనంః పువ్వాడ అజయ్

హైదరాబాద్,సెప్టెంబర్21ఆర్టీసీని కాపాడుకునేందుకే సంస్థను ప్రభుత్వంలో విలీనం చేశామని రవాణా మంత్రి పువ్వాడ అజయ్ చెప్పారు. ఈ నెల 15 నుంచే ఆర్టీసీ కార్మికులు.. ప్రభుత్వ ఉద్యోగులుగా మారారని తెలిపారు. బుధవారం గచ్చిబౌలి స్టేడియం దగ్గర 25 గ్రీన్ మెట్రో లగ్జరీ బస్సులను జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. గెజిట్ రావడంతో త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేస్తుందని, తర్వాత అధికారుల కమిటీ ఏర్పాటు, రూల్స్ ప్రాసెస్ అంతా నెల రోజుల్లో పూర్తవుతాయని మంత్రి అన్నారు.. తన హయాంలోనే ఆర్టీసీ విలీన బిల్లు పాస్ కావడం ఆనందంగా ఉందని చెప్పారు. నగరంలో కాలుష్యం పెరగకుండా మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. త్వరలో మరో 1,860 డీజిల్ బస్సులు కొనుగోలు చేస్తామని వివరించారు. ప్రతి వ్యక్తికీ ఆర్టీసీతో ఎంతో అనుబంధం ఉందని, 25 గ్రీన్ మెట్రో లగ్జరీ బస్సులు ప్రారంభించడం సంతోషంగా ఉందని సంస్థ ఎండీ సజ్జనార్ అన్నారు. ఎయిర్ పోర్ట్ కు నడుస్తున్న బస్సులతో మంచి రెవెన్యూ వస్తున్నదని తెలిపారు. టీ కారిడార్ కు ట్రాన్స్ పోర్ట్ పెంచుతున్నామని, మహిళల కోసం సైబర్ లైనర్ పేరుతో బస్సులు నడుపుతున్నామని చెప్పారు. త్వరలో వీటి సంఖ్య పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బస్సులు సరఫరా చేసిన ఓలెక్ట్రా ఎండీ ప్రదీప్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇక 'సున్నా' మార్కులొచ్చినా పీజీ సీటు



అమరావతి, సెప్టెంబర్21 ఈ ఏడాది నీట్ పీజీ ఎగ్జామ్ రాసిన అందరికీ కౌన్సెలింగ్ అవకాశం ఇస్తున్నట్లు మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ(ఎంసీసీ) ప్రకటించింది. నెగటివ్ మార్కులు వచ్చిన అభ్యర్థులు మినహా మిగిలిన వారంతా పీజీ సీటు పొందే వీలు కల్పించింది. కేంద్ర ఆరోగ్యశాఖ సూచన మేరకు, కటాఫ్ స్కోర్‌ను జీరోగా నిర్ణయించామని పేర్కొంది. దేశవ్యాప్తంగా ఏటా సుమారు వెయ్యికి పైగా పీజీ సీట్లు మిగిలిపోతున్నాయి. ఇందులో నాన్ క్లినికల్, పారా క్లినికల్ సీట్లే అత్యధికంగా ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో కట్ ఆఫ్ తగ్గిస్తే, ఆ సీట్లన్నీ నిండుతాయని కేంద్ర ఆరోగ్యశాఖకు ఐఎంఏ ఓ లేఖ రాసింది. కటాఫ్ తగ్గించడం వల్ల నష్టం లేదని, పీజీ కోసం ఎదురుచూస్తున్న డాక్టర్లకు మేలు జరుగుతుందని కోరింది. కాగా, కొత్త కట్ ఆఫ్ నేపథ్యంలో కౌన్సెలింగ్‌లో పాల్గొనదల్చుకున్న స్టూడెంట్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ సూచించింది. ఆల్ ఇండియా కోటా మూడో రౌండ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఇప్పటికే రిజిస్టర్ చేసుకున్న స్టూడెంట్స్ మళ్లీ రిజిస్టర్ చేసుకోవాల్సిన అవసరం లేదని ఎంసీసీ తెలిపింది. జనరల్ అభ్యర్థులకు 50శాతం, దివ్యాంగులకు 45 శాతం, రిజర్వేషన్ అభ్యర్థులకు 40 శాతం పర్సంటేజీ వస్తే కౌన్సెలింగ్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు ఈ పర్సంటేజీని ఎత్తేవేసి, నీట్-పీజీ రాసి, మైనస్ మార్కులు

వచ్చినవారు తప్ప మిగిలిన అందరినీ అర్హులుగా ప్రకటించారు. శుక్రవారం తర్వాత మెరిట్ లిస్ట్ విడుదల చేసి, ఆ తర్వాత సీట్లు కేటాయింపు పక్రియ నిర్వహిస్తారు.

## గురజాడ అప్పారావు గారి జయంతి



విజయనగరం,సెప్టెంబర్ 21:దేశమును ప్రేమించుమన్నా... మంచి అన్నది పెంచుమన్నా..వొట్టి మాటలు కట్టిపెట్టవోయ్.గట్టిమేల్ తలపెట్టవోయ్. అంటూ ఎన్నో సంస్కరణలకు దిగిన గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ప్రాతః స్మరణీయుడు. (1862 సెప్టెంబర్ 21 జన్మించిన గురజాడ తెలుగు భాష మహా కవి, తన రచన ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించినవారు. గురజాడ అప్పారావు తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకడు. హేతువాది 19 వ శతాబ్దంలోను, 20 వ శతబ్ది మొదటి దశకంలోను ఆయన చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందుతున్నాయి. రాశిలో తక్కువైనా, ఆయనవి వాసికెక్కిన రచనలు. వ్యావహారిక భాషలో రచనలు చేయడం తప్పుగానూ, చేతకానితనం గాను భావించే ఆ రోజుల్లో ఆయన ప్రజలందరికీ అర్థమయ్యే జీవ భాషలో రచనలు చేసాడు వీరి 'కన్యాశుల్కం' తెలుగు అన్నిటికన్నా గొప్ప నాటకం అని చెప్పవచ్చు. అభ్యుదయ కవితా పితామహుడు అని బిరుదు పొందిన వీరు, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలోముఖ్యులు. వీరికి 'కవి శేఖర' అనే బిరుదు కూడా కలదు.

## శాంతిని కోరుకునే దేశం మనది

### - ఏటా సెప్టెంబర్ 21న అంతర్జాతీయ శాంతి దినోత్సవం

తిరుమల,సెప్టెంబర్ 21 ఏటా సెప్టెంబర్ 21న అంతర్జాతీయ శాంతి దినోత్సవం పాటిస్తారు. ఆది నుంచి భారతావని అణువణువూ శాంతి కాముకం. అంతరాలు, ఆటంకాలు, అశాంతి లేని సమాజం కోసమే అందరూ ఒకటవ్వాలన్న సంకల్పంతో ముందడుగేసిన పవిత్ర భూమి ఇది. దేశాలు, నగరాలు ఎల్లలు కాదని, ఆకాశం, అంతరిక్షం, భూలోకం, దేవలోకం.. సర్వత్రా శాంతి వర్ధిల్లాలని, చివరికి శాంతికే శాంతి కలుగుతూ లోకాలన్నీ సుఖంగా ఉండాలన్న ఆకాంక్ష వేదకాలం నుంచి ఉంది. ఇటీవల జి-20 సమావేవాల్లోనూ దీనిని ప్రధాని ప్రధానంగా ప్రస్తావించారు. ఓం సహనావవతు, సహనౌ భునక్తు, సహవీర్యం కరవావహై తేజస్వినా వధీతమస్తు మావిద్విషావహై ఓం శాంతిః శాంతిః శాంతిఃఈ మంత్రంలో సర్వ జీవుల రక్ష, పరిపోషణ, అందరూ కలిసి గొప్ప శక్తితో కూడి పని చేయాలనే సమాజ ఉద్ధరణ, సంకల్పం కనిపిస్తాయి. 'మన మేధస్సు వృద్ధి చెందుగాక... విద్వేషాలు రాకుండుగాక అనే భావం స్పష్టమవుతుంది. అలాగే మంత్రం చివర ముమ్మారు 'శాంతిః' అనడంలో ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక- అని మూడు రకాలుగా శాంతి ఉంటుందనే అర్థం దాగి ఉంది.మొదటి శాంతికి అర్థం ప్రకృతిపరంగా సంభవించే భూకంపం,

అగ్నిప్రమాదం, వరదల్లాంటి ఆపదలు కలగకూడదని. రెండో శాంతికి అర్థం మనం, మన చుట్టూ ఉన్నవారు, పరిసరాలు బాగుండాలని, శారీరక, మానసిక అనారోగ్యాల నుంచి ఉపశమనం కోసం దేవుడి అనుగ్రహం ఉండాలనే ఆకాంక్ష. మూడో శాంతిలో ఇతర జీవరాశుల నుంచి ముప్పు కలగకుండా సురక్షితంగా ఉండాలనే ప్రార్థన. ఇలా అన్ని ఉపద్రవాలనుంచీ రక్షించమని దైవాన్ని వేడుకుంటూ శాంతి పదాన్ని స్మరిస్తాం. సృష్టిలోని అణువణువూ హాయిగా ఉండాలని కోరుకోవటమే మన సంస్కృతీ సంప్రదాయం.'స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం న్యాయేన మార్గేణ మహీం మహీశాః, గో బ్రాహ్మణెళిభ్యః శుభమస్తు నిత్యం, లోకాః । సమస్తా సుఖినో భవంతు'... అనడంలో శాంతితోపాటు న్యాయ మార్గ వర్తనమూ ఉండి తీరాలనే కాంక్ష ఉంది. 'ప్రజలకు శుభం కలుగుగాక! ప్రభువులందరూ న్యాయమార్గంలో పాలింతురు గాక! గోవులకు, బ్రహ్మజ్ఞానం కలిగినవాళ్లకు శుభం కలుగుగాక! అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లుదురు గాక!' అనే నిస్వార్థ ఆకాంక్ష ఉంది.

## నాలుగు బ్యాంకులకు
## ఆర్‌బీఐ భారీ జరిమానా




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మరోసారి కొరడా ఝుళిపించింది. తాజాగా నిబంధలను బేఖాతరు చేసిన మరో నాలుగు కోఆపరేటివ్ బ్యాంకులకు షాకిచ్చింది. భారీ పెనాల్టీ విధించింది. 31 మార్చి 2022 నాటికి వ్యక్తిగత విచారణ సమయంలో అన్ని బ్యాంకుల ప్రత్యుత్తరాలు , మౌఖిక

సమర్పణలను పరిశీలించిన తర్వాత, ఆర్‌బీఐ ఆదేశాలను పాటించలేదన్న ఆరోపణలు రుజువు కావడంతో ద్రవ్య పెనాల్టీ విధించబడుతుందని నిర్ధారణకు వచ్చినట్లు ప్రకటించింది. రెగ్యులేటరీ చట్టాలను ఉల్లంఘించారని పేర్కొంటూ నాలుగు సహకార బ్యాంకులపై ద్రవ్య పెనాల్టీలను విధించింది. వీటిలో మూడు బ్యాంకులు గుజరాత్‌కు చెందినవి కాగా, మరొకటి మహారాష్ట్రకు చెందింది. గుజరాత్‌కు చెందిన లాల్‌బాగ్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌పై అత్యధికంగా రూ.5

లక్షల జరిమానా విధించింది. ఇతర బ్యాంకుల డిపాజిట్ల ప్లేస్‌మెంట్ల విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఇచ్చిన మార్గదర్శకాలను ఉల్లంఘించినట్టు గుర్తించి గుజరాత్, వడోదరలోని లాల్‌బాగ్ కోఆపరేటివ్ బ్యాంకుకు రూ. 5 లక్షల జరిమానా విధించింది. అలాగే పలు రికరింగ్ డిపాజిట్లు, టర్మ్ డిపాజిట్ల రీపేమెంట్‌పై కస్టమర్లకు వడ్డీ సైతం చెల్లించలేదని ఆర్‌బీఐ తెలిపింది. అలాగే గుజరాత్, మెహసానలోని ద కోఆపరేటివ్ బ్యాంక్ ఆఫ్ మెహసాన లిమిటెడ్ పై రూ. 3.50 లక్షల పెనాల్టీ వేసింది ఆర్‌బీఐ. డైరెక్టర్లు, బంధువులు, సంస్థలకు ఇచ్చే లోన్లపై ఆర్‌బీఐ గైడ్‌లైన్స్‌ను ఈ బ్యాంక్ అతిక్రమించినట్లు గుర్తించింది. అలాగే ఇంటర్ బ్యాంక్ కౌంటర్ పార్టీ

ఎక్స్‌పోజర్ లిమిట్ సైతం అతిక్రమించినట్లు తెలిపింది. దీంతో పాటు గుజరాత్ ద హర్జి నాగరిక్ సహకారి బ్యాంక్ లిమిటెడ్‌కు

రూ. 3 లక్షల మానిటరీ పెనాల్టీ విధించింది. ఆర్‌బీఐ సమాచారం ప్రకారం ఈ== నిర్వహణ, ఇతర బ్యాంకుల డిపాజిట్ల ప్లేస్‌మెంట్ విషయంలో నిబంధనలను పాటించలేదు. అలాగే ఇంటర్ బ్యాంక్ కౌంటర్ పార్టీ ఎక్స్‌పోజర్ లిమిట్ సైతం ఉల్లంఘించింది. డిపాజిట్ అకౌంట్ల నిర్వహణలో లోపాలు, నిలిచిపోయిన ఖాతాల వార్షిక సమీక్ష వైఫల్యం లాంటి కారణాలతో మహారాష్ట్ర, ముంబైకి చెందిన ద నేషనల్ కోఆపరేటివ్ బ్యాంక్ పై రూ. 1 లక్ష మానిటరీ పెనాల్టీ విధించింది రిజర్వ్ బ్యాంక్. డి విఫలమవడం వంటి కారణాలతో ఈ పెనాల్టీ విధించినట్లు తెలిపింది.

# కెనడా కేంద్రంగా మళ్లీ ఖలిస్తాన్ చిచ్చు !



ఈ ఏడాది జూన్ 18న కెనడాలోని బ్రిటీష్ కొలంబియాలో నిషేధిత ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ హర్‌దీప్ సింగ్ నిజ్జర్‌ను సర్రేలోని గురుద్వారాలో కాల్చి చంపడంతో భారత, కెనడాల మధ్య చిచ్చు రేగింది. ఈ హత్యలో భారత్ ప్రమేయం ఉందంటూ కెనడా చేసిన ఆరోపణలతో ఇరు దేశాలు తమ రాయబారుల్ని వెనక్కి పిలిపించేదాకా వెళ్లాయి. 1990లలో ఖలిస్తాన్ ఉద్యమాన్ని భారత ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేసింది. దాంతో, పంజాబ్‌లోని జలంధర్‌కు చెందిన నిజ్జర్ 1997లో కెనడాకు వలస వెళ్లాడు. అక్కడ ప్లంబర్‌గా పని చేస్తూనే ఖలిస్తాన్ వేర్పాటు వాదులతో సంబంధాలు ఏర్పాటు చేసుకున్నాడు. సిక్స్ ఫర్ జస్టిస్‌లో కూడా సభ్యుడిగా ఉన్నాడు. 2020లో భారత్ నిజ్జర్‌ను ఉగ్రవాదిగా ప్రకటించింది. 2007లో పంజాబ్‌లోని లూథియానాలో పేలుళ్లు, 2009లో పటియాలాలో రాష్ట్రీయ సిక్ సంగత్ అధ్యక్షుడు రూల్దా సింగ్ హత్యలో నిజ్జర్ ప్రమేయమున్నట్టు అనుమానాలున్నాయి. కెనడా, యూకే, అమెరికాలో భారత రాయబార కార్యాలయాల దాడుల వెనుక నిజ్జర్ హస్తం ఉన్నట్టుగా భారత్ విచారణలో తేలింది.

నిజ్జర్ మాత్రమే కాదు.. కెనడాలో ఉన్న ఇంకా ఎంతో మంది సిక్కులు భారత్‌లో ఖలిస్తాన్ ఉద్యమాన్ని అడ్డుపెట్టుకుని అనేక చట్టవ్యతిరేక కార్యకలాపాలు నడుపుతున్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు, మానవ అక్రమ రవాణా, హత్యలు, వ్యవస్థీకృత నేరాలు వంటివి ఖలిస్తాన్ వేర్పాటు వాదులకు నిత్యకృత్యంగా మారాయి. గత నలభై ఏళ్లుగా కెనడాలో ఖలిస్తాన్ వేర్పాటువాద ఉగ్రవాదులు చేస్తున్నది ఇదే. అయితే, కెనడాలో సిక్కు జనాభా గణనీయంగా ఉండటంతో అక్కడి ప్రభుత్వాలు చూసీచూడనట్లు వ్యవహరిస్తూ వచ్చాయి. వారి ఉదాసీనతకు కారణం ఓటు బ్యాంకు రాజకీయాలే అని ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. భారత్ తర్వాత కెనడాలోనే సిక్కు జనాభా అధికంగా ఉంది. కెనడా జనాభాలో సిక్కులు 2 శాతానికి పైగా ఉన్నారు. అంతేగాక, వీరి జనాభా శరవేగంతో పెరుగుతూ వస్తోంది. 2021 జనాభా లెక్కల ప్రాకరం కెనడా జనాభా 3 కోట్ల 69 లక్షల 91వేల 813. వీరిలో సిక్కులు 7లక్షల 71 వేలు. కెనడాలోని సిక్కు మతస్తులలో 30 శాతం మంది పుట్టుకతో కెనడా పౌరులు. 54 శాతం మంది ఇమ్మిగ్రెంట్స్ గా వచ్చి పౌరసత్వం పొందారు. ఇక పదిహేను శాతం మంది నాన్ పర్మినెంట్ రెసిడెంట్స్. 1991 తరువాత కెనడాలో సిక్కు జనాభా పెరుగటం ప్రారంభమైంది. ఇక, కెనడా రాజకీయాలలో కూడా సిక్కులు గణనీయంగా ప్రభావం చూపుతున్నారు. కెనడాలో న్యూ డెమోక్రాటిక్ పార్టీ (ఎన్‌డీపీ) పగ్గాలను జగ్మీత్ సింగ్ ధాలివాల్ 2017లో చేపట్టాడు. అతడు ఖలిస్తాన్ వేర్పాటు వాదుల ఎజెండాకు మద్దతు పలికారు. 2021లో ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడోకు చెందిన లిబరల్ పార్టీ మెజార్టీ స్థానాలను గెలవలేకపోవడంతో ఎన్‌డీపీ మద్దతు తీసుకోవాల్సి వచ్చింది. కెనడా పార్లమెంట్ దిగువసభ హౌస్ ఆఫ్ కామన్స్‌లో ఈ పార్టీకి 25 మంది సభ్యులున్నారు. దీంతో ఖలిస్తాన్ వేర్పాటువాదులు మరింత చెలరేగిపోతున్నా ప్రధాని ట్రూడో ఏమీ చేయలేకపోతున్నారు. ఇక ప్రస్తుతం కెనడా పార్లమెంటులో 18 మంది సిక్కు ఎంపీలు ఉన్నారు. సిక్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జే) అనే సంస్థ ప్రత్యేక ఖలీస్తాన్‌పై రెఫరెండం చేపట్టి తమకు లక్ష మందికిపైగా మద్దతు పలుకుతున్నట్టుగా ప్రకటించింది. ఇదిలావుంటే, 2019 నుంచి కెనడాలోని హిందువులు, హిందూ దేవాలయాలపై దాడులు పెరిగాయి. జగ్మీత్ సింగ్ ఖలిస్తాన్ విషయంలో మరింత చురుగ్గా ఉంటూ దాడులను ప్రోత్సహిస్తున్నారు. కెనడాతో పాటు అమెరికా, యూకే, ఆస్ట్రేలియాలో ఇటీవల కాలంలో దాడులు పెరిగాయి. భారత కార్యాలయాలు, హిందూఆలయాలపై విచ్చలవిడిగా దాడులుజరుగుతున్నాయి. మార్చిలో లండన్‌లో భారత హైకమిషనర్ కార్యాలయంపై దాడి జరిగింది. 2022 మేలో మొహాలిలో పంజాబ్ ఇంటెలిజెన్స్ హెడ్‌క్వార్టర్స్‌పై గ్రెనేడ్ దాడి వెనుక(ఎస్ఎఫ్‌జే) హస్తం ఉంది. స్వర్గీయ ఇందిరాగాంధీ హత్యను కీర్తిస్తూ జూన్ 4న ఖలీస్తాన్ ఉద్యమకారులు రక్తపు మడుగులో పడి ఉన్న ఇందిర, ఒక సిక్కు చేతిలో తుపాకీ ఉన్న చిత్రాలకి సంబంధించిన కటౌట్లు టొరాంటో వీధుల్లో వెలిశాయి. దర్బార్ సాహిబ్‌పై దాడులకు ప్రతీకారంగానే ఈ హత్య జరిగిందంటూ దానిపై రాశారు. ఒంటారియాలో భారీ ర్యాలీతో తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సంబరాల్ని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ తీవ్రంగా ఖండించారు. కెనడా ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే వేర్పాటువాదుల ఆగడాలను చూసీచూడనట్టువదిలేస్తోందని ఆయన తీవ్రస్వరంతో మండిపడ్డారు. గతజులైలో ఆ?రస్టేలియాలోని సిడ్నీలో భారతీ విద్యార్థులపైఖలిస్తాన్ వేర్పాటువాదులు ఇనుపరాడ్లతో దాడి చేశారు.

ఇదిలావుంటే, ప్రస్తుత ప్రధాని తండ్రి పియరే ట్రూడో కూడా కెనడా ప్రధానిగా పనిచేశారు. 1980లో ఖలిస్తాన్ కార్యకలాపాలపై నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీ ఆయనకు ఫిర్యాదు చేశారు. కానీ ఆయన ప్రభుత్వం కూడా ఉదాసీనంగానే వ్యవహరించింది. ఇందిరాగాంధీ హత్యానంతరం భారత ప్రభుత్వం దేశంలో ఖలిస్తాన్ పునాదులను కూకటివేర్లతో సహా పెకిలించి వేసింది. కానీ ఇటీవల కాలంలో కెనడా కేంద్రండా మళ్లీ వేర్పాటువాదులు చెలరేగిపోతున్నారు. ఇప్పుడు నిజ్జర్ హత్యతతో మరోసారి ఖలిస్తాన్ చిచ్చు రేగినట్టయింది.

# భారత్‌పై కెనడా ప్రధాని తీవ్ర వ్యతిరేకత

న్యూఢిల్లీ,సెప్టెంబర్21):భారత్‌పై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ ప్రమేయం ఉందంటూ ఇటీవలే ట్రూడో తీవ్రమైన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ట్రూడో ఆరోపణలతో భారత్-కెనడా మధ్య దౌత్య యుద్ధానికి దారితీసింది. అయితే, భారత్ విషయంలో ట్రూడో ముందు నుంచే వ్యతిరేక భావజాలంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు ఇటీవలే న్యూ ఢిల్లీ వేదికగా జరిగిన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు సందర్భంగా జరిగిన ఓ సంఘటన తాజా పరిస్థితులకు బలం చేకూరుస్తోంది. భారత్ నాయకత్వం వహించిన ప్రతిష్ఠాత్మక జీ20 సదస్సు ఈ నెల 9-10 తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన విషయం తెలిసిందే. ఈ సదస్సుకు హాజరైన ప్రపంచ దేశాధినేతలకు కేంద్రం గొప్ప ఆతిథ్యం ఇచ్చింది. అతిథుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్లోబల్ లీడర్‌కు పూర్తి భద్రతా ప్రొటోకాల్‌లతో ప్రెసిడెన్షియల్ సూట్‌తో కూడిన వీవీఐపీ హోటళ్లలో బస ఏర్పాటు చేసింది. ట్రూడోకు కూడా ఢిల్లీలోని లలిత్ హోటల్‌లో ప్రత్యేకంగా రూపొందించిన ప్రెసిడెన్షియల్ సూట్‌లో బస ఏర్పాటు కల్పించింది. అయితే, అందులో ఉండేందుకు కెనడా ప్రధాని నిరాకరించినట్లు కేంద్ర వర్గాలు తాజాగా వెల్లడించాయి. తనకోసం బుక్ చేసిన ప్రెసిడెన్షియల్ సూట్‌లో ట్రూడో బస చేయలేదని తెలిపాయి. బదులుగా భారత్‌లో ఉన్నంత సేపూ ఆయన అదే హోటల్‌లోని ఓ సాధారణ గ దిలో బస చేసినట్లు పేర్కొన్నాయి. మరోవైపు జీ20 సమ్మిట్ సందర్భంగా ట్రూడోకు ఎన్నో షాకులు ఎదురయ్యాయి. ముఖ్యంగా సదస్సులో ఆయన వ్యవహార శైలి ముందు నుంచీ అంటీముట్టనట్టే ఉంది. సదస్సు తొలిరోజు రాష్ట్రపతి ఏర్పాటు చేసిన విందుకు కూడా ఆయన హాజరు కాలేదు. దీనికి కారణం చెప్పేందుకు కూడా కెనడా ప్రధానమంత్రి కార్యాలయం నిరాకరించింది. ప్రపంచ దేశాధినేతలు రాజ్‌ఘాట్‌లో నివాళులు అర్పించే సమయంలోనూ ట్రూడో ఎవరితోనూ పెద్దగా కలవలేదు. దీంతో ప్రధాని మోదీ ఆయన్ను చేయి పట్టుకొని అక్కడి విశేషాలను వివరించేందుకు ప్రయత్నించినా.. ట్రూడో సున్నితంగా చేయి వెనక్కి తీసుకున్నారు. ఇక జీ20 చివరి రోజు మోదీతో ద్వైపాక్షిత సమావేశం తర్వాత పరిస్థితి మరింత దిగజారింది. ఈ భేటీలో మోదీ నేరుగా ట్రూడో వద్దే భారత్ వ్యతిరేక శక్తులు కెనడాలో ఆశ్రయం పొందడాన్ని ప్రస్తావించారు. ఇది కెనడాకు కూడా ముప్పుగా మారుతుందని హెచ్చరించారు

కూడా. ఇక భారత్ పర్యటన ముగించుకొని కెనడా బయలు దేరే చివరి క్షణంలో ట్రూడో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో మరో రెండు రోజులు ట్రూడో సహా ఆ దేశ ప్రతినిధులు ఇక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. వారు తిరిగి కెనడా వెళ్లేందుకు వీలుగా భారత్ తన 'ఎయిర్ ఇండియా వన్' విమానాన్ని వినియోగించుకోవాలని సూచించింది. అయితే, భారత్ సాయాన్ని కెనడా తిరస్కరించింది. చివరికి సుమారు 36 గంటల నిరీక్షణ తర్వాత తిరిగి కెనడా బయలుదేరి వెళ్లారు.

# అసెంబ్లీలో వ్యూహంపై టిడిఎల్పీ చర్చ

**- స్పీకర్ తమ్మినేని తీరుపై సభ్యుల ఆగ్రహం**

**-చంద్రబాబు అరెస్ట్‌పై నిలదీయాలని నిర్ణయం**

**-వెనక్కి తగ్గేది లేదన్న ఎమ్మెల్యే బాలకృష్ణ**

అమరావతి,సెప్టెంర్21 అసెంబ్లీలో వరుసగా రెండోరోజూ గళమెత్తాలని, వైకాపాను తిప్పి కొట్టాలని టీడీఎల్పీ నిర్ణయించింది. అసెంబ్లీ ముగిసిన అనంతరం టిడిఎల్పీ సమావేశం జరిగింది. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ అక్రమం అనే అంశంపై సభ పట్టు పట్టాలని టీడీఎల్పీ సమావేశంలో నేతలు నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్ తమ్మినేని కామెంట్లపై సమావేశంలో చర్చించారు. టీడీపీ సభ్యులను యూజ్ లెస్ ఫెలోస్ అనడం.. వైసీపీని మన వాళ్లంటూ స్పీకర్ సంబోధించడంపై టీడీఎల్పీ అభ్యంతరం వ్యక్తం చేసింది. నిష్పక్షపతంగా ఉండాల్సిన స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని నేతలు అభిప్రాయపడ్డారు. సభలో స్పీకర్ ఏకపక్ష తీరును ప్రస్తావించాలని ఎమ్మెల్యేలు నిర్ణయించారు. సభలో వైసీపీ నేతల తీరు చూస్తుంటే భౌతిక దాడులకు దిగే సూచనలు కన్పిస్తున్నాయని పలువురు నేతలు పేర్కొన్నారు. వైసీపీ సభ్యులు ఎంత దుందుడుకుగా వ్యవహరించినా వెనక్కు తగ్గేదే లేదని ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. స్కిల్ అంశంపై సభలో వైసీపీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే.. తమకూ అవకాశమివ్వాలని టీడీపీ కోరనుంది. స్పీకర్ పర్మిషన్ ఇవ్వకుంటే.. బయట పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు టీడీపీ సభ్యులు సిద్ధమవుతోన్నారు. శాసన మండలిలోనూ ఇదే అంశంపై టీడీపీ పట్టు పట్టనుంది. ఇకపోతే అసెంబ్లీలో తెలుగు సినిమా కళాకారులను వైకాపా ఎమ్మెల్యేలు ఘోరంగా అవమానించారని బాలకృష్ణ ధ్వజమెత్తారు. సినీ రంగం నుంచే ఎన్టీఆర్ అసెంబ్లీకి వెళ్లి ఎందరికో రాజకీయ భిక్ష పెట్టారని ఆయన గుర్తుచేశారు. సభలో తనకు మాత్రమే అవమానం జరగలేదని, మొత్తం తెలుగు సినీ పరిశ్రమని అధికార పార్టీ నేతలు కించపరిచారని ఆరోపించారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబుపై పెట్టిన కేసు అక్రమమని, దీనిపై పోరాటం ఆపేది లేదని బాలకృష్ణ స్పష్టం చేశారు. అసెంబ్లీలో మీసం మెలేసి, తొడ కొట్టిందీ వైకాపా ఎమ్మెల్యేలేనన్న ఆయన.. తాను చేయని పనిని చేసినట్లు అసత్యాలు సృష్టించారన్నారు. స్పీకర్ చేతా అబద్ధాలు చెప్పించారని దుయ్యబట్టారు. మంద బలంతో విర్రవీగుతున్న వైకాపా ఎమ్మెల్యేలకు తగిన మూల్యం తప్పదన్నారు. ప్రజలే వారికి త్వరలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. చంద్రబాబుపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకొని.. అసెంబ్లీలో సీఎం జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే నినాదంతో అసెంబ్లీకి వెళ్లామని



తెలిపారు. ఇవాళ అసెంబ్లీకి ఒక దుర్దినమన్న అచ్చెన్న.. 200 మంది మార్షల్స్‌ను పెట్టి సభ జరుపుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు. స్పీకర్ తీరు చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. మంత్రి నేరుగా మీసం మెలేసి బూతులు తిట్టినా ఎలాంటి చర్యలు లేవని దుయ్యబట్టారు. ములాఖాత్, మిలాఖాత్‌లతోనే పుట్టిన పార్టీ వైకాపా అని ప్రజా పద్దుల కమిటీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. దిల్లీకి సీఎం వెళ్లి ఎవరితో ములాఖాత్, మిలాఖాత్ అవుతున్నారని ప్రశ్నించారు. దశాబ్ద కాలంగా జగన్ ఆస్తుల కేసు ప్రస్తావన రాకపోవడానికి ఏ ములాఖాత్, మిలాఖాత్ కారణమని నిలదీశారు. స్కిల్ కేసులో ఒక్క రూపాయి కూడా పక్కకు పోలేదన్నారు. 144 సెక్షన్, 30ఏ చట్టాలను అసెంబ్లీలోనూ సీఎం జగన్ అమలు చేస్తున్నారని తెదేపా శాసనసభా పక్ష ఉపనేత నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వైయస్సార్ జగనన్న భూ రక్ష భూ హక్కు పత్రాలు రైతులకు పంపిణీ



డోన్ మండల పరిధిలోని ఎస్ గుండాల గ్రామం నందు సర్పంచ్ గిడ్డారెడ్డి అధ్యక్షతన తహసిల్దార్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఎస్ గుండాల గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం అర్ ఓ మాట్లాడుతూ, రెవెన్యూ గ్రామమునకు రీ సర్వే కార్యక్రమం, ఫేస్ -2 క్రింద రీ-సర్వే పూర్తయినదని, రైతులకు కొత్తగా లాండ్ పార్సెల్ నంబర్ తో భూ హక్కు పత్రాలు వచ్చాయని, గ్రామంలో గ్రామ సభ నిర్వహించి భూహక్కు పత్రాలను

రైతులకు అందజేయడం జరిగిందని, హక్కు పత్రాలు పంపిణీ తరువాత సర్వే సరిహద్దు రాళ్లు పాతిన పొలాల బౌండరీనీ తనిఖీ చేసి రోవర్ మరియు కంట్రోలర్ ద్వారా పాతిన రాళ్లు సరిగ్గా పాతినది లేనిది చెక్ చేశామని వారు తెలియజేశారు. భూ హక్కు పత్రాలు పొందిన రైతులతో వెంటనే ఈ కేవైసీ తీసుకున్నారు. ఎస్ గుండాల గ్రామంలో సంబంధించి 324 పత్రాలు వచ్చాయని ప్రతి రైతుకు హక్కు పత్రం ఇచ్చి ఈ కేవైసీ చేయించి రైతుకు అందజేస్తామని వారు తెలియజేశారు. ఈ గ్రామసభ మరియు తనిఖీ యందు రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ సునీల్ రాజా, మండల సర్వేయర్ జగదీష్, వీ ఆర్ ఓ లు గోవిందు, రాజు, గ్రామ సర్వేయర్లు హరికృష్ణ, గంగాధర్, లు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో శ్రీ రాధాకృష్ణ మందిర్ వారి గీత ప్రవోచనలు



ఆళ్లగడ్డ పట్టణంలో అమ్మవారి శాల నందు గురువారం ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు టి వినోద్ కుమార్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా అమ్మవారి శాలలో ఆళ్లగడ్డ రాధాకృష్ణ మందిరం వారు ఒరిస్సా నుంచి వచ్చిన ప్రభువులు మహారాజ ఆత్మధిక ప్రవోచనలు, గురించి గత రెండు రోజుల నుండి అమ్మవారి శాలలో భక్తులకు బోధించారని ఈరోజు కూడా కార్యక్రమం ఉంటుందని ఇక్కడికి వచ్చిన పెద్దలు అందరూ మహారాజు చెప్పే ఆచరించాలని కోరుతున్నానని ఆయన తెలిపారు.

# ఆళ్లగడ్డలో వృద్ధురాలికి ప్రతినెల కళాశాల అధ్యాపకుడు ఆసరా సహాయం



ఆళ్లగడ్డ పట్టణంలో గురువారం డిగ్రీ కళాశాల అధ్యాపకుడు సి గంగన్న మాట్లాడుతూ ఓబులంపల్లి గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ బి కి, గత ఆరు సంవత్సరాల నుండి సాంకేతిక లోపం వల్ల ఆమెకి ఎటువంటి పింఛన్లు రావడం లేదు. ప్రభుత్వ కార్యాలయంలో కూడా తెలిపినాను. కాబట్టి ఆమెకి బతికున్నంత కాలం 1000 రూపాయలు పింఛన్ ఇస్తానని మాట ఇచ్చాను, కనుక ఈనెల కూడా 1000 రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు.

# ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసు

## చంద్రబాబు కస్టడీ పిటిషన్‌పై తీర్పు వాయిదా

విజయవాడ,సెపస్టెంబర్21: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు సీఐడీ కస్టడీ పిటిషన్‌పై తీర్పును విజయవాడ ఏసీబీ కోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. శుక్రవారం ఉదయం 10.30గంటలకు నిర్ణయం వెలువరించనున్నట్టు న్యాయమూర్తి తెలిపారు. చంద్రబాబు క్వాష్ పిటిషన్ హైకోర్టులో ఉన్న దృష్ట్యా తీర్పు వాయిదా వేసినట్టు సమాచారం. శుక్రవారం హైకోర్టులో క్వాష్ పిటిషన్ లిస్ట్ అయితే తీర్పు వాయిదా వేస్తామని, క్వాష్ పిటిషన్ లిస్ట్ కాకపోతే తీర్పు వెలువరిస్తామని న్యాయమూర్తి వెల్లడించారు. అమరావతి రింగ్‌రోడ్డు, ఫైబనెట్ కేసుల్లో సీఐడీ వేసిన పీటీ వారెంట్లపై శుక్రవారం విచారణ చేపడతామని ఏసీబీ కోర్టు తెలిపింది. ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిధుల వినియోగంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలతో నమోదు చేసిన కేసులో తెదేపా అధినేత చంద్రబాబును విచారించేందుకు 'పోలీసు కస్టడీ'కి ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన తరఫున సీనియర్ న్యాయవాదులు బుధవారం వాదించారు. అయిదు రోజుల కస్టడీకి ఇవ్వాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చాలని కోరారు. పోలీసు కస్టడీ పేరుతో విచారణ చేసి, ఆ వివరాలను ఎంపిక చేసుకున్న ఛానళ్ల ద్వారా ప్రచారం చేసి ప్రజల్లో చంద్రబాబు ప్రతిష్ఠను దెబ్బతీయాలనే లక్ష్యంతో దర్యాప్తు సంస్థ వ్యవహరిస్తోందన్నారు. సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, ప్రత్యేక పీపీ వివేకానంద వాదనలు వినిపించారు. అరెస్టు అనంతరం పూర్తిస్థాయిలో విచారించడానికి తగిన సమయం లేదన్నారు. పోలీసు కస్టడీలో విచారణ చేస్తే తప్పేముందని ప్రశ్నించారు. విచారణకు సహకరించాలని ఇద్దరికి నోటీసు ఇస్తే విదేశాలకు వెళ్లిపోయారని, షెల్ కంపెనీలకు మళ్లించిన ప్రజాధనం ఎవరికి చేరింది అనేది ఇంకా తేల్చాల్సి ఉందని చెప్పారు. ఇది రూ.371 కోట్ల ప్రజాధనం వ్యవహారం అన్నారు. వాస్తవాలు వెలికితీయాలంటే పోలీసు కస్టడీలో విచారణ అవసరం అన్నారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి నిర్ణయాన్ని గురువారానికి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. చంద్రబాబు క్వాష్ పిటిషన్ హైకోర్టులో ఉన్నందున ఏసీబీ కోర్టు తీర్పును గురువారం నుంచి శుక్రవారానికి వాయిదా వేశారు.

# నిరుపేదలకు అండగా సీఎం కేసీఆర్

- అందరికీ ఇండ్లు ఇచ్చే బాధ్యత మాదే

- అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చే బాధ్యత మాదే..ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వొద్దు:

-ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్




రాజేంద్రనగర్, సెప్టెంబర్21
నిరుపేదల సొంత ఇంటి కల నెరవేరాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు పథకం తీసుకోవచ్చారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరులో నిర్మించిన రెండో విడత డబుల్ ఇండ్ల పంపిణీని రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుతో కలిసి ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ నియోజకవర్గంకు చెందిన 500 మంది లబ్ధిదారులకు గురువారం ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని..ఏ ఒక్కరికీ ఒక్క పైసా ఇవ్వద్దని సూచించారు.కేసీఆర్ నాయకత్వంలో పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు జరుగుతుందన్నారు ఎవరికి ఏ బ్లాక్ లో ఇల్లు వచ్చిందనేది కంప్యూటర్ ద్వారా కేటాయింపు చేస్తున్నామన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఉన్న కాలనీలలో ప్రభుత్వ పాఠశాల రేషన్ షాప్ బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ చేయని పనులను 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో పూర్తి చేశామన్నారు.పేద ప్రజల సొంత ఇంటి కలను నెరవేర్చాలనే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ పరిధిలో రూ.10 వేల కోట్ల వ్యయంతో అన్ని సౌకర్యాలతో కూడిన లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు.
అందరికీ ఇండ్లు ఇచ్చే బాధ్యత మాదే
ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే మన జీవన ప్రమాణాలు బాగుపడుతున్నాయని..కేసీఆర్ నాయకత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు.అర్హులైన వారందరికీ ఇండ్లు ఇచ్చే బాధ్యత మాదేనని తెలిపారు.తప్పకుండా భవిష్యత్తులో వారందరికీ ఇచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, పటన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ డిసి రవి కుమార్, రాజేంద్రనగర్ మైలార్ దేవులపల్లి డివిజన్ అధ్యక్షులు ప్రేమ్ గౌడ్,రఘు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 21 బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిగంధం గూడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు వెంకటేశ్వర కాలనీ డైమండ్ వ్యాలీ ప్రశాంత్ నగర్ బృందావన్ కాలనీ పావని హార్మోని బండ్లగూడ విలేజ్ తిరుమల గార్డెన్ ప్రాంతాలలో భాగ్యనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రాధానగర్ కేకే కన్వెన్షన్ పద్మశ్రీ హిల్స్ నర్సారెడ్డి కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## పత్తి కుంటలో గణేష్ ప్రతిమల నిమజ్జనం

**నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి: డిప్యూటీ కమిషనర్ రవికుమార్**



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22 రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పత్తి కుంట వద్ద 4 వ రోజు గణేష్ నిమజ్జనం ప్రారంభమైంది. గురువారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కే రవికుమార్, సర్కిల్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ క్రేన్ లో గణేష్ ప్రతిమలను నిమజ్జనం చేసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవికుమార్ మాట్లాడుతూ... గణేష్ నిమజ్జనం ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనులు చేపడుతున్నామన్నారు. సర్కిల్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ మాట్లాడుతూ... సర్కిల్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులు శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తోనే రాజేంద్రనగర్ అభివృద్ధి

– ముజామిల్ అహ్మద్



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 21 అభివృద్ధికి మారుపేరుగా నిలుస్తూ ప్రజాహితం కోసం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పనిచేస్తున్నారని భారత రాష్ట్ర సమితి రాజేంద్రనగర్ డివిజన్ ఉపాధ్యక్షులు ముజామిల్ అహ్మద్ అన్నారు. గురువారం రాజేంద్రనగర్ సత్తుపల్లి లోని సులేమాన్ నగర్ డివిజన్ అక్బర్ హిల్స్ లో జలమండలి నిధులు 48.5 లక్షల రూపాయలతో చేపట్టనున్న శివరేజి పైప్ లైన్ పనులను డివిజన్ జలమండలి మేనేజర్ శ్రావ్య రెడ్డి, భారత్ రాష్ట్ర సమితి మహిళా విభాగం నాయకురాలు కౌసర్ బేగం, సులేమాన్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు గౌస్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా ముజామిల్ అహమ్మద్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తోనే సాధ్యమవుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మెహరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సభ లోమహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పట్ల మహిళలు సంబరాలు



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 21 రాజేంద్ర నగర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి చైతన్య విలాస్ కాలనీలో పార్లమెం ట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా మహిళలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ఎం వనితా రెడ్డి మాట్లాడుతూ... దేశంలో మహిళల మూడు దశాబ్దాల ఆకాంక్షను ప్రధాని నరేంద్ర మోడీ రిజర్వేషన్ కేంద్ర మంత్రిమండలి, పార్ల ఆమోదింపజేసి నెరవేర్చారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక చొరవల్లనే చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల నెరవేరిందని మహిళలు సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కి చెందిన మహిళలు రామ తులసి, సువర్ణ భార్గవి, వెంకటలక్ష్మి, అరుంధతి, కనకదుర్గ తో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ నాయకత్వంతోనే రాష్ట్రం ప్రగతి

**– అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు పడక గదల ఇల్లు**

**– పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి: మంత్రి సబితా రెడ్డి**



మహేశ్వరం, సెప్టెంబర్ 21 తెలంగాణ ఉద్యమ నేత, దేశంలోనే ఆదర్శ సీఎం కేసీఆర్ నాయకత్వం లో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో ముందుకు వెళుతుందని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారంమహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మన్సన్ పల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ,జడ్పీ చైర్ పర్సన్ అనితా రెడ్డి ,ఎమ్మెల్సీలు సురభి వాణీదేవి ,దయనంద్ గుప్తా ,యెగ్గె మల్లేశం ,కలెక్టర్ హరీష్ ల తో కలిసి లక్కీ డ్రా ద్వారా డబుల్ బెడ్ రూమ్ లు పొందిన వారికి సంబంధిత పత్రాలు, తాళాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను 9700 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం నిర్మించిందన్నారు.ఎవరికి ఒక్క రూపాయి లంచం ఇవ్వకుండా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా లబ్ధిదారులకు ఉచితంగా అత్యంత పారదర్శకంగా అందజేయడం జరుగుతుందన్నారు.మానవ రహితంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఆన్లైన్ ప్రక్రియ ద్వారా పూర్తి పారదర్శకంగా పార్టీలు,కుల,మతాలకతీతంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం జరిగిందన్నారు.గూడు లేని పేదలను పక్కాగా గుర్తించి డ్రా కు ఎంపిక చేసినట్లు తెలిపారు.ప్రతిపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టకున్న,దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలుస్తుండటంతో ఉనికి కోల్పోతున్నామని, ప్రజల్లో అపోహలు సృష్టిస్తూన్నారని మంత్రి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గములోని పలు గ్రామాల్లో ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నట్లు,అదేవిధంగా జాగా ఉన్న వారికి ఇల్లు కట్టుకోవటానికి 3 లక్షలు గృహ లక్ష్మీ పథకం కింద మంజూరు చేస్తామన్నారు.
పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని,కేసీఆర్ వెన్నంటే ఉండాలన్నారు.

## అత్తాపూర్ శ్రీ మణికంఠ భక్త సమాజం ఆధ్వర్యంలో ఘనంగా విగ్నేశ్వరుడు ఉత్సవాలు



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 21 రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్శ్రీ మణికంఠ భక్త సమాజం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. గురువారం మూడవరోజు డివిజన్ కు చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మిద్దెల సురేందర్ రెడ్డి, మిద్దెల సురేష్ రెడ్డిల ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు , భక్తులు, మణికంఠ భక్త సమాజం సభ్యులు ఘనంగా పూజల నిర్వహించారు. భక్త సమాజం సభ్యులు భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేశారు.

## సబితమ్మతోనే మహేశ్వరం అభివృద్ధి

**కేసీఆర్ కారు పార్టీకీ అండగా ఉంటాం...సబితమ్మను మళ్ళీ గెలిపించుకుంటాం.**



మహేశ్వరం,సెప్టెంబర్ 22బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 10వ డివిజన్ కురుమలగూడ చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పెద్ద ఎత్తున మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో నేడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు కేంద్రంతో సహా ఇతర రాష్టాలు అమలు చేస్తున్నాయన్నారు.మంచి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉండాలని,కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చలన్నారు.పార్టీలో చేరిన కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.... అనునిత్యం ప్రజల మధ్యలో ఉండే సబితమ్మను మళ్ళీ గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసుకుందా మన్నారు .

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం) బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిగంధం గూడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.
ఈ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో
ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు వెంకటేశ్వర కాలనీ డైమండ్ వ్యాలీ ప్రశాంత్ నగర్ బృందావన్
కాలనీ పావని హార్మోని బండ్లగూడ విలేజ్ తిరుమల గార్డెన్ ప్రాంతాలలో భాగ్యనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం
రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రాధానగర్ కేకే కన్వెన్షన్ పద్మశ్రీ హిల్స్ నర్సారెడ్డి కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

# సంపాదకీయం

## మహిళలూ.. మరో ఐదేళ్లు ఆగాల్సిందే !

చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల అంశం తమ పార్టీకి రాజకీయ ఎజెండా కాదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా లోక్‌సభ సాక్షిగా పేర్కొన్నా..బిజెపి వ్యవహారం అంతా రాజకీయం దిశగానే సాగిందని చెప్పాలి. మహిళా బిల్లు ఇప్పట్లో అమలు కాదు. దానిని పార్లమెంట్ నుంచి గట్టెక్కించి..మహిళల దృష్టిలో శభాష్ అనిపించుకోవాలన్న తపన తప్ప చిత్తశుద్ధి మాత్రం కనిపించలేదు. నిజంగానే చిత్తశుద్ధి ఉంటే..రాజకీయం చేయాల్సిన అసవరం లేకుంటే డీ లిమిటేషన్‌తో లింకు పెట్టేవారు కాదు. ఖచ్చితంగా ఇదో ఎన్నికల డ్రామా గానే చూడాలి. వారికి చిత్తశుద్ధి ఉంటే వచ్చే ఎన్నికల నుంచే అమలయ్యేలా మహిళా బిల్లు రూపొందేది. నారీ శక్తి వందన్ అధినియమ్ 2023 బిల్లుపై లోక్‌సభలో ప్రసంగించిన సందర్భంగా అమిత్ షా ఆదర్శాలు వల్లించారు. మహిళా సాధికారత అనేది కొన్ని పార్టీలకు రాజకీయాంశమని



అన్నారు. 2024 ఎన్నికలు ముగిసిన వెంటనే, జనగణన, డీలిమిటేషన్ ప్రక్రియ మొదలుపెడతామని అమిత్ షా స్పష్టం చేశారు. అంటే 2024లో తామే అధికారంలోకి వస్తున్నామని చెప్పకనే చెప్పారు. మీరంతా ఓటేసి మమ్మలను గెలిపిస్తే.. ఈ బిల్లు చట్టంగా మారితే.. లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలవు తాయని సంకేతం ఇచ్చారు. ఈ బిల్లు ఉభయ సభల్లో ఆమోదం పొందినప్పటికీ.. 2027 తర్వాత రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని కేంద్రం చెప్పకనే చెప్పింది. బిల్లు ఆమోదించే సందర్భంలో విపక్షాలు కూడా గట్టిగా వెంటనే అమల్లోకి రావాలని పట్టుబట్టలేదు. ఎక్కడ తమ సీట్లకు ఎసరు వస్తుందో అన్న భయం అందరిలోనూ ఉంది. అందుకే మహిళల పట్ల వీరంతా దొంగ ప్రేమను ఒలకబోసారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత రొటేషన్ ప్రక్రియలో రిజర్వు సీట్ల కేటాయింపు ఉంటుందని పేర్కొనడం ద్వారా బిజెపి తన రాజకీయ చతురతను చాటుకుంది. మహిళలకు రిజర్వేషన్ల కల్పనతో ఏళ్ల తరబడి నిరీక్షణకు తెరపడనుందన్న సంతోషం కన్నా మరో ఐదేళ్ల కాలం వేచి చూడక తప్పదని మహిళలంతా గుర్తించాలి. ఇల్లలకగానే పండగ కాదన్న చందంగా మహిళా బిల్లును చట్టంగా రూపొందించారు. మహిళా సాధికారత అనేది కొన్ని పార్టీలకు రాజకీయ ఎజెండా అంటూనే అమిత్ షా తమ రాజకయాం చాటారు. ఎన్నికల్లో గెలవడానికి దీన్ని కొన్ని పార్టీలు రాజకీయ అస్త్రంగా వాడుకుంటాయి. భాజపా, మోదీకి మాత్రం ఈ బిల్లు రాజకీయ అంశం కాదు. విధాన నిర్ణయాల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తారు. ఈ బిల్లును గతంలో నాలుగుసార్లు తెచ్చినప్పటికీ ఆమోదం పొందలేదు. దేవేగౌడ హయాంలోనూ మహిళా రిజర్వేషన్ బిల్లు తెరపైకి వచ్చింది. అప్పుడు కాంగ్రెస్ పార్టీ విపక్షంలో ఉంది. ప్రధాని మోదీ కృషితోనే ఈ బిల్లు సాధ్యమయ్యిందని గొప్పగా చెప్పుకున్నారు. మహిళల ఎన్నో ఏళ్ల పోరాటం ఫలించిందని అమిత్ షా గొప్పగా పేర్కొన్నారు. బిల్లు పాస్ చేసినా వెంటనే రిజర్వేషన్లు ఇవ్వనప్పుడు ఇప్పటికిప్పుడు ఆమోదించ దంలో ఉన్న రాజకీయం ప్రజలు అర్థం చేసుకోవాలి. బిజెపి రాజకీయంలో అన్ని పార్టీలు పాత్రను పోషించాయి. అప్పట్లో యూపిఎ హయాంలో ప్రధాని మన్మోహన్ హయాంలో ఈ బిల్లు రాజ్యసభ ముందుకు వచ్చింది. నానా గందరగోళం మధ్య అప్పుడు లోక్‌సభ ముందు ప్రవేశ పెట్టలేకపోయారు. అప్పట్లో లాలూప్రసాద్ యాదవ్, ములాయం సింగ్ యాదవులు తమ చక్రం అడ్డం వేసి బిల్లును అడ్డుకున్నారు. ఇప్పుడు బిల్లు పాసయినా మహిళలు ఎగిరి గంతేయాల్సిన అసవరం లేకుండా చేశారు. ఇక్కడా మగజాతి తమ అహాన్ని చ ఆటుకుంది. వారి దయాదాక్షిణ్యాలతో ఈ బిల్లు వచ్చినా ఆగండి.. అప్పుడే కాదని సందేశం ఇచ్చారు. రాజ్యసభలో ఆమోదం పొంది, రాష్ట్రపతి ఆమోద ముద్ర పడినా వేచి చూసే దౌర్భాగ్యం మహిళలకు కలిగిస్తూ..రాజకీయం చేయడం లేదనడం..పెద్ద రాజకీయం తప్ప మరోటి కాదు. మహిళల భద్రత, గౌరవం, సమానత్వం అనేవి తమ ప్రభుత్వానికి జవసత్వాలని.. ఈ బిల్లు ఆమోదం పొందడం నవశకానికి నాంది అంటూనే తాము కోరుకున్న విధంగా దీనిని తెరపైకి తెచ్చారు. కొత్త పార్లమెంట్‌లో పాత బిల్లును పాచిపోయినదానిగా సాగదీశారు. చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం దేశ మహిళలు మూడు దశాబ్దాలుగా ఎదురు చూస్తోన్న బిల్లుకు మోక్షం కలిగే ప్రక్రియ చివరి దశకు చేరుకున్న వేళ ఇంతగా నిరాశ కలిగిస్తారని సగటు మహిళ ఊహించి ఉండదు. తాజాగా ఇది లోక్‌సభలో ఆమోదం పొందడం.. విపక్షాలు కూడా ఈ బిల్లుకు మద్దతివ్వడంతో మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టరూపం దాల్చేందుకు అడుగు దూరంలో ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లును 1996లో హెచ్‌డీ దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం తొలుత లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ బిల్లును సెప్టెంబర్ 12, 1996లో గీతా ముఖర్జీ తొలిసారి లోక్‌సభలో ప్రవేశపెట్టారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్‌గా ఉన్న ఆమె.. బిల్లుపై సమగ్ర సమీక్ష జరిపి, ఏడు కీలక సిఫార్సులు చేశారు. పార్లమెంటు ముందుకు ఈ బిల్లు రావడం ఐదోసారి కావడం గమనార్హం. సీపీఐ నేషనల్ కౌన్సిల్, నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీల్లోనూ సభ్యురాలిగా పనిచేశారు. వివిధ పార్లమెంటరీ కమిటీల్లో సభ్యురాలిగా ఉన్న ఆమె.. మహిళలకు సంబంధించిన అనేక కమిటీల్లో ఉన్నారు. సామాజిక న్యాయం, మహిళల హక్కుల కోసం పోరాటంలో తన బలమైన గళాన్ని వినిపించారు.

# సంస్కృతీ సంప్రదాయాలకు పెద్దపీట

**- పేర్ల మార్పులు దీంతోనే ముడిపడి ఉంటాయి**

**-కేరళ..కేరళమ్‌గా..ఇండియా భారత్‌గా మార్పు**

**-ఇందులో విమర్శలకు తావీయరాదు**

న్యూఢిల్లీ,సెప్టెంబర్21మన చరిత్ర సంస్కృతిలో భాగంగా మన నగరాలు, పట్టణాలు, రాష్ట్రాలకు పాత పేర్లను పునరుద్ధరించుకోవడంలో తప్పులేదు. అలా ఎన్నో పట్టణాలకు పేర్లు మారాయి. మద్రాస్ కాస్తా చెన్నైగా మారింది. ఔరంగాబాద్ శంభాజీనగర్ అయ్యింది. కలకత్తా కాస్తా కోల్‌కతా అయ్యింది. అనేక సందర్భాల్లో ఆ పేరు, ఆ పేరు వెనుక చరిత్ర, దానితో ముడిపడ్డ అనుబంధం నిజంగానే ఓ పెన్నిధి. అస్తిత్వానికీ, అపారమైన సెంటిమెంట్‌కూ నెలవు. అనేక ప్రాంతీయ, అస్తిత్వ ఉద్యమాలకు ఆ యా ప్రాంతాల ప్రజల భాష, గోస, ఊరు, పేరు బలమైన ఊతమిచ్చాయనేది మర్చిపోలేని చరిత్ర. ఒకప్పుడు మద్రాస్ ప్రెసిడెన్సీ నుంచి విడిగా తమకు ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ తెలుగువారు చేసిన పోరాటమే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటుకు దారి తీసింది. దక్షిణాదిన తెలుగువారికి, తమిళులకు, కన్నడిగులకు, మలయా ళీలకు ప్రత్యేక రాష్ట్రాలు ఏర్పడ్డాయి. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు తర్వాత స్థానిక సెంటిమెంట్లను గౌరవిస్తూ, కొన్ని రాష్ట్రాల పేర్లూ మారాయి. 'మద్రాస్ రాష్ట్రం' అనంతర కాలంలో 1967 నుంచి తమిళనాడు అయినా, 'మైసూర్ స్టేట్' అటుపైన 1973లో కర్ణాటకగా పేరు మార్చుకున్నా అలాగే జరిగింది. ఇప్పుడు కేరళ ప్రజాప్రతినిధులు అసెంబ్లీ ఏకగ్రీవంగా తమ రాష్ట్రం పేరును స్థానిక పురాతన చరిత్రను ప్రతిఫలించేలా కేరళమ్‌గా మార్చాలంటూ చేసిన తీర్మానం కూడా ఆ కోవలోనిదే! అయితే ఇండియా స్థానంలో భారత్ పేరు అనగానే లెఫ్ట్ సహా అన్ని పార్టీలు భుజాలు తడుముకున్నాయి. ఎందుకీ వైరుధ్యం అంటే రాజకీయం. పేర్ల మార్పుతో ప్రజల జీవితాలు మారవు. కాకపోతే మన చరిత్రను గుర్తించి పేర్లు మార్చుకోవడం ఆనవాయితీ. కేరళ పేరును అక్కడి లెఫ్ట్ ప్రభుత్వం మార్చాలని ప్రయత్నించింది. అది పరిశీలనలో కూడా ఉంది. కేరళ అతి త్వరలోనే అధికారికంగా పేరు మార్చుకుని 'కేరళమ్'గా కొత్త నామధేయం స్వీకరించడానికి సన్నాహాలు సాగుతున్నాయి. రాష్ట్రం పేరును రాజ్యాంగంతో సహా అన్ని ఆఫీసు రికార్డుల్లోనూ అధికారికంగా 'కేరళమ్'గా మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ, కేరళ శాసనసభ తీర్మానం చేయడంతో అందుకు రంగం సిద్ధమైంది. ఇందులో ఎలాంటి తప్పు లేదు. వారి ఆలోచనను తప్పు పట్టాల్సిన అవసరం లేదు. పూర్వ నామధేయం ఉండాలని కోరుకోవడం సరైనదిగానే భావించాలి. కానీ భారత్ అని మనదేశానికి పేరు ఖరారు చేస్తున్నారనగానే ఇదే కాంగ్రెస్, కమ్యూనిస్టులు సహా తోక పార్టీలన్నీ గొల్లుమన్నాయి. ఈ మధ్యే కేరళ పేరును మారుస్తూ.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరాయి విజయన్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని విపక్షాలతో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం పార్టీలకతీతంగా కొత్త పేరుకున్న సర్వజనా మోదాన్ని తెలియజేస్తోంది. అసెంబ్లీ తీర్మానం తర్వాత కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఆమోదం దక్కాల్సి ఉంది. నిజానికి, మలయాళంలో అసలు ఆ రాష్ట్రం పేరు కేరళమే. మలయాళీలు సాధారణంలో వాడు కలో చెప్పేది అలానే. ఎటొచ్చీ అధికారిక, ఇంగ్లీష్ రికార్డులోనే ఈ కేరళ అనే మాట. చరిత్ర పరికిస్తే ? మలయాళం మాట్లాడే ప్రజలు రకరకాల రాజులు, సంస్థానాల పాలనలో ఉండేవారు. మలబార్, కొచ్చి, ట్రావన్‌కోర్‌లను కలిపి, మలయాళ భాషీయులు అందరికీ సమైక్యంగా ఒకే రాష్ట్రం కావాలనే 'ఐక్య కేరళ ఉద్యమం' 1920ల నుంచే ఉంది. ఒకే భాష, ఒకే చరిత్ర, సంస్కృతి, సంప్రదాయ మున్న మలయాళీలంతా ఐక్యం కావాలనే బలమైన డిమాండ్ దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక సంస్థానాల విలీనంతో క్రమక్రమంగా నెరవేరింది. 1949 జూలై 1న ట్రావన్‌కోర్, కొచ్చి రాష్ట్రాలు రెండూ ఏకమై, ట్రావన్‌కోర్ – కొచ్చిన్ రాష్ట్రం ఏర్పడింది. ఆ తర్వాత భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరుగుతున్నప్పుడు పునర్వ్యవస్థీకరణ సంఘం కేరళ రాష్ట్ర ఏర్పాటును సిఫార్సు చేసింది. అలా 1956 నవంబర్ 1న ఇప్పటి కేరళ రాష్ట్రం ఆవిర్భవించింది. రాష్ట్రం పేరును మలయాళంలో కేరళమ్ అని పేర్కొన్నా, అప్పట్లో రాజ్యాంగం తొలి షెడ్యూల్‌లో ఇంగ్లీషులో కేరళ అని రాశారు. ఇప్పుడు అదే రాజ్యాంగం 3వ అధికరణ కింద అంతటా కేరళమ్‌గా మార్చాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపారు.

'కేర' అంటే కొబ్బరి కాయ.

అలా 'కేరళ' అంటే నారికేళాల భూమి అని శబ్దార్థం. కేరళ సీమలో ఎటు చూసినా పచ్చటి కొబ్బరి చెట్లు విస్తృతంగా ఉండడమే ఈ శబ్దోత్పత్తికి నేటికీ సాక్ష్యం. క్రీ.పూ. 257 నాటి అశోకుని రెండో శిలాశాసనంలోనే తొలిసారి కేరళ ప్రస్తావన కనిపిస్తుంది. అందులో స్థానిక

పాలకుణ్ణి 'కేరళపుత్ర' అనీ, చేర రాజవంశాన్ని ప్రస్తావిస్తూ 'చేర పుత్రుడ'నీ ఉంది. గోకర్ణం నుంచి కన్యాకుమారి మధ్య ఉన్న ప్రాంతాన్ని 'చేరమ్' అనేవారట. 'చేర' అనే మూలపదానికి అనుసంధానిం చడమనీ, 'అళం' అంటే ప్రాంతమనీ అర్థం. అలా చేరమ్, చేరళమ్ పదాల నుంచే 'కేరళమ్' అనే మాట పుట్టిందని అంటారు.

# కాంగ్రెస్‌లో ఆశావహుల సందడి

## టిక్కెట్ల కోసం మొదలైన పైరవీలు – అగ్రనేతల అనుగ్రహం కోసం ప్రదక్షిణలు



హైదరాబాద్,సెప్టెంబర్21 తెలంగాణ కాంగ్రెస్‌లో అత్యుత్సాహం నెలకొంది. టిక్కెట్ల కోసం ఆశావహులు పోటీ పడుతున్నారు. పాతకాపులక సీట్లకు మాత్రం ఢోకా లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నా.. కొత్తవారు సైతం తమకు సీట్లు అంటూ గగ్గోలు పెడుతున్నారు. ఈ క్రమంలో స్క్రీనింగ్ కమిటీ పెద్ద కసరత్తే చేస్తోంది. అలాగే కర్నాటక ఊపుతో మొన్నీ మధ్య ప్రకటించిన ఆరు అద్భుతాలు కాంగ్రెస్‌ను గట్టెక్కిస్తా యన్న ఆశలో నేతలు ఉన్నారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే గెలుపు గుర్రాలపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టిసారించింది. స్క్రీనింగ్ కమిటీ.. అభ్యర్థుల ఎంపికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రదేశ్ ఎన్నికల కమిటీ– పీఈసీ ప్రతిపాదనలపై ఇప్పటికే సర్వే పూర్తి చేసినట్లు తెలుస్తోంది. సర్వేలు, సామాజిక, స్థానిక రాజకీయ స్థితిగతుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు టికెట్లు ఆశిస్తున్న వారు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల వద్దకు క్యూ కడుతున్నారు. తమవంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఏఐసీసీ ముఖ్యనేతలను సంప్రదిస్తూ ఎలాగైనా తనకు టికెట్ వచ్చేలా చూడాలని వేడుకుంటున్నారు. కొందరు కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కలిసేందుకు బెంగళూరుకు పరుగులు తీస్తున్నారు. బీసీ నేతలు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ బీవీ హరిప్రసాద్ ద్వారా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇటీవల సీడబ్ల్యూసీ సభ్యుడిగా నియమితులైన రఘువీరా రెడ్డి ద్వారా కొందరు పైరవీలు ప్రారంభించారు. ఇందుకోసం ఏపీ బాట పడుతున్నారు. గతంలో కాంగ్రెస్ రాష్ట్ర ఇన్ చార్జిగా ఉన్న మాణిక్కం ఠాగూర్ ను, దిగ్విజయ్ సింగ్ ను, వీరప్ప మొయిలీని, దిగ్విజయ్ సింగ్ ను కలిసి తమకు టికెట్ వచ్చేలా చూడాలని పలువురు వేడుకుంటున్నట్టు సమాచారం. జైరాం రమేశ్, కొప్పుల రాజా ద్వారా కూడా కొందరు టికెట్ల కోసం ప్రయత్నాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలపై మరింత స్పీడ్ పెంచిన తెలంగాణ కాంగ్రెస్.. అభ్యర్థుల ఎంపికపై పూర్తిస్థాయిలో కసరత్తు మొదలుపెట్టింది. మొన్నటివరకు సీడబ్ల్యూసీ సమావేశం, బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తూ నేతలు బిజీబిజీగా ఉన్నారు. ఇటీవల సమావేశాలు ముగియడం, బహిరంగ సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై ఫోకస్ పెట్టింది.ఒకరి కంటే ఎక్కువమంది పోటీ లేని నియోజకవర్గాలకు ముందుగా అభ్యర్థులను ఖరారు చేయనుంది. ఇందులో భాగంగా మొత్తం 119 స్థానాల్లో ముందుగా 30 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయనుంది. నంతరం అభ్యర్థుల జాబితాను సీఈసీకి స్క్రీనింగ్ కమిటీ పంపనుంది. దాదాపు 35 మంది పేర్లతో కూడిన మొదటి జాబితాను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు సాగుతున్నాయి. స్క్రీనింగ్ కమిటీ దాదాపు 35 చోట్ల అభ్యర్థులను ఖరారు చేసినట్టు తెలుస్తోంది. వారి పేర్లను కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీకి పంపనుంది. అక్కడ సంతకం పడ్డాక జాబితాను ప్రకటించనున్నట్టు సమాచారం. 70 నియోజకవర్గాల్లో

ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఈ సెగ్మెంట్లలో ఇద్దరు నుంచి ముగ్గురు అభ్యర్థులు టికెట్ల కోసం పోటీ పడుతున్నారు. ఈ సెగ్మెంట్లనూ ఓ కొలిక్కి తెచ్చేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మహిళా బిల్లు నేపథ్యంలో ఢిల్లీలోనే ఉన్న కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సభ్యులు అక్కడే భేటీ అయి తొలి జాబితాను ఖరారు చేస్తారని తెలుస్తోంది. ఈ నెల 6న స్క్రీనింగ్ కమిటీ తొలి సమావేశం హైదరాబాద్ లో జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పలు అంశాలు చర్చకు వచ్చాయి. ప్రధానంగా బీసీలకు టికెట్ల కేటాయింపు, మిగతా కులాలకు అవకాశం కల్పించడంపై చర్చ జరిగింది. దీంతో చాలా సెగ్మెంట్లపై చర్చించాల్సి ఉంది.

# మరో పక్షం రోజుల్లో క్రికెట్ సందడి

## – భారత్‌లో ప్రపంచ కప్ వేడి – పటిష్టగా భారత క్రికెట్ జట్టు

ముంబై,సెప్టెంబర్21 మరో పక్షం రోజుల్లో క్రికెట్ సందడి మొదలు కానుంది. భారత్‌లో ప్రపంచ కప్ వేడి అందుకుంటోంది. అన్ని దేశాలూ ఇప్పటికే తమ తమ జట్లను ప్రకటించేశాయి. మరో వారం రోజుల్లో 15 మందితో కూడిన టీమ్ లనూ వెల్లడించన న్నాయి. ఆ తర్వాత వీరిలో ఎవరైనా గాయపడితే తప్ప మార్పులకు అవకాశం ఉండదు. మరోవైపు ఈసారి కప్ నకు ఉన్న ప్రత్యేకత ఏమంటే.. కేవలం భారత్ మాత్రమే ఆతిథ్యం ఇవ్వనుండడం. వాస్తవానికి 1987, 1996, 2011లోనూ మన దేశంలో ప్రపంచ కప్ జరిగింది. కానీ, అప్పుడు పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ లను భాగస్వాములను చేసు కుంది. ఈసారి ఒంటరిగా నిర్వహి స్తోంది. 1975లో ప్రపంచ కప్ మొదలుకాగా.. 2011 వరకు ఆతిథ్య దేశం కప్ గెలవలేదు. 1979, 83లో ఇంగ్లండ్ లో జరిగిన కప్ లను వెస్టిండీస్ (2), భారత్ (1) గెలుచుకున్నాయి. 1987లో భారత్–పాక్ సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వగా ఆస్ట్రేలియా విజేతగా ఆవిర్భవించింది. 1992లో ఆస్ట్రేలియా–న్యూజిలాండ్ లో జరిగిన కప్ లో పాకిస్థాన్ తొలిసారి చాంపియన్ అయింది. 1996లో భారత్–పాక్ తో పాటు శ్రీలంక కూడా ఆతిథ్యం ఇచ్చినా అది మూడు మ్యాచ్ లకే పరిమితం. ఈ కప్ ను లంకనే గెలిచింది. కానీ, ఆతిథ్య జట్టు హోదా ఇవ్వలేని పరిస్థితి. 1999లో ఇంగ్లండ్ కు, 2003లో దక్షిణాఫ్రికాకు, 2007లో వెస్టిండీస్ కు ఆతిథ్యం దక్కినా కప్ మాత్రం అందలేదు. అయితే, ఈ ఆనవాయితీకి 2011లో బ్రేక్ పడింది. నాటి కప్ ను భారత్ ఎగురేసు కుందపోయింది. ధోనీ సారథ్యంలో కప్ గెలిచాం. ఇప్పుడు రనోహిత్ శర్మ కూడా మంచి ఊపులో ఉన్నాడు. అప్పటినుంచి అదే సంప్రదాయం 2015 ప్రపంచ కప్ ను ఆస్ట్రేలియా–న్యూజిలాండ్ సంయుక్తంగా నిర్వహించగా ఆసీస్ గెలిచింది. 2019లో ఇంగ్లండ్–వేల్స్ బోర్డులు ఆతిథ్యం ఇవ్వగా ఇంగ్లండ్ తొలిసారి ప్రపంచ కప్ కొట్టింది. ఇప్పుడు భారత్ వంతు వచ్చింది.



అందులోనూ ఒంటిచేత్తో నిర్వహణ బాధ్యతలు నిర్వహించనుండడం, గతంలో కంటే జట్టు మెరుగ్గా ఉండడంతో రోహిత్ సేన ప్రపంచ కప్ తెస్తుందనే అంచనాలు నెలకొన్నాయి. మనం బలంగానే.. మిగతా జట్లూ టీమిండియా ప్రపంచ కప్ జట్టు బలంగానే ఉంది. అన్నిటికంటే ముఖ్యంగా 2019 నాటి నాలుగో నంబరు ఈ సారి ప్రపంచ కప్ లో టీమిండియా తురుపుముక్క హైదరాబాదీ పేసర్ మొహమ్మద్ సిరాజ్. ఆసియా కప్ ఫైనల్లో అతడి బౌలింగ్ చూశాక ఎవరైనా ఇదే మాట అంటారు.

# ఓటరు నమోదుకు ఆధార్ తప్పనిసరి కాదు

## కేంద్ర ఎన్నికల సంఘం



ఢిల్లీ: ఓటరు నమోదుకు ఆధార్ కార్డు తప్పనిసరి కాదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఫారం –6, 6బీ లో మార్పులు చేస్తామని ఈ మేరకు సుప్రీంకోర్టుకు ఈ విషయాన్ని తెలియజేసింది.ఇప్పటికే దాదాపు 66,23,00,000

కోట్ల ఆధార్ కార్డులను ఎన్నికల కార్డులతో జత చేశామని తెలిపిన కేంద్ర ఎన్నికల సంఘం.. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్ట్రోరల్స్ సవరణ రూల్స్ 2022 కింద ఆధార్ తప్పనిసరి కాదని స్పష్టం చేసింది.

# బిఆర్ఎస్‌పై మహిళా బిల్లు ప్రభావం

## జాబితాలో మహిళలకు సీట్లు పెంచే ఛాన్స్

హైదరాబాద్,సెప్టెంబర్21: మహిళల కోసం అవసరమైతే తన సీటును త్యాగం చేస్తానని మంత్రి కెటిఆర్ ప్రకటించారు. కవితమ్మ వల్లనే మోడీ తలొగ్గి మహిళా బిల్లును తీసుకుని వచ్చారని ఆమె అనుచరగణం ప్రచారం చేసుకుంది. ఫోటోలకు పాలాభిషేకం చేసుకున్నారు. మంత్రి సత్యవతి రాథోడ్ కూడా కవిత పోరాటం చేశారని కితాబునిచ్చారు. అయితే మహిళా బిల్లు పాసయినా మహిళా కోటా ఇప్పట్లో అమలు కాదు. ఈ క్రమంలో సిఎం కెసిఆర్ సంచలన నిర్ణయం తీసుకున్న అవకాశం ఉందన్న ప్రచారం ఒకటి జరుగుతోంది. మహిళలకు సీట్ల కేటాయింపులో పెద్దపీట వేస్తారని అనుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రకటించిన పలు సీట్ల స్థానంలో మహిళల కోసం మార్పులుచేర్పులు జరిగే అవకాశం లేకపోలేదని అంటున్నారు. మహిళాబిల్లు కన్నా ముందే తాము సీట్లను కేటాయించి అమలు చేశామన్న క్రెడిట్ కోసం ఈ ప్రయత్నం చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో తొలి పార్లమెంట్ సీటు కవితకు దక్కనుంది. ఇక అసెంబ్లీ సీట్లల కూడా కనీసం ఓ పదినుంచి 20 శాతం మహిళలకు కేటాయించే ప్రతిపాదన కెసిఆర్ పరిశీలనలో ఉందని పార్టీలో చర్చించుకుంటున్నారు.ఎన్నికల షెడ్యూల్ ఎలాగూ వస్తుందన్న యోచనలో మిగిలిన పార్టీల కన్నా ముందుగా అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తే ఉపయోగం ఉంటుందని కెసిఆర్ అభ్యర్థులను ప్రకటించారు. 115 మందితో కూడిన జాబితాను ప్రకటించారు. నిజంగా కేసీఆర్ ఆలోచన ఒకరకంగా ఇతర పార్టీలకు సవాల్ విసిరిందని అనడంలో సందేహం లేదు. అయితే మొదటి జాబితా ప్రకటించిన తర్వాత జాతీయ రాజకీయాల్లో సడెన్ గా మార్పులు జరిగిపోతున్నాయి.

# ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు భద్రత గురించి అభ్యర్థన!

:22 సెప్టెంబర్: కడప జిల్లా ప్రొద్దుటూరు లో నందమూరి యువ సేవ సమితి అధ్యక్షుడు భారత రాష్ట్రపతికి వినతి పత్రం

గౌరవనీయులైన భారత రాష్ట్రపతి రాజశ్రీ ద్రౌపది ముర్ము గారి దివ్యసముఖమునకు..అమ్మా!

ఆంధ్రప్రదేశ్, కడపజిల్లా, ప్రొద్దుటూరు శాసనసభ నియోజకవర్గానికి చెందిన భారతదేశ పౌరులమైన మేము నమస్కరించి వాయునది. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన అవినీతి మచ్చలేని మా ప్రియతమ నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైస్సార్ సిపి ప్రభుత్వం అధికారం తమ చేతుల్లో వుందనే అహంకారంతో, స్వార్థపూరిత కక్షలతో, కుటిల రాజకీయ కుట్రలు పన్ని, నిరాధారమైన నిందారోపణలతో మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు గారిపై అక్రమకేసులు పెట్టి కటకటాల వెనుకకు నెట్టేందుకు భయంకరమైన కుట్రపన్నారు.ఆంధ్రరాష్ట్రంలో జరుగుతున్న వరుస సంఘటనలు, రాష్ట్రంలో నేరకార్యకలాపాలు ప్రోత్సహిస్తున్న వైసిపి నాయకులు మరియు కార్యకర్తల ప్రవర్తన మరియు భారతదేశంలో ఒక %ç%ం భద్రత కలిగిన వ్యక్తిని కరుడుగట్టిన తీవ్రవాదులు, నరహంతకులు ఖైదీలుగా వున్న రాజమండ్రి సెంట్రల్ జైలులో సరైన సౌకర్యాలు లేకుండా మా నాయకుడు నారా చంద్రబాబున



ాయుడు గారిని వుంచడం పలురకాల అనుమానాలను బలపరుస్తున్న నేపథ్యంలో మీరు చొరవ తీసుకుని మా నాయకుడికి రక్షణ కల్పించవలసిందిగా ప్రార్థన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి దిశలో పరుగులు తీయించి ఇక్కడి యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలెన్నో కల్పించిన మా తెలుగుజాతి ఆస్తిగా ఆరాధించే మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు

గారి రక్షణ ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత కాబట్టి మీరు ఈ సమస్యపై జోక్యం చేసుకుని ఆ జైలు ప్రాంగణంలో అత్యధిక భద్రతా బలగాలను ఏర్పాటుచేసి, ఆయన బస చేసిన పరిసరాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయవలసిందిగా నమస్కారవ ఖలతో వేడుకుంటూ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి 140 ఉత్తరాలను గౌరవ రాష్ట్రపతి గారికి తపాలా ద్వారా పంపించిన యీ కార్యక్రమంలో పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె.వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సత్యసాయి సుబ్బరాజు, కడప పార్లమెంటరీ ఎస్టీ

సెల్ ప్రధాన కార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహా, తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్రప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు డా.మచ్చా నాగభూషణం(అఖండ), సుబ్బరాయుడు, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తదితరులు పాల్గొని, మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు గారు అక్రమ అరెస్ట్ అయినప్పటి నుండి బయటికి వచ్చేవరకూ ప్రతిరోజూ పలు ప్రార్థనా మందిరాల్లో పూజలు చేస్తున్నామని తెలియజేస్తున్నాము

# అంగన్వాడి ల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు

22: సెప్టెంబర్: కడప నగరం లోవిలేకరుల సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి లక్ష్మీదేవి హెచ్చరిక.లి కడప జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కూరగాయల బిల్లులు, గ్యాస్ బిల్లులు , గత ఆరు నెలల నుండి పెండింగ్ ఉన్న సెంటర్ అద్దె బిల్లులు, గత నాలుగు సంవత్సరాల నుండి టీఏ,డీఏ బిల్లులు తక్షణమే చెల్లించకపోతే రానున్న కాలంలో రాష్ట్రస్థాయి లో ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడుతామని ఆంధ్రప్రదేశ్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.లక్ష్మీదేవి,బి. లక్ష్మీదేవి తెలిపారు గురువారం కడప సిఐటియు జిల్లా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కడప జిల్లాలో 13 ప్రాజెక్టు ఉన్నాయని చాలా సమస్యలతో అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్స్ మినీ వర్కర్స్ ఇబ్బంది పడుతున్నారు జీతాలు సరిగ్గా రానటువంటి పరిస్థితి కూరగాయలు బిల్లులు గ్యాస్ బిల్లులు ఆరు నెలల నుండి సెంటర్ అద్దెలు కూరగాయ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మా చేత అన్ని రకాల పనులు చేయించుకుంటున్నదని మా సమస్యలను ఎందుకు పరిష్కరించరని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అంగన్వాడీ కార్యకర్తలు అప్పులు తెచ్చి సెంటర్లు నడుపుతున్నారు 2017 నుంచి టీఏడీఏలు ఇవ్వడం లేదని నెలలో రెండు మూడు సార్లు మీటింగ్లకు పిలుస్తున్నారు

ఫ్రీ స్కూలు కిట్టు గాని రిజిస్టర్లు గాని యూనిఫామ్ గానీ మేమే తెచ్చుకోవడంలో ఆటో చార్జీలు ఖర్చు అవుతున్నాయి అలాగే ఒక్కొక్క సెంటర్లో బియ్యము 300 కేజీలు 400 కేజీలు నిల్వ ఉన్నాయని కందిపప్పు స్టాకు ఎక్కువగా ఉన్నాయి అయినా కూడా ప్రతి నెల కొత్తగా బియ్యము కందిపప్పు నూనె సప్లై చేస్తున్నారని దీనివలన పాత స్టాకు నిల్వ ఉండడం వలన పురుగు పట్టడం వినియోగించవలసిన తేదీ కూడా అయిపోతుందని దీనివలన లబ్ధిదారులకు ఇబ్బంది కలుగుతుంది అన్నారు. కాబట్టి స్టాకు ఎక్కువ ఉండే సెంటర్లకు స్టాక్ అవసరం లేదు ఇలా జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు .చాలా ప్రాజెక్టులలో 2017 సంవత్సరం నుంచి వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాలేదు వెంటనే పెండింగ్ లో ఉన్నటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని అన్నారు ఎఫ్ ఆర్ ఎస్ యాప్ లో లబ్ధిదారులు ఉన్నటువంటి వారు గర్భవతులు బాలింతలు వాళ్ల ఆస్పత్రిలో ఉన్న వాళ్లు వేరే ప్రదేశానికి వెళ్లిన స్టాక్ ఇవ్వకుంటే అంగన్వాడి కార్యకర్తలు బాధ్యులు

అనడం ఎంత వరకు సమంజసము అని అన్నారు వారి కుటుంబంలో ఉన్నటువంటి వారికి గార్డియను ఉన్నటువంటి వారికి ఫుడ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు కొత్తగా జాయిన్ అయిన వారికి వర్కర్స్ కు హెల్పర్స్ కు ఐదు నెలల నుండి ఆరు నెలలు జీతాలు వెంటనే జీతాలు చెల్లించాలని అన్నారు .ఈ విలేకర్ల సమావేశంలో కడప అర్బన్ ప్రాజెక్ట్ నాయకురాలు శాంతి ఎర్రగుంట్ల మండల నాయకురాలు పి ఉమాదేవి పాల్గొన్నారు.

## గజ మలతో సత్కరించిన మహిళ శక్తి




:22: సెప్టెంబర్: కడప జిల్లా ప్రొద్దటూరులో

వరదరాజులరెడ్డి గారిని గజమాలతో సత్కరించిన పసుపు మహిళలు

మాజీముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు గారి అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రొద్దుటూరు శివాలయం సర్కిల్ నందు 9వరోజు నిరాహారదీక్ష చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి గారికి, నంద్యాల కొండారెడ్డి గారికి , మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి గారికి సంఘీభావం తెలిపి గజమాలతో సత్కరించినమహిళాశక్తి

మహిళలు లక్ష్మి గారు , శైలజ గారు , ప్రభావతి గారు , తులశమ్మ గారు తదితరులు

## జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

**– జిల్లా ఎస్పీకి APUWJ వినతి**

:22: సెప్టెంబర్: కడప జిల్లా

: వేంపల్లి లో విలేకరుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ కి %ూాఖఔజీ% ఆద్వర్యంలో జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు.. ఇసుక అక్రమ రవాణా చేస్తుంటే కవరేజ్ చేయడానికి వెళ్లిన 9 మంది పాత్రికేయులపై అక్రమ కేసులు బనాయించారని జిల్లా ఎస్పీకి సమర్పించిన వినతి పత్రంలో %ూాఖఔజీ% రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు.. ఇసుక తరలిస్తున్న ప్రాంతంలో అనుమతులు లేవని స్వయానా స్థానిక రెవెన్యూ అధికారులు చెబుతున్నప్పటికీ జెపి కన్స్ట్రక్షన్ వారు ఇసుకను తరలిస్తున్నటువంటి విషయాన్ని ఎస్పీ దృష్టికి జర్నలిస్ట్ సంఘాల నేతలు రామసుబ్బారెడ్డి , నారాయణ , శ్రీనాథ్ రెడ్డి వివరించారు. ఫిర్యాదు దారుడు తన ఫిర్యాదులో జర్నలిస్టు పనిచేసే సంస్థలను నమోదు చేయకుండా స్థానిక ఎస్ఐ తిరుపాల్ నాయక్ అత్యుత్సాహంతో మీడియా సంస్థల పేర్లను కూడా ఎఫ్ఐఆర్లో చేర్చారని వారు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.. జర్నలిస్టు సంఘాల నేతల వాదనకు జిల్లా ఎస్పీ స్పందిస్తూ జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులపై విచారణ చేయించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘాల నేతలు రామాంజనేయులు రెడ్డి , నూర్ భాషా , శివకేశవ రెడ్డి , సిద్దయ్య , సుబ్బారెడ్డి , రాజు జర్నలుస్టులు బాలకృష్ణ , జయచంద్ర , ఏవి సుబ్బారెడ్డి , రఘనాధరెడ్డి , ఖదీర్ , గఫార్ రహీం తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు

## వినాయక చవితి సందర్భంగా పలుచోట్ల గణనాధుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న బంగారెడ్డి

: సెప్టెంబర్: కడప జిల్లా

ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని దాదాపు పది చోట్ల వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన ఆ గణనాధుని పూజా కార్యక్రమాలలో మరియు అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ పాతకోట బంగారు రెడ్డి గారు ఆరో వార్డు మాజీ టిడిపి కౌన్సిలర్ ఎర్రన్న గారు మరియు ప్రస్తుత వైయస్ఆర్సీపీ కౌన్సిలర్ జయంతి గారు మరియు 32 వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి గారు 40 వార్డు కౌన్సిలర్ శ్రీమతి రావులకొల్లు అరుణ నాగేంద్ర రెడ్డి గారు మరియు రెండో వార్డు వైఎస్ఆర్సిపి యువ నాయకుడు గుర్నాథ్ రెడ్డి గారు మరియు 11వ వార్డు ఇంచార్జ కసిరెడ్డి మహేశ్వర్ రెడ్డి గారు మరియు పదో వార్డు కౌన్సిలర్ శ్రీమతి ఘర్షపాటి లక్ష్మీదేవి గారు మరియు 24 వ వార్డు కౌన్సిలర్ కమల్ భాష గారు మరియు కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ గారు మరి కొందరు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# పెండింగ్ లో ఉన్న జగనన్న విద్యా దీవెన వసతి దీవెన వెంటనే విడుదల చేయాలి

**పిడియస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న**

22: సెప్టెంబర్: అన్నమయ్య జిల్లా రాయచోటి అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంటు పథకానికి జగనన్న విద్యా దీవెనగా పేరు మార్చి ఒక్కసారి రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ ఒక విద్యా సంవత్సరానికి నాలుగు విడతల్లో ఇవ్వటం వలన విద్యార్థులుతో పాటు ఆయా కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురివుతున్నారని పిడియస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న ఆవేదన వ్యక్తం చేశారు.రాయచోటి పట్టణంలోని మాసాపేట ప్రాంతంలో పిడియస్ యు ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ...

జగనన్న విద్యాదీవెన పథకంలో భాగంగా గత నెల ఆగస్టు 28న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి విడుదల చేశారని, చిత్తూరు జిల్లా నగరిలో బటన్ నొక్కి రూ.680.44 కోట్లను 8,44,336 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేసినారని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నారు. ఏప్రిల్ –జూన్ 2023కు మాత్రమే త్రైమాసికానికి సంబంధించి విద్యాసంవత్సరానికి రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్పులు నేటికీ సగం మందికి విద్యార్థులకు కూడా జమ కానటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు.సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు ఫీజు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడంతో పాటు అన్నమయ్య జిల్లాలో ఉన్న పలు కళాశాల యాజమాన్యాలు కళాశాల నిర్వహణకు అప్పులు తెచ్చి కళాశాలలు నడుపుతూ ప్రభుత్వం నుండి రావలసిన జగనన్న విద్యా దీవెన డబ్బులు పూర్తిగా రాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు ఆత్మహత్య చేసుకునే దుస్థితికి ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత విద్యను పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థులను దూరం చేస్తున్నారన్నారు.ఒకవైపు కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై ఫీజుల చెల్లించాలని ఒత్తిడి చేస్తూ మరో వైపున కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వం నుండి డబ్బులు రాక ఒత్తిడికి గురి అవుతున్నారని, అలాగే ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల కోసం వసతి ఖర్చులకోసం బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన,వసతి దీవెనలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా కోశాధికారి జోకిశ్వర్,పిడియస్ యు రాయచోటి పట్టణ నాయకులు గణేష్ రెడ్డి,శ్రీధర్, ఫయాజ్, చిన్న రెడ్డయ్య,సురేష్, అంజి, శివప్రసాద్, దామోదర్, శివకృష్ణ, వాజిద్,శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్



కామారెడ్డి సెప్టెంబర్ 21జనవాహిణి :- కేసీఆర్ సొంత గ్రామం కోనాపూర్ నుండి
50 కుటుంబాలు షబ్బీర్ అలీకి మద్దతు పలికారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని కెసిఆర్ నా సొంత గ్రామం కొనాపూర్ అని చెబుతున్నాడు.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలవుతుంది ఇప్పటివరకు 9 రూపాయలు కూడా గ్రామానికి ఇవ్వలేదు సొంత గ్రామం అని ఎన్నికలు వచ్చినప్పుడే నీకు గుర్తొచ్చిందా.కెసిఆర్ రాకముందే మా గ్రామంలో దౌర్జన్యాలు ఇప్పుడే మొదలయ్యాయి బిఆర్ఎస్ నాయకులకే దళిత బంధు వారికే బీసీ బందు ప్రశ్నించే వారిని రాత్రుల్లో ఇంట్లోకి చొరబడి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.మా సొంత గ్రామం అని చింతమడకలో ఇంటింటికి పది లక్షలు ఎలా ఇచ్చావో ఇప్పుడు కోనాపూర్ లో కూడా ప్రతి ఇంటికి పది పది లక్షలు ఇచ్చిన తర్వాతనే ఇక్కడి నుండి పోటీ చేయాలి.బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మా గ్రామానికి అభివృద్ధి ఏమి జరగలేదు.మాకు అభివృద్ధి జరిగిందంటే షబ్బీర్ అలీ హయాంలోనే జరిగింది.మా గ్రామానికి మొదటిసారి బస్సు సౌకర్యం కల్పించింది, సబ్ స్టేషన్ ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యుత్తు అందించింది, ఇందిరమ్మ ఇల్లు కట్టించింది, రుణమాఫీ చేసింది, పేదలకు దళితులకు భూములు పంచింది, మా రుణాలు మాఫీ చేసింది షబ్బీర్ అలీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే. కల్లిబొల్లి మాటలు విని మోసపోయే ఆలోచనలో మాగ్రామం లేదు.ఈరోజు మూకుమ్మడిగా 60 కుటుంబాలు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కెసిఆర్ పై పోటీ చేస్తున్న షబ్బీర్ అలీ కి పూలాభిషేకం చేస్తున్నాం. షబ్బీర్ ని గెలిపించుకొని మా గ్రామం అభివృద్ధి చేసుకుంటాం. కామారెడ్డి గడ్డ పౌరుషం చూపిస్తాం.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. మీరందరూ మూకుమ్మడిగా వచ్చి నాకు మద్దతు తెలపడం చాలా సంతోషకరం.మీరు అందించే మద్దతుతో బలంతో కేసీఆర్ పై పోరాటం చేయడానికి ఎంతో దోహదపడుతుంది.మీ ఉత్సాహం చూస్తుంటే కాంగ్రెస్ విజయం ఖాయం అనిపిస్తుంది. ఇక్కడినుండి బిఆర్ఎస్ పతనం మొదలవుతుంది.తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మీ సమస్యల్ని పరిష్కరిస్తాం.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తుక్కుగూడలో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీంలను అమలు చేసి మీ అందరికీ ఆదుకునే బాధ్యత నాది
కెకాంగ్రెస్ పార్టీ గెలవగానే మొదటిగా అమలు చేసే పథకాలు
1.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ.2500 పేద మహిళలకు
రూ.500లకే గ్యాస్ సిలిండర్. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.

2.రైతు భరోసా కింద ఏటా రైతుకు రూ.15 వేలు కౌలు రైతులకు ఇది వర్తింపు. భూమి లేని నిరుపేదలు, కూలీలకు ఏటా రూ.12 వేలు.వరి పండించే రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్.
3.ఇంద్రమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు లేని వారికి ఇంటి స్థలం తో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు
4. గృహ జ్యోతి పథకం కింద ఇంటి విద్యుత్ బిల్లు (కరెంట్ బిల్లు) 200 యూనిట్ల వరకు ఉచితం
5.చేయూత పథకం కింద నెలకు 4000 రూపాయల పెన్షన్.రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు ఆరోగ్య భీమా
6.యువ వికాసం పథకం కింద కళాశాల విద్యార్థులకు కోచింగ్ ఫీజుల కింద 5 లక్షల రూపాయల వరకు సహాయం.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ స్కీం లను కర్ణాటకలో అమలు చేయాలి

ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ - సీఎం కేసీఆర్ పై పస లేని ఆరోపణలు -మంత్రి మహేందర్ రెడ్డి










వికారాబాద్ జిల్లా సెప్టెంబరు 21 జనవాహిని ప్రతినిధి :- కోటపల్లి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం లో పాల్గొన్న రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు మరియు గనుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు ఎంఎల్ఏలు మెతుకు ఆనంద్, రోహిత్ రెడ్డి, సీనియర్ నాయకుడు కర్ణం పురుషోత్తం రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రాజుగౌడ్.పాల్గొన్నారురైతుల ర్యాలీలో మంత్రి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ లో ఇచ్చిన 6 గ్యారంటీ డిక్లరేషన్ లను కర్ణాటకలో ముందు అమలు చేయాలి. అని మంత్రి మహేందర్ రెడ్డి అన్నారు.కర్ణాటక లో రైతు బీమా లేదు, రైతు బంధు లేదు, రైతులకు కరెంటు లేదు అన్నారుతెలంగాణలో ప్రజలను, రైతులను మభ్య పెట్టేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని మహేందర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న పథకాలను నేరుగాంచేందుకు చూసి ఓర్వలేక ఆరోపణ చేస్తున్నారు.జిల్లాలో 65 వేల మంది రైతులకు 353 కోట్ల రుణమాఫీ జరిగింది.కొత్త జిల్లాలు, కొత్త మండలాలు, కొత్త మార్కెట్లు, కొత్త కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కింది.రంగారెడ్డి జిల్లాలో గోదాంల నిర్మాణానికి 38 కోట్లు అందించాం అని మంత్రి అన్నారు.వికారాబాద్ జిల్లాలో సుమారు 3000 కోట్ల రైతుబంధు రైతులకు అందించాం.జిల్లాలో 236 కోట్ల రైతు బీమాను ప్రమాదవశత్తు మృతి చెందిన రైతులకు అందించాం.ఈ పథకాలు కర్ణాటకలో ఉన్నాయా అంటూ మంత్రి ప్రశ్నించారు.

# ఈనెల 23న ఐటీడీఏ ముట్టడిని విజయవంతం చేయండి

## - తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు రమేష్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం జనవాహిని ప్రతినిధి :- ఈనెల 23న జరిగే వలస ఆదివాసి గర్జనను విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన మండలం ఈ. బయ్యారం క్రాస్ రోడ్ లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. చతిస్గడ్ ప్రాంతం నుండి వలస వచ్చి ఎంతో కాలంగా ఇక్కడ నివసిస్తున్న తమను గిరిజనులుగా గుర్తించకపోవడం బాధాకరమన్నారు. కనీసం రోడ్డు సౌకర్యం కరెంటు సౌకర్యం, మౌలిక సదుపాయాలు లేకుండా ఉన్న కూడా ఇక్కడే జీవిస్తూ ఉన్నామని ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇక్కడే పొంది ఉన్న తమను స్థానిక గిరిజనులుగా గుర్తించకపోవడం బాధాకర విషయం అన్నారు. గత మూడు తరాలుగా ఇక్కడ నివసిస్తూ , ఇక్కడే పోడు భూములు సాగు చేస్తూ ఉన్నామని అయినా పోడు భూముల పట్టాలకు అర్హత లేదనటం సరైన పద్ధతి కాదన్నారు. వెంటనే పోడు భూములకు పట్టాలు ప్రభుత్వ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23వ తేదీన ఐటీడీఏ కార్యాలయం ముట్టడి ఉంటుందని తెలియజేశారు. తమ హక్కుల సాధన కోసం అన్ని గ్రామాల నుండి ఉన్న వలస ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరై ఈ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు బొగ్గం శంకర్,



మడివి జోగయ్య, బాడిస నరసయ్య, నుపా వాసు, మొడియం రాజు, కణితి రాము, కురసం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనవాహిణి న్యూస్ బ్యూరో :- కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన పద్మశాలి కుల బాంధవులు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఏర్పాటులో తొలి , మలిదశ ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర వహించి చురుగ్గా పాల్గొన్న సందర్భంలో తన మంత్రి పదవిని తునప్రాయంగా వదిలేసిన మహా నేత ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షతో తన చివరి తుది శ్వాస వరకు పోరాటం చేసిన మహనీయు డు అదేవిధంగా తాను ఉంటున్న స్థలాన్ని కూడా ఉద్యమ సమయంలో దానం చేసిన గొప్ప సంఘసంస్కర్తగా ఆయన స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా అన్నారు.
ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు కుడుకాల రాజమౌళి, ప్రధాన కార్యదర్శి కేదారి , టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు గుల్లపల్లి ఆనంద్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల కనకయ్య , జిల్లా గౌరవ అధ్యక్షులు సామల రాజన్న , జిల్లా ప్రధాన కార్యదర్శి జి మల్లయ్య , నాయకులు గుల్లపల్లి నాగేశ్వరరావు , భోగ సత్యనారాయణ,యువత అధ్యక్షులు అశోక్ , సత్యన్నా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్



కామారెడ్డి సెప్టెంబర్ 21జనవాహిణి :- దోమకొండ మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సరికొండ లింగారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.పార్టీ బలోపేతానికి కృషి చేసిన గ్రామ అధ్యక్షులు సరికొండ లింగారెడ్డి మరణం పట్ల ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబానికి యాభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గురువారం రోజు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంద్ర మధుసూదన్ రావు మండల ముఖ్య నాయకులతో కలిసి అంబారిపేట గ్రామంలోని లింగారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్ అందజేసిన రూ,,50,000/- లను అందజేసి సంతాపం తెలియజేశారు.వారి వెంట జడ్పీటీసీ తీగల తిర్మల్ గౌడ్,పన్యాల నాగరాజురెడ్డి,అండెం శంకర్ రెడ్డి, కుంచాల శేఖర్,రావులపల్లి నర్సారెడ్డి,నల్లపు శ్రీనివాస్,కోడిప్యాక తిరుపతి గౌడ్,మెరుగు రమణారెడ్డి,కానుగంటి నాగరాజు,కడారి రమేష్, బొమ్మెర శ్రీనివాస్, చిట్యాల రాజిరెడ్డి,సలీం,జనార్దన్ రెడ్డి,మన్నె సాయిరెడ్డి,కూర నవీన్ తదితరులు ఉన్నారు.

# 23 నెలల ఏరియర్స్ చెక్కుల అందజేసిన జిఎంలు



పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- రామగుండం -3 %ఢ% అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు 11వ వేజి బోర్డుకు సంబంధించిన 23 నెలల బకాయి వేతనం (ఏరియర్స్) లో అత్యధికంగా ఏరియర్స్ పొందిన ఉద్యోగులు ఏ ఎల్ పి నుండి అప్పల లక్ష్మీనారాయణ, ఎన్. మల్లారెడ్డి, ఓసిపి -1 నుండి ఆర్. మనోహర వర్మ, బి. మహేందర్ రెడ్డి, ఓసిపి-2 నుండి ఏ. తిరుపతిరావు, జి. తిరుపతి లను గురు వారము జిఎం కార్యాలయము జరిగిన కార్యక్రమం లో జీ ఎం ఆర్జీ3 ఎన్. సుధాకర రావు, ఏపీ ఏ జీ ఎం కే .వెంకటేశ్వర్లు చెక్కులను అంద చేయడం జరిగినది.ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. శ్రీధర్ %ఙూూ% ఆదేశాల మేరకు 23 నెలల ఏరియర్స్ బకాయిలను ఒకే దఫా అందజేయడం జరుగుతుందని, డబ్బులను వృధా చేయకుండా చూసుకొని, జాగ్రత్తగా వాడుకోవాలని, అలాగే భవిష్యత్ తరాల వారికి మీరు ఆదర్శంగా ఉంటూ, పెరిగిన వేతనాలకు తగ్గట్టుగా విధి నిర్వహణలో పనిచేస్తూ, కంపెనీ నిర్దేశించిన లక్ష్యాలను సాధించుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అందరము కలిసికట్టుగా పనిచేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, అత్యధిక ఏరియర్స్ చెక్కులను అందుకున్న ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సీతారామం, ఎస్ ఓ టు జిఎంలు డి. బైద్య, జి. రఘుపతి, ఫైనాన్స్ ఏజీఎం పి. శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారులు కే. నాగేశ్వరరావు, కె. రాజేందర్, డీజీఎం ఐ ఈ డి కే .చంద్రశేఖర్, ఏరియా సర్వే అధికారి జైనుల్లా బాద్దీన్, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ శంకరయ్య, ఏఐటీయూసీ ప్రతినిధి ఎం. ఆర్. సి. రెడ్డి, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఐ ఎన్ టి యు సి ప్రతినిధి జి తిరుపతి, సి ఐ టి యు సి ప్రతినిధి వేణుగోపాల్, బిఎంఎస్ ప్రతినిధి వేణుగోపాల్ లతోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు వారి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 21 జనవాహిని ప్రతినిధి :- మహిళలు మహిళా చట్టాలను గురించిన అవగాహన కలిగి ఉండాలి వారి సమస్యల పరిష్కారానికి, తగిన న్యాయ సలహాల కోరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించండి.పి. రాము, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, వికారాబాద్ గురువారం అంపల్లి గ్రామం దారుర్ మండలం,వికారాబాద్ జిల్లా లో గ్రామస్తులకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, వికారాబాద్ మరియు జన సహాస్, %చీ+ూ%, సంయుక్త ఆధ్వర్యంలో వివిధ చట్టాలపై ఏర్పాటుచేసిన న్యాయ అవగాహనా సదస్సుకు ముఖ్య అతిధి గా హాజరై ప్రసంగించారు.భార్య, పిల్లలను పోషించే బాధ్యత భర్తదే అని, వారిని బాగోగులు చూడకపోతే, భర్త నుండి మైంటెనెన్సు పొందవచ్చునని సెక్షన్ 125 %జతీ.ా. జ%. చెబుతుందని తెలిపారు.విడాకులు పొందిన మహిళలు కూడా భరణం పొందవచ్చు అని తెలిపారు.ఇంటిలోని వారు, మహిళలు మరియు పిల్లలపై వేధింపులకు గురి చేస్తే, వారు భయపడవలసిన అవసరం లేదని వారి రక్షణ కొరకు గృహ హింస నిషేధ చట్టం ఏర్పాటు చేయటం జరిగిందని వివరించారు.

ప్రమాద భీమా చట్టం గురించి వివరిస్తూ, టు వీలర్ బండి, ఆటో, కారు వున్నవారు తప్పనిసరిగా వాటిని ఇన్సూరెన్స్ చేయించుకోవాలి అని, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని, వెహికల్ పేపర్స్ అన్ని అప్డేట్ గా వుంచుకోవాలి అని, ఎప్పుడు అయినా ప్రమాదం కానీ అయినప్పుడు ఇన్సూరెన్స్ వస్తుంది అని ఇన్సూరెన్స్ ఉంటే గాయాలు అయినా వ్యక్తికీ లేదా ప్రమాదంలో




మరణించిన వారికి ఇన్సూరెన్స్ కంపెనీ వారే కాంపిన్సేషన్ ఇస్తారు అని తెలిపారు.హెల్మెట్ తప్పక పెట్టుకోవాలని, లేనిచో ఫైన్ వేస్తారని తెలిపారు.క్రిమినల్ కేసులలో న్యాయవాదిని పెట్టుకోనే స్తోమత లేని వారికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఉచితంగా, అర్హులైన వారికి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాయ్యవాదిని ఏర్పాటు చేస్తారు అని తెలిపారు. అలాగే మైనర్ వివాహాలు చట్టరీత్యా నేరం అని, మైనర్లకి వివాహం చేస్తే చట్ట ప్రకారం శిక్షకు గురి అవుతారని, మైనర్ బాలికల రక్షణ కొరకు %ూాజుూా% చట్టం వచ్చింది అని తెలిపారు.అప్పు తీసుకొని ప్రామిస్సరీ నోట్ పై సంతకం చేసేట్టప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొని రూపాయలు ఎంత రాసారో చూసుకోని సంతకం చేయాలి అని అన్నారు.

అలాగే రైతులకు ఏవైనా న్యాయ సమస్యలు ఉంటే నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోయి ఉంటే వారికీ తగిన న్యాయ సలహా ఇచ్చి తగిన న్యాయం కోసం జిల్లా న్యాయ సేవా



అధికార సంస్థ ప్రయత్నం చేస్తుతుంది అని వారికీ కొరకు అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ లను ఏర్పాటు చేస్తోంది అని వివరించారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రసీదు తప్పనిసరిగా తీసుకుంటే తగిన న్యాయం చెయ్యటానికి వీలవుతుంది అని తెలిపారు. రాజు, న్యాయవాది సెక్షన్ 498-%ూ% గురించి, వరకట్న నిషేధ చట్టం, మనోవర్తి చట్టం, ఉచిత న్యాయ సహాయనికి ఏస్సీ %ు% ఎస్టీలు, మహిళలు, పిల్లలు, ఎవరి ఆదాయం 3 లక్షల రూపాయలు లోపు ఉంటుందో, జైలు లో వున్నా రిమాండ్ ఖైదీలు,వికలాంగులు అర్హులని అవగాహనా కల్పించారు.జన్ సహాస్, %చీ+ూ%, కార్యదర్శి ప్రకాష్ లేబర్ చట్టాలు, లేబర్ ఐడెంటిటీ కార్డు పొందే విధానం, ఈశ్రం కార్డు పొందే విధానం గురించి వివరించారు. ఈ న్యాయ అవగాహనా సదస్సు లో న్యాయవాది రాజు, జన సహాస్, %అస్త్రశీ% కార్యదర్శి ప్రకాష్, గ్రామ పెద్దలు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కు దీటుగా సర్కారు వైద్యం

**స్వరాష్ట్రంలోనే ఆరోగ్యానికి తోలి ప్రాధాన్యం**

**సీఎం కేసీఆర్ మార్గ నిర్దేశంలో విప్లమాత్మక మార్పులు**

**వంద పడకల ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన ప్రభుత్వ విప్ రేగా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- మణుగూరు మండలం లోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సందర్శించి వివిధ రకాల అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది, ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సర్కారు దావాఖానా సేవలు కార్పొరేట్ దీటుగా మెరుగైన అందుతున్నాయని అన్నారు.వైద్యరంగంలో తెలంగాణ అగ్రగామిగా ఉన్నదన్నారు, సీఎం కేసీఆర్ ఆరోగ్య తెలంగాణ కోసం ఆయన కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. సీఎం కేసీఆర్ పల్లె దావాఖానాలు కూడా ఏర్పాటుచేసి ప్రజల ముంగిట సురక్షిత వైద్య సదుపాయం కల్పించాలని తెలిపారు 24 గంటల పాటు మెరుగైన వైద్యంతో పాటు ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కల్పించారని పేర్కొన్నారు, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ముప్పై పడకల ఉన్న ఆస్పత్రిని 100 పడకల ఆసుపత్రులుగా అప్ గ్రేట్ చేయడంతో పాటు ఆధునితన వైద్య పరికరాలు సమకూర్చారన్నారు ఒకప్పుడు ఓపి 30 మంది ఉంటే నేడు 1200 మందికి పెరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వట్టం రాంబాబు, పూజారి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ ఎన్నికల దృష్ట్యా పోలీస్ అధికారులకు శిక్షణ...

**సమస్యాత్మక గ్రామాలు- రూట్ మ్యాప్ తయారీ పై శిక్షణ - వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి**

వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 21 జనవాహిని ప్రతినిధి :- రాబోయే శాసనసభ ఎన్నికల దృష్ట్యా పోలీస్ అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ .కోటి రెడ్డి, ప్రకటనలో తెలియజేశారు.

1) శాసనసభ ఎన్నికల దృష్ట్యా పోలీస్ అధికారులకు శిక్షణ కార్యక్రమంఈ రోజు జిల్లా ఎస్పి కోటి రెడ్డి ఏర్పాటు చేశారు జిల్లా లోని పోలీస్ అధికారులతో రాబోయే శాసనసభ ఎన్నికల దృష్ట్యా శిక్షణ కార్యక్రమం మరియు సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పి ముందుగా రాబోయే ఎలెక్షన్ గురించి జిల్లా పోలీస్ అధికారులు తీసుకోవాల్సిన జాగ్రతలు, సమస్యాత్మక గ్రామాలలో చేయాల్సిన విధులు,రూట్ అధికారులు చేయాల్సిన విధులు, వర్ణబులిటీ మ్యాపింగ్, పోలీస్ స్టేషన్, పోలింగ్ బూత్ మొదలగు విషయాల పట్ల శిక్షణ ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో జిల్లా ఎస్పి మాట్లాడుతూ త్వరలో అసంబ్లీ ఎన్నికలు రాబోతుండటంతో జిల్లా లోని ప్రతి ఒక్క పోలీస్ అధికారి అప్రమత్తంగా ఉండాలని, తమ తమ పోలీస్ స్టేషన్ ల యొక్క శాంతి భద్రతలకు సంబందించిన పరిస్థితిలపైనా ప్రత్యేక అవగాహన ఉండాలని, తమ తమ పోలీస్ స్టేషన్ లలో సమస్యాత్మక గ్రామాలు, పట్టణాల పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రౌడీ షీటర్స్, పాత నేరస్తులపైనా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అవసరం అనుకున్నచో రెవెన్యూ అధికారుల ముందు బండోవర్ చేయాలని, తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలలో ఉన్నటువండి పోలింగ్ స్టేషన్స్ , పోలింగ్ లోకషన్స్, ఎన్ని రూట్స్ ఉన్నాయి, సమస్యాత్మక గ్రామాలు మొదలగు వాటి ఒక్క సమాచారం ప్రతి ఒక్కరూ తెల్సుకోని ఉండాలని ఎస్పి తెలిపినారు. తర్వాత గత




ఎన్నికలలో అయిన కేసుల ఒక్క వివరాలను, అలజడులను గురించి పోలీస్ స్టేషన్ ల వారీగా అధికారులతో ఎస్పి చర్చించడంజరిగింది. అకస్మాత్తుగా ఏదైనా సమస్య ఎదురైతే ఏ విధం అయినాచర్యలు తీసుకోవాలని, ఎలెక్షన్ సమయం లో పోలీస్ అధికారులు తీసుకోవాల్సిన జాగ్రతలు, భాద్యతల గురించి జిల్లా ఎస్పి పోలీస్ అధికారులకు శిక్షణ ఇవ్వడంజరిగింది.

2)పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం అనంతరం జిల్లా ఎస్పిపోలీస్ అధికారులతో జిల్లా లో ఇప్పటి వరకు నమోదు అయిన కేసులు పెండింగ్ కేసుల పైన సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పి మాట్లాడుతూ నమోదు అయిన మరియు పాత కేసుల యొక్క వివరాలు అడిగి తెల్సుకోవడం జరిగింది. ఎలాంటి ఫైల్ లు పెండింగ్ లో ఉంచవద్దు, ఎప్పటికప్పుడే అప్డేట్ చేసుకోవాలని అదేవిధంగా ఆన్లైన్ నందు కూడా ఎలాంటి ఫైల్స్ పెండింగ్ లో పెట్టవద్దు అని పెండింగ్ లో ఉన్నటువంటి పాత ఫైల్స్ వెంటనే పూర్తి చేయాలని ఎస్పీ తెలిపినారు.



3)బదిలీపైన వెళ్ళిన పోలీస్ అధికారికి సన్మాన కార్యక్రమం అనంతరం జిల్లా ఎస్పి జిల్లా లో వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మరియు డిఎస్బి ఇన్స్పెక్టర్ మరియు ఐటిమ కోర్ టీమ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి హైదరాబాద్ కమిషనరేట్ కు భాదిలిపైన వెళ్ళిన శ్రీనివాస్ రావు ఇన్స్పెక్టర్ ని సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పి మాట్లాడుతూ ఉద్యోగస్తులకు బదిలీలు సర్వసాదరణం ఎక్కడికి వెళ్ళిన ప్రజల సేవే లక్ష్యం గా పని చేసి గుర్తింపు తెచ్చుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండి ప్రజలకు మరింత సేవ చేసి మంచి పేరు తెచ్చుకొని జిల్లా ఎస్పితెలిపినారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పి శ్రీనివాస్ రావు డిటిసి అదనపు ఎస్పి మురళీధర్ , వికారాబాద్ సబ్ డివిజన్ డిఎస్పి నర్సింహులు , పరిగి డిఎస్పి కరుణా సాగర్ రెడ్డి , తాండూర్ డిఎస్పి శేఖర్ గౌడ్ జిల్లా లోని సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఇన్స్పెక్టర్ లు , ఎస్హెచ్ఓ లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ లో చేరిన 150 కుటుంబాలు

**వివిధ పార్టీల నుండి 150 కుటుంబాలు**

**కాంగ్రెస్ పార్టీలో చేరిక కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పాయం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనావాహిని ప్రతినిధి :- మణుగూరు టౌన్ %ూఖ%.1.సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టబోయే వరంగల్ రైతు డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్స్, 6గ్యారెంటీ

కార్డ్స్ కి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన 150 కుటుంబాలు కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు 11వ వేజ్ బోర్డు

**ఎరియర్స్ 1450 కోట్లు విడుదల చేసిన డైరెక్టర్(పర్సనల్, ఫైనాన్స్) ఎన్.బలరామ్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- ఛైర్మన్ ఆదేశంపై కార్మికుల బ్యాంక్ ఖాతాల్లో గురువారం మధ్యాహ్నం జమ చేసిన యాజమాన్యం త్వరలో దసరా, దీపావళి బోనస్ల చెల్లింపునకు సింగరేణి సంసిద్ధం : డైరెక్టర్ (పర్సనల్, ఫైనాన్స్) ఎన్.బల రామ్ ప్రస్తుత 39413 మంది ఉద్యోగులకు 1450 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసిన సింగరేణి సగటున ఒక్కో కార్మికుడికి మూడు లక్షల డెబ్బై వేల రూపాయల ఎరియర్స్ సింగరేణి భవన్ నుంచి మధ్యాహ్నం 12 గంటలకు ఆన్లైన్ ద్వారా ఎరియర్స్ విడుదల చేసిన డైరెక్టర్ (పర్సనల్, ఫైనాన్స్) ఎన్.బలరామ్, జీఎం (కో ఆర్డినేషన్)ఎం.సురేష్ ఎరియర్స్ చెల్లింపుపై సింగరేణి సీ అండ్ ఎండీ ఎన్.శ్రీధర్ మరియు డైరెక్టర్ ఎన్.బలరామ్ కు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగులు.

# కలెక్టరేట్లో గణనాధునికి పూజలు...

**కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ అధికారులు**

వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 21 జనవాహిని ప్రతినిధి :- గణేష్ ఉత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టరేట్ లోని కార్యాలయ ఆవరణలో ప్రతిష్టాపించిన విఘ్నేశ్వరుడికి ఈరోజు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి , అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ అమిత్ నారాయణ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాలుగు రోజులుగా వివిధ శాఖల అధికారులు సిబ్బంది పూజలు నిర్వహించడంతో పాటు కలెక్టరేట్ ఆవరణలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఐదు రోజులుగా పూజలు అందుకున్న గణనాథుని (శుక్రవారం) నేడు కలెక్టరేట్ ఆవరణలోని కుంటలో నిమజ్జన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. నిమజ్జనోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని సిబ్బందికి వివిధ ఆట పోటీలను నిర్వహిస్తున్నట్లు గణేష్ ఉత్సవాల సమన్వయకర్త, డిటిడబ్ల్యూఓ



కోటాజి తెలిపారు.పూజా కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, డిపిఓ తరుణ్ కుమార్, డివైఎస్ఓ హనుమంతరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంబాబు, పంచాయతి



రాజ్ ఇఇ శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో అమరేందర్ కృష్ణ తో పాటు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 10వ రోజు గడపగడపకు కాంగ్రెస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- మణుగూరులోని 10వ రోజు గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలో భాగంగా హైదరాబాద్, వరంగల్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్స్, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ కార్డ్స్ గురించి ప్రజలకు వివరిస్తున్న క్రమంలో శ్రీ రాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- గుండాల మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు విస్తృతంగా పర్యటించి పలు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించారు.శెట్టిపల్లి గ్రామం నుండి కుంజ వారి గుంపు వరకు సుమారు 1 కోటి 5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం.గుండాల మండలంలోని ఆర్%డ%బి రోడ్డు నుండి కన్నాయిగూడెం వరకు సుమారు 45 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రహరీ గోడ నిర్మాణం మరియు పలు అభివృద్ధి పనుల కోసం సుమారు 10 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.జగ్య తండ గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాల నందు మను ఊరు మనబడి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సుమారు 32 లక్షల రూపాయల ప్రారంభోత్సవం చేయడం.

కాచనపల్లి గ్రామంలోని ఆర్%డ%బి రోడ్డు నుండి ఏజిహెచ్ఎస్ కాచనపల్లి వరకు సుమారు 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది, అదేవిధంగా సుమారు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభోత్సవం చేయడం జరిగింది.శంభుని గూడెం గ్రామంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గాన్ అన్ని రంగాల్లో దిన దిన అభివృద్ధి చెందాలని ప్రజలందరు సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగింది.

### పలు కుటుంబాలను పరామర్శ

శెట్టిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నారం రెడ్డి రవీందర్ రెడ్డి పెద్దమ్మ సూర్యా దేవి ఇటీవల కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో వారి నివాసానికి వెళ్లి బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించారు.మండల కేంద్రానికి చెందిన ఈసం గోపయ్య 60 సంవత్సరాలు ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి నివాసానికి వెళ్లి మృతుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. జర్నలిస్టు తడివి శెట్టి నాగరాజు తల్లి రాజ్యలక్ష్మి ఇటీవల కొన్ని రోజుల



క్రితం అనారోగ్యంతో మరణించడంతో వారి దశదినకర్మలకు హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.మామ కన్ను గ్రామానికి చెందిన ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్తి లింగయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

కాచనపల్లి గ్రామ పంచాయతీకి చెందిన అరెం శేఖర్ భద్రయ్యలు అనారోగ్యాలతో బాధపడుతూ ఉండడంతో విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రేగా కాంతారావు నియోజవర్గంలోని అన్ని మండల సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు, గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, ప్రజలు అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నారని అన్నారు.ఇంటి స్థలం ఉన్న వారికి ఇండ్లు నిర్మించుకోవడానికి త్వరలోనే ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. పంటల సాగుకు ప్రభుత్వం రైతుబంధు ద్వారా రైతులకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.కరోనా కష్టకాలంలో కూడా ప్రజలకు సంక్షేమ పథకాలను ఆపకుండా అన్ని పథకాలను అందించిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. తెలంగాణ లక్ష్యంగా కేసీఆర్ కృషి చేస్తున్నారు అన్నారు, దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయని అన్నారు.సీఎం కేసీఆర్ పాలనలో కని విని ఎరుగని రీతిలో పట్టణాలు గ్రామాల అభివృద్ధి చెందాయని దేశం అబ్బురపడేలా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి జరుగుతున్నది అన్నారు.సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి కేసీఆర్ వెనుకంజ వేయడం లేదని అన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతోపాటు నిర్దేశించిన గడువులోపు పూర్తి చేసి







అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

# ఈనెల 25న చలో ఐటీడీఏ

- వలస ఆదివాసీలకు కుల సర్టిఫికెట్లు, పోడు పట్టాలు ఇవ్వాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్
- ఈనెల 25న జరుగు చలో ఐటీడీఏ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిని ప్రతినిధి :- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.వలస ఆదివాసీలకు కుల సర్టిఫికెట్లు, పోడుపట్టాలు ఇవ్వాలని, వలస ఆదివాసి గ్రామాలకు విద్యా, వైద్యం, మంచినీరు, విద్యుత్తు, రహదారులు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న జరుగు చలో ఐటిడిఏ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి వలస ఆదివాసీలను కోరారు.గురువారం మణుగూరు మండలం లోని వలస ఆదివాసీ గ్రామాల్లో సమావేశాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోకాలంగా స్థానిక ఆదివాసీలతో కలిసిమెలిసి అటవీ భూములు సాగు చేసుకుని అడవులు ఆధారంగా జీవిస్తున్న వలస ఆదివాసీలను కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం వలస ఆదివాసులు మన వారు కాదు పట్టాలు ఇవ్వము అనడం సరైంది కాదన్నారు. అలాగే ఇతర కులాల పేదలకు కూడా ఇవ్వకపోవడం సరైంది కాదన్నారు. స్థానిక ఆదివాసీలకు మాత్రమే పట్టాలు ఇస్తామని చెప్పి వారికి కూడా దరఖాస్తులో కోరినంతగా పట్టాలు ఇవ్వకుండా వారికి ఇష్టం వచ్చినట్లు కొద్ది విస్తీర్ణానికి మాత్రమే పెట్టాలిచ్చి కెసిఆర్ ప్రభుత్వం చేతులు దులుపుకున్నది అన్నారు. వలస ఆదివాసీలు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా, చత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు అడవులలోని 250 గ్రామాలలో సుమారు 60 వేల మంది నివాసాలు ఏర్పాటు చేసుకొని పోడుసాగు, అటవీత్వత్తుల సేకరణ పై ఆధారపడుతూ వ్యవసాయ కూలి పనులు చేస్తూ అత్యంత దుర్భరంగా జీవిస్తున్నారు అన్నారు. వీరికి రాష్ట్రాలహద్దులు, రిజర్వ్ అడవులు, సాధారణ అడవుల గురించి తెలియదన్నారు. వారికి తెలిసిందల్లా అడవులలో బ్రతకడమే అన్నారు. భారతీయ పౌరులు భారత భూభాగంలో ఎక్కడైనా జీవించే హక్కును రాజ్యాంగంలోని 21వ ఆర్టికల్ కల్పించిందన్నారు. గుత్త పెట్టుబడిదారులకు సేవ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వలస ఆదివాసీల ఎడల వివక్ష చూపుతున్నాయన్నారు. ఇది అన్యాయం అన్నారు. వివక్షను విడనాడి వలస ఆదివాసీలందరికీ కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఇచ్చి వారి విద్యా, ఉద్యోగ అవకాశాలకు తోడ్పడాలని, వారి సాగు భూములకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వాలని, వలస ఆదివాసి గ్రామాల్లో విద్యా, వైద్యం, మంచినీరు, రహదారులు, కరెంటు తదితర మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని, అందుకు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధన కోసం ఈ నెల 25న జరుగు చలో ఐటీడీఏ భద్రాచలం కార్యక్రమంలో వలస ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# వర్షంలో హెూరెత్తిన జర్నలిస్టుల నిరసన ర్యాలీ

- అల్లాదుర్గం హైవేపై రాస్తారోకో ధర్నా
-దాడి చేసిన ఎంపీపీ అనిల్ రెడ్డిని అరెస్టు చేయాలని డిమాండ్



జనవాహిని న్యూస్ తెలుగు దినపత్రిక అల్లాదుర్గం :- మెదక్ జిల్లా అల్లాదుర్గం సాక్షి విలేకరి వీరేందర్ పై దాడి చేసిన ఎంపీపీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుల నిరసన ర్యాలీ వర్షంలో హెూరెత్తింది. గురువారం ఉదయం అల్లాదుర్గం ఐబి నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు బారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లాదుర్గం హైవేపై పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ సతీష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయూ డబ్ల్యూజే–ఐజేయు జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి మాట్లాడుతూ...అల్లాదుర్గం సాక్షి రిపోర్టర్ వీరేందర్ పై దాడిని తీవ్రంగా ఖండించారు. ఎంపీపీ అనీల్ రెడ్డిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.జర్నలిస్ట్ గా పనిచేసిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో జర్నలిస్టుపై దాడిని ఖండించక పోవడం సిగ్గు చేటన్నారు. ఎంపీపీ అధ్యక్ష పదవిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు వీరేందర్ పై అక్రమంగా బనాయించిన కేసు వెనక్కి తీసుకోవాలన్నారు. అవసరమైతే ఉద్యమాన్ని జిల్లా, రాష్ట్ర స్థాయిలో తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీజి శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ... ఎంపిపి పై హత్యానేరం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ అధిష్టానం స్పందించాలని కోరారు. దాడుల వ్యతిరేక కమిటీ రాష్ట్ర కమిటి సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉద్యమాలకు టియూడబ్ల్యూజే నాయకత్వం ఎప్పుడు ముందుంటుందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ ఎంపీపీ అనిల్ రెడ్డి క్షమాపణ చెప్పకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఐజెయూ నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ స్పందించాలని డిమాండ్ చేశారు. రిపోర్టర్ వీరేందర్ పై పెట్టిన కేసును వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, ఐజెయు సభ్యులు బుక్క అశోక్, కోశాధికారి దేవరాజ్, అందోల్ తాలూక అధ్యక్షులు భూమయ్య, రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లేశం, రేగోడ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శంకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ రాజ్, జిల్లా కార్యదర్శి ఆనంద్ కుమార్, నగేష్, రవి, లక్ష్మినారాయణ, సాక్షి జిల్లా ప్రతినిధి నీలం, బిక్షపతి, వందకు పైగా జర్నలిస్టులు తరలివచ్చారు.హెూరెత్తిన నినాదాలుఅల్లాదుర్గం ఐబీ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. హైవే పై రాస్తారోకోతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. హెూరు వర్షంలోను జర్నలిస్టుల కదలకుండా రాస్తారోకో చేశారు. రేగోడ్, పెద్ద శంకరంపేట్, టేక్మాల్, జోగిపేట, కౌడిపల్లి, రామాయంపేట తదితర మండలాల నుండి జర్నలిస్టులు తరలివచ్చారు.

# 40 సంవత్సరాలుగా ఘనంగా భక్తుల పూజలు అందుకుంటున్న శెట్టి కాంపౌండ్ (పాత తాండూరు) గణనాథుడు.

ప్రతి ఏటా వైవిధ్యంమైన అలంకరణతో శోభాయాత్ర.భక్తి ప్రపత్తులతో పెద్దలు, యువకుల పూజలు.భక్తులను ఆకర్షిస్తున్న 16 కిలోల డ్రైఫ్రూట్ లడ్డు.



తాండూర్ జనవాహిని ప్రతినిధి :- పాత తాండూరు శెట్టి కాంపౌండ్ గణనాధుని పూజలు గత 40 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా పూజలు అందుకుంటున్న గణనాథుడు, పెద్దలు, యువత ఆధ్వర్యంలో ఘనంగా భక్తి శ్రద్ధలతో పూజలు, ప్రతి సంవత్సరం భక్తులను ఆకర్షిస్తున్న లడ్డు,వైవిధ్యమైన బాణసంచా, అలంకరణతో శోభాయాత్ర, ఈ సారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 16కిలోల డ్రైఫ్రూట్ లడ్డు.

# అలర్ట్ మెసేజ్ వచ్చిందా.. అయితే భయపడాల్సిన అవసరం లేదు

హైదరాబాద్,సెప్టెంబర్21 స్మార్ట్ ఫోన్లలో ఎమర్జెన్సీ అలర్ట్ వినియోగదారులను మరోసారి గందరగోళానికి గురి చేసింది. గతంలో మాదిరిగానే దేశవ్యాప్తంగా ఇవాళ చాలా మంది మొబైల్ యూజర్లకు ఓ ఎమర్జెన్సీ అలర్ట్ సందేశం వచ్చింది. 'తీవ్ర పరిస్థితి' అన్న అర్థంతో ఆ ఫ్లాష్ మెసేజ్ ఉంది. ఈ మెసేజ్‌తోపాటు పెద్దగా బీప్ సౌండ్ కూడా రావడంతో అంతా ఒక్కసారిగా కంగారుపడ్డారు. ఈ మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చిందో..? ఎందుకు వచ్చిందో..? ఎవరు పంపారో..? తెలియక అంతా గందరగోళానికి గురయ్యాయి. అయితే, ఈ మెసేజస్‌తో భయపడాల్సిన పని లేదు. ఎందుకంటే అది కేంద్ర ప్రభుత్వమే (ఉనీలవతీనిజీఎవనిబి ాట ఎనిటతిజీ) పంపిందట. ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్ టెస్టింగ్‌లో భాగంగా ఈ మెసేజ్ వచ్చినట్లు తెలిసింది. రాబోయే ప్రకృతి విపత్తులను ముందే పసిగట్టి ప్రజలను అప్రమత్తం చేసేందుకు భారత ప్రభుత్వం మొబైల్ ఫోన్లలో కొత్త ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్‌ను పరీక్షిస్తోంది. ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాల్లో చాలా మంది యూజర్లపై సిస్టమ్ పనితీరును టెస్ట్ చేయడం మొదలు పెట్టింది. ఇందులో భాగంగానే యూజర్లకు సెక్యూరిటీ మెసేజ్ అలర్ట్ పంపుతోంది. విపత్తుల గురించి ప్రజలను హెచ్చరించేందుకు యూఎస్, యూకే, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలు ఇప్పటికే ఇలాంటి వ్యవస్థను అమల్లోకి తెచ్చాయి. ఇప్పుడు భారత్ కూడా అలాంటి వ్యవస్థనే అమల్లోకి తెచ్చేప్రయత్నం చేస్తోంది. భూకంపాలు, ఆకస్మిక వరదలు, భారీ వర్షాలు, సునామీలు, ఇతర విపత్తులేమైనా వచ్చినప్పుడు ప్రజలను తక్షణమే అలర్ట్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇలాంటి ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తోంది. ఇందులో భాగంగానే భారత ప్రభుత్వానికి చెందిన టెలికమ్యూనికేషణ్ విభాగంలోని సెల్ బ్రాడ్‌కాస్టింగ్ మొబైల్ యూజర్లకు టెస్ట్ మెసేజెస్ పంపుతోంది. 'ఇది భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ విభాగం ద్వారా పంపబడిన నమూనా పరీక్ష సందేశం. దయచేసి ఈ సందేశాన్ని విస్మరించండి. ఎందుకంటే మీ వైపు నుంచి ఎటువంటి చర్య అవసరం లేదు' అంటూ ఎమర్జెన్సీ అలర్ట్ ద్వారా సందేశం పంపుతోంది.

# హైదరాబాద్ రజినీలకు అర్థమైంది..

### కానీ గజినీలకు అర్థం కాలేదు : మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,సెప్టెంబర్21 గోదావరి, కృష్ణా జలాలను తీసుకొచ్చి హైదరాబాద్‌లో తాగునీటి కొరతను సీఎం కేసీఆర్ తీర్చారని మంత్రి హరీశ్‌రావు చేశారు. 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఈ పని చేయలేకపోయాయని అన్నారు. పేదలందరికీ ఉచితంగా మంచినీటిని బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధిలోని కొల్లూరులో రెండో విడత డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీని మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇండ్లు కట్టడం అంటే అప్పుల్లో కూరుకుపోవడమే అన్నట్లుగా ఉండేదన్నారు. కొల్లూరు టౌన్‌షిప్‌లో విద్య, వైద్యం, రవాణా సదుపాయం కల్పిస్తామని మంత్రి హరీశ్‌రావు హామీ ఇచ్చారు.

హైదరాబాద్ అభివృద్ధి గురించి రజినీకాంత్‌కు అర్థమైంది కానీ.. మన దగ్గర ఉన్న గజినీలకు అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలే ప్రచారం చేయాలని అన్నారు. హైదరాబాద్‌లో లక్షమందికి డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి పేదవాడికి పక్కా ఇండ్లు ఇస్తామని.. పేదలు ఆత్మగౌరవంతో ఉండేలా చేస్తామని భరోసానిచ్చారు. ఎన్నికలు వస్తున్నాయంటే హామీలు, నినాదాలు చేస్తూ మీ దగ్గరికి వస్తుంటారని అన్నారు. దొంగ డిక్లరేషన్ చేస్తూ.. ఓట్ల కోసం వస్తున్నారన్నారు. ఎన్ని డిక్లరేషన్‌లు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీకే ఓట్లు వేస్తామని సెల్ఫ్ డిక్లరేషన్ చేసుకున్నారని స్పష్టం చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఏపీ అక్రమంగా వేసిన కేసు కొట్టుడు పోయాయని అన్నారు

# కెనడా లో మరో ఖలిస్థాని ఉగ్రవాది దారుణ హత్య

న్యూఢిల్లీ,సెప్టెంబర్21 ఐనడా లో మరో ఖలిస్థాని ఉగ్రవాది దారుణ హత్యకు గురయ్యాడు. ఖలిస్థాన్ ఉగ్రవాది అర్షదీప్ సింగ్ అలియాస్ అర్ష దాలా అనుచరుడైన సుఖ్దూల్ సింగ్ కెనడాలోని విన్నిపెగ్ పట్టణంలో హత్యకు గురయ్యాడు. బుధవారం రాత్రి రెండు గ్రూపుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణల్లో అతడు మరణించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.ఏ–కేటగిరీ గ్యాంగ్ స్టర్ అయిన సుఖ్దూల్ సింగ్ పంజాబ్‌లోని మోగా జిల్లాకు చెందిన వ్యక్తి. 2017లో నకిలీ పత్రాలపై భారత్ నుంచి కెనడా పారిపోయాడు. అప్పటి నుంచి కెనడాలోనే ఉంటూ ఖలిస్థాన్ అనుకూల కార్యకలాపాలకు పాల్పుడుతున్నాడు. అతను టెర్రరిస్ట్ అర్ష్‌దీప్ దల్లాకు అత్యంత సన్నిహితుడు. అదేవదిధంగా మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్‌తో అతడికి సంబంధాలు ఉన్నట్లు ఎన్ఐఏ తేల్చింది. కెనడాలో ఖలిస్థాన్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు కలిగి ఉన్న 43 మంది గ్యాంగ్‌స్టర్లలో ఒకడని పేర్కొంది. ఈ ఏడాది జూన్ లో ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు గురైన విషయం తెలిసిందే. దుండగులు నిజ్జర్‌ను అతిదారుణంగా కాల్చి చంపారు. అయితే, అతడి హత్య వెనుక భారత్ ప్రమేయం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించారు. ఇది రెండు దేశాల మధ్య దౌత్య యుద్ధానికి దారితీసింది. ఇదే సమయంలో మరో ఖలిస్థాన్ అనుకూల ఉగ్రవాది హత్యకు గురికావడం ఇప్పుడు సంచలన రేకిస్తోంది.




## కియా సెల్టోస్, కారెన్స్ ధరల పెంపు.. అక్టోబర్ 1 నుంచి కొత్త ధరలు

దిల్లీ: ప్రముఖ వాహన తయారీ సంస్థ కియా ఇండియా కొన్ని కార్ల మోడళ్ల ధరలను పెంచనుంది. కొత్త ధరలు అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. సెల్టోస్ కారెన్స్ ధరలను రెండు శాతం మేర పెంచుతున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఎంట్రీ-లెవెల్ మోడల్ అయిన సోనెట్ ధరను మాత్రం సవరించలేదు. కియా ఇండియా చివరిసారి ఈ ఏడాది ఏప్రిల్‌లో ధరలను పెంచింది. కొత్త కర్బన ఉద్గారాలకు అనుగుణంగా కార్లను అప్‌గ్రేడ్ చేసిన నేపథ్యంలో అప్పుడు ధరలను సవరించింది. ముడి సరకుల ధరలు పెరగడంతో పాటు కొత్త సెల్టోస్‌లో అదనపు ఫీచర్ల కారణంగానే తాజాగా ధరలను పెంచాల్సి వస్తోందని కియా ఇండియా సేల్స్,



మార్కెటింగ్ విభాగాధిపతి హర్దీప్ ఎస్ బ్రార్ తెలిపారు.

# ఆనంద్ మహీంద్రా నిర్ణయంతో కెనడాకు పెద్ద దెబ్బ.. కారణం ఏంటంటే

ఇప్పుడు భారత్, కెనడా మధ్య కొత్త తరహా యుద్ధం మొదలైంది. ఇందులో ఆనంద్ మహీంద్రా కూడా తనదైన శైలిలో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మహీంద్రా అండ్ మహీంద్రా కారణంగా కెనడాకు పెద్ద దెబ్బ తగిలినట్లు తెలుస్తోంది.

అలాగే గురువారం తన కంపెనీ కార్యకలాపాలను నిలిపి వేసేందుకు మహీంద్రా నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సమాచారం ఇస్తూ, మహీంద్రా అండ్ మహీంద్రా తన కెనడా ఆధారిత కంపెనీ రేసన్ ఏరోస్పేస్ కార్పొరేషన్ కార్యకలాపాలను మూసివేసినట్లు తెలిపింది. మహీంద్రా అండ్ మహీంద్రా సంస్థలో 11.18 శాతం వాటాను కలిగి ఉంది. ఇది కార్యకలాపాలను స్వచ్ఛందంగా మూసివేయడానికి దరఖాస్తు చేసింది. ఈ నిర్ణయం తర్వాత మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లలో భారీ పతనం చోటు చేసుకుంది. మహీంద్రా %డ% మహీంద్రా తన ప్రకటనలో ఏమి చెప్పిందో కూడా తెలుసుకుందాం.




### మహీంద్రా అండ్ మహీంద్రా ప్రకటన

మహీంద్రా అండ్ మహీంద్రా స్టాక్ మార్కెట్‌కు ఇచ్చిన సమాచారంలో, సెప్టెంబర్ 20, 2023న కార్యకలాపాలను మూసివేయడానికి అవసరమైన పత్రాలను కార్పొరేషన్ కెనడా నుంచి అనుమతి కోసం రెసన్ స్వీకరించిందని తెలుస్తోంది. అలాగే దాని సమాచారం కంపెనీకి తెలియజేసింది. దీంతో రేసన్ తన కార్యకలాపాలను నిలిపివేసినట్లు కంపెనీ తెలిపింది. ఆమె 20 సెప్టెంబర్ 2023 నుండి కంపెనీకి అసోసియేట్ కాదు.

### కంపెనీ షేర్లలో భారీ పతనం

ఈ వార్తల తర్వాత మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లలో భారీ పతనం జరిగింది. మార్కెట్ ముగియడానికి 10 నిమిషాల ముందు మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు 3 శాతం క్షీణతతో రూ.1584 వద్ద ట్రేడవుతున్నాయి. అయితే ట్రేడింగ్ సమయంలో కంపెనీ షేర్లు మూడున్నర శాతం పతనమై రూ.1575.75 దిగువ స్థాయికి చేరాయి. కాగా ఒక రోజు ముందు కంపెనీ షేర్లు రూ.1634.05 వద్ద ముగిశాయి.

### మహీంద్రా అండ్ మహీంద్రాకు భారీ నష్టం

మరోవైపు కంపెనీ షేర్ల పతనం కారణంగా కంపెనీ వాల్యుయేషన్‌లో రూ.7200 కోట్లకు పైగా క్షీణత నమోదైంది. దీంతో మహీంద్రాకు భారీ నష్టమే వాటిల్లిందని చెప్పాలి. డేటా వివరాల ప్రకారం, ఒక రోజు క్రితం కంపెనీ షేరు రూ.1634.05 గా ఉంది. అలాగే కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.2,03,025.78 కోట్లుగా ఉంది. కాగా, ఈరోజు కంపెనీ షేర్లు రోజు కనిష్ట స్థాయి రూ.1575.75 కి చేరినప్పుడు కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.1,95,782.18 కోట్లకు చేరింది. అటువంటి పరిస్థితిలో కంపెనీ వాల్యుయేషన్ రూ.7,243.6 కోట్ల నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి ఎదురైంది.

# పండుగ సీజన్ కోసం 2.5 లక్షల ఉద్యోగాలు..

### అట్లుంటది అమెజాన్‌తోని!

ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ( పండుగ సీజన్ కోసం యూఎస్‌లో భారీగా ఉద్యోగులను నియమించుకోనుంది. కస్టమర్లకు ఉత్పత్తులు కొనుగోలు చేసిన మరుసటి రోజే డెలివరీని అందించే లక్ష్యంతో అమెజాన్ హాలిడే షాపింగ్ సీజన్ కోసం 2,50,000 యూఎస్ వర్కర్లను నియమించుకునే ప్రణాళికలను ప్రకటించింది. ఇది గత రెండేళ్లలో నియమించుకున్న ఉద్యోగుల సంఖ్య కంటే 67 శాతం ఎక్కువ. హాలిడే సీజన్ కోసం అమెజాన్ దూకుడుగా వెళ్తుంటే మరోవైపు యూఎస్‌లోని ఇతర రిటైలర్‌ల ప్రణాళికలు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. 2023 సంవత్సరంలో అమ్మకాలు తగ్గుముఖం పడతాయన్న అంచనాల నేపథ్యంలో తమ స్టోర్లు, వేర్‌హౌస్‌లలో నియామకాలను తగ్గించినట్లు రాయిటర్స్ కథనం పేర్కొంది. పెరిగిన ధరల నేపథ్యంలో ఈ సంవత్సరం హాలిడే అమ్మకాలు గత సంవత్సరం కంటే సగానికి చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు.

అమెరికన్ రిటైల్ సంస్థ 'టార్గెట్' అంచనా ప్రకారం, అమెజాన్ హాలిడే షాపింగ్ సీజన్ కోసం 1,00,000 మంది ఉద్యోగులను నియమించుకుంటోంది. టార్గెట్ సంస్థ కూడా అక్టోబర్‌లో కస్టమర్ల?కు డిస్కౌంట్‌లను అందించాలని ప్లాన్ చేస్తోంది. కాగా మరో యూఎస్ రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ ఇంకా హాలిడే




హైరింగ్ ప్లాన్‌లను ప్రకటించలేదు. 2022లో ఈ కంపెనీ 40,000 మంది సీజనల్ వర్కర్లను నియమించుకున్నట్లు రాయిటర్స్ నివేదించింది.

సేమ్ డే డెలివరీల దిశగా అమెజాన్ ఇప్పటికే యునైటెడ్ స్టేట్స్‌లో 50 కొత్త ఫిల్‌ఫుల్‌మెంట్ సెంటర్‌లు, డెలివరీ స్టేషన్‌లు ఏర్పాటు చేసింది. అక్టోబర్ 10-11 తేదీల్లో 'ఫాల్ ప్రైమ్' ఈవెంట్‌కు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో అమెజాన్ నుంచి భారీ నియా



# బొప్పాయి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

### తెలిస్తే.. తినకుండా అస్సలు ఉండలేరు?

బొప్పాయి వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఈ మధ్యకాలంలో బొప్పాయి మనకు ఏడాది పొడవున్న లభిస్తోంది. బొప్పాయిలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. భోజనం తర్వాత బొప్పాయి తింటే ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. పొట్ట, పేగుల్లో విషపదార్థాల్ని తొలగిస్తుంది. అంతేకాకుండా ఇంకా ఎన్నో రకాల ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది. బొప్పాయిలోని ఫ్లేవనాయిడ్స్, పొటాషియం, మినరల్స్, కాపర్, మెగ్నిషియం, ఫైబర్ వంటి పోషకాలు మనకు ఎంతో మేలు చేస్తాయి. డెంగీ ఫీవర్‌తో బాధపడేవారికి ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గిపోతుంది. అలాంటి వారు తప్పనిసరిగా బొప్పాయి తినాలి. ఫలితంగా ప్లేట్ లెట్స్ మళ్లీ వేగంగా పెరుగుతాయి. బొప్పాయి ఆకుల రసం తాగినా చక్కటి ఫలితం ఉంటుంది. బొప్పాయిలో క్యాలరీలు తక్కువే. అందువల్ల ఎక్కువగా తిన్నా కూడా బరువు పెరిగే అవకాశం ఉండదు. ఇది చెడు కొవ్వును తరిమేస్తుంది. గుండెకు రక్తం చక్కగా సరఫరా అయ్యేలా చేస్తుంది. అలాగే మూత్ర పిండాల్లో రాళ్లు ఉండేవారికి బొప్పాయి సరైన మందు. దీనిని తరచుగా తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లో ఏర్పడే రాళ్లను అరికట్టవచ్చు. అలసట, నీరసం వంటి అనారోగ్య సమస్యల్ని బొప్పాయి తొలగిస్తుంది. ఎర్ర రక్త కణాల సంఖ్య పెరిగి బలం వస్తుంది. కాన్సర్‌పై పోరాడే గుణాలు బొప్పాయిలో ఉన్నాయి. ఇందులో బీటాకెరోటిన్, లూటిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు కాన్సర్ వైరస్‌తో పోరాడతాయి. ఇది కొలన్, గర్భాశయ కాన్సర్‌లను తగ్గిస్తుంది. బొప్పాయి విటమిన్ ఎ, బీటా కెరోటిన్, జియాక్సంతిన్, సైప్టోక్సంతిన్, లుటిన్ వంటి విటమిన్లను, ఫ్లేవనాయిడ్లు ను కలిగి ఉండటం వల్ల వయస్సు పెరగటం వల్ల వచ్చే కంటి చూపు సమస్యలను తగ్గిస్తుంది. బీపీ, షుగర్ ఉన్నవాళ్లు కూడా బొప్పాయి తింటే మంచిదే.

# తీవ్రమైన ఒత్తిడితో బాధపడుతున్నారా..?

### అయితే ఈ ఫుడ్స్ తో ఒత్తిడికి చెక్?..!

ప్రస్తుతం ఈ బిజీ లైఫ్‌లో ఎవరైనా ఒత్తిడికి గురవుతారు. ఒత్తిడిలో ఏదైనా పనిపై దృష్టి పెట్టడం కష్టం. అంతే కాకుండా ఒత్తిడి మన ఆరోగ్యంపై కూడా చెడు ప్రభావం చూపుతుంది. అధిక రక్తపోటు వంటి తీవ్రమైన సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఉంది. ఒత్తిడి కారణంగా చాలా మంది చర్మం, జుట్టు కూడా ప్రభావితమవుతుంది. ఒత్తిడి కారణంగా జుట్టు రాలే సమస్య పెరుగుతుంది. ఈ రోజు ఈ కథనంలో ఒత్తిడి నుండి ఉపశమనంపొందడంలో మీకు సహాయపడే కొన్ని ఆహారాల గురించి చెప్పబోతున్నాం.

బెర్రీలుజబెర్రీలు ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దీని వల్ల మీ ఒత్తిడి చాలా వరకు తగ్గుతుంది. మీరు మీ ఆహారంలో స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీస్, బ్లాక్బెర్రీస్ మొదలైన పండ్లను చేర్చుకోవచ్చు. ఇవి విటమిన్ సి ప్రధాన మూలం. ఇది ఒత్తిడి, ఆందోళన నుండి ఉపశమనం అందిస్తుంది.



చిలగడదుంప

చిలగడదుంప ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో తినడానికి కూడా అంతే రుచిగా ఉంటుంది. ఇందులో ఉండే లక్షణాలు ఒత్తిడి స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. విటమిన్ సి, పొటాషియం ఇందులో తగినంత పరిమాణంలో ఉంటాయి. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది.

కొవ్వు చేప

కొవ్వు చేపలు అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలను తొలగించడంలో ప్రభావవంతంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇవి ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గించడానికి, మీరు మానసిక స్థితిని మెరుగుపరిచే సాల్మన్, సార్డిన్, మాకేరెల్ వంటి కొవ్వు చేపలను తినవచ్చు. మీరు అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్నారా.. అయితే ఈ ఇంటి చిట్కాలు పాటించండి..!

వెల్లుల్లి

వెల్లుల్లిని దాదాపు ప్రతి వంటగదిలో ఉపయోగిస్తారు. ఇందులో అధిక మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇది శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షిస్తుంది. వెల్లుల్లి తినడం వల్ల ఒత్తిడి కూడా తగ్గుతుంది.

గింజలు

పోషకాలు సమృద్ధిగా ఉండే గింజలు అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిని ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. పిండి పదార్థాలను తొలగించడానికి మీరు బాదం, పిస్తా, వాల్‌నట్‌లు మొదలైన వాటిని తినవచ్చు.

డార్క్ చాక్లెట్

డార్క్ చాక్లెట్‌లో యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది ఆందోళన సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. దీన్ని తినడం వల్ల ఒత్తిడిని పెంచే హార్మోన్లు అదుపులో ఉంటాయి.



# సేమియా, టమాటాలతో దోశలను ఇలా చేయండి..

### సూపర్‌గా ఉంటాయి..!

: మనం సేమియాతో రకరకాల వంటకాలను తయారు చేసుకుని తింటూ ఉంటాము. సేమియాతో చేసే వంటకాలు రుచిగా ఉండడంతో పాటు చాలా సులభంగా, చాలా తక్కువ సమయంలో ఈ వంటకాలను తయారు చేసుకోవచ్చు. సేమియాతో తరుచూ చేసే వంటకాలతో పాటు కింద చెప్పిన విధంగా దోశలను కూడా తయారు చేసుకుని తినవచ్చు. సేమియా, టమాటాలు కలిపి చేసే ఈ దోశలు క్రిస్పీగా, చాలా రుచిగా ఉంటాయి. వీటిని అప్పటికప్పుడు చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు. తరుచూ ఒకేరకం టిఫిన్స్ తిని బోర్ కొట్టిన వారు ఉదయం పూట సమయం తక్కువగా ఉన్న వారు ఈ దోశలను తయారుచేసుకుని తినవచ్చు. ఎంతో రుచిగా ఉండే ఈ సేమియా టమాట దోశలను ఎలా తయారు చేసుకోవాలి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకు ందాంసేమియా అర కప్పు, బొంబాయి రవ్వ అర కప్పు, టమాటాలు3, ఎండుమిర్చి 3, అల్లం అర ఇంచు ముక్క, జీలకర్ర అర టీ స్పూన్, చిన్నగా తరిగిన ఉల్లిపాయ 1, తరిగిన కొత్తిమీర కొద్దిగా, ఉప్పు తగినంత,నీళ్లు తగినన్ని, గోధుమపిండి ఒక టేబుల్ స్పూన్. సేమియా టమాట దోశ తయారీ విధానం..ముందుగా కళాయిలో సేమియాను వేసి దోరగా వేయించి గిన్నెలోకి తీసుకోవాలి.

# అక్కినేని శత జయంతి శతకోటి నివాళి!



దిగ్గజ నటుడు అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి ఉత్సవాలను తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఘనంగా జరుపుకుంటోంది. సినీ లోకం ఆ మహానటుడికి ఘనంగా నివాళులర్పిస్తున్నారు.

అక్కినేని కేవలం తెలుగు సినిమాకే కాదు భారతీయ సినియా దిగ్గజాల్లో ఒకరు. దశాబ్దాల పాటు తెలుగు తెరను ఏలిన ఇద్దరు అగ్రనటులలో ఒకరు నందమూరి తారకరామారావు ..ఇంకొకరు అక్కినేని. సెప్టెంబర్ 20 అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి. నటుడిగా ఆయన గురించి చెప్పాలంటే ...పౌరాణికాల్లో ఎన్టీ రామారావు... సాంఘికాల్లో నాగేశ్వరరావు. మన తొలి తరం తెలుగు నటులందరూ మొదట నాటకాల్లో నటించినవారే. అంటే, గొంతెత్తి డైలాగులు చెప్పినవారే. చేతులను విపరీతంగా కదిలిస్తూ అభినయించినవారే. అంటే, ఆంగికం, వాచికం రెండూ గట్టిగా చేసేవారు. అక్కినేని కూడా ఆ సంప్రదాయం నుంచి వచ్చిన నటుడే. అందులోనూ ఆడవేషాలు వేసిన అనుభవంతో చలనచిత్రాల్లో నాయకుడైన అపురూపమైన జీవితం ఆయనది. కానీ, సినిమా నటనకు, నాటకరంగ నటనకు ఉన్న తేడాను ఆయన పట్టుకున్నంత వేగంగా మరో నటుడు పట్టుకోలేదు.సినిమాల్లో అరవనక్కరలేదు. చేతులు ఎడాపెడా ఊపనక్కరలేదు. నాటకాల్లో అది తప్పదు. అయిదో వరసలో ఉన్న ప్రేక్షకుడికి కూడా కనిపించాలి, వినిపించాలి కనక. సినిమాకు సాత్వికాభినయం అన్నిటికంటే ముఖ్యం. అది అక్కినేని చాలా త్వరగానే గ్రహించారు. ఇక, కళ అంటే వాస్తవికతాభ్రాంతిని కలిగించేది. అది వాస్తవికత కాదు. దానిని క్షుణ్ణంగా అర్థం చేసుకున్న నటుడు అక్కినేని. అందుకే ఆయన పాత్రలో లీనమైనట్టు కనిపిస్తారే కానీ నిజంగా లీనమవరు. అప్పటిదాకా అభినయించిన పాత్ర భావోద్వేగాల నుంచి తేలికగ బయటపడటం అక్కినేని ప్రత్యేకత. తను ఒక నటుడిని మాత్రమే కానీ, తను విప్రనారాయణో, సురేంద్రబాబో, డాక్టర్ చక్రవర్తో, దేవదాసో, నారదుడో, కాళిదాసో, జయదేవుడో కాదన్న స్పృహ ఆయనను నటిస్తున్నప్పుడు కూడా వీడలేదు. ఈ ఎరుక ఉండడం మామూలు విషయం కాదు. కొందరు నటులు పాత్రల్లో లీనమైపోయి, షూటింగ్ తర్వాత కూడా మామూలు మనఃస్థితి చేరుకోలేకపోవడం అక్కినేని కాలంలో జరిగేది. కానీ, ఆయనలో ఆ లక్షణాలే లేవు. నటనను నటనగా సంపూర్ణంగా అర్థం చేసుకున్నారు కనకే, తను నాస్తికుడై ఉండీ, భక్తిపాత్రలను అంత గొప్పగా పోషించగలిగారు. తను నిజంగా అసాధారణ భక్తుడినని ప్రేక్షకులను నమ్మించగలిగారు. అలాగే, ఒక్క పెగ్గూ తాగకుండా దేవదాసును మన కళ్లముందు సాక్షాత్కరింపజేయగలిగారు. నటుడిగా ఆయనలో ఉన్న మరో గొప్పగుణం, తన పరిమితులు తెలిసి ఉండడం. ఏ పాత్ర తను వేస్తే బాగుంటుందో, ఏది తనకు నప్పదో ఆయనకు స్పష్టంగా తెలుసు. ఎందుకంటే, ఆయనకు ప్రేక్షకులే పరమప్రమాణం. ఏది చేసినా, ప్రేక్షకుల మెప్పును పొందుతానా, ప్రేక్షకులు తనని ఈ పాత్రలో ఆమోదిస్తారా అని ఆలోచించారే తప్ప, తన అహాన్ని సంతృప్తిపరచుకోవడానికి ఏ పాత్రనైనా తను చెయ్యగలనని అనుకోలేదు. ఆ కారణంగానే పౌరాణిక పాత్రలు కొన్నింటిని తిరస్కరించారు. అంతమాత్రాన ఆయన సవాళ్లను స్వీకరించలేదని కాదు. దానికి మంచి ఉదాహరణెళి 'మిస్సమ్మ' లో రెండో ప్రాధాన్యం ఉన్న పాత్రను వెంటనే ఒప్పేసుకోవడం. అప్పటికే దేవదాసుతో శిఖరాగ్రం చేరుకున్న తను, మిస్సమ్మలో రెండో స్థాయి పాత్రను ఎందుకు ఒప్పుకున్నట్టు? తన నటనపై తనకున్న విశ్వాసంతోనే. తను విషాదపాత్రలతో సరిసమానంగా హాస్యపాత్రను కూడా రక్తికట్టించగలననే నమ్మకంతోనే. అతిగా నటించడం అక్కినేని లక్షణం కాదు. ఆయన నటనలో పాత్ర ఔచిత్యం ఎక్కడా దెబ్బతినదు. పాత్రను అర్థం చేసుకోవడంలో దిట్ట కనకే ఆయన నవలానాయకుడిగా సులువుగా ఒదిగిపోయారు. ఆయనే పదేపదే చెప్పుకున్నట్టు, నిజంగా తనది హీరో పర్సనాలిటీ కాదు. కానీ ఎప్పుడూ మన కళ్లలో హీరోగానే ఉంటారు.



# ఆమెతో శృంగారం..

## వెన్నులో వణుకు పుట్టింది..

### తమన్నా బాయ్ ఫ్రెండ్ సంచలన వ్యాఖ్యలు

బాలీవుడ్ నటుడు విజయ్ వర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నాని నటించిన %వీజూ% సినిమాతో తెలుగువారికి కూడా సుపరిచితుడే.

విలన్ గా, హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంటున్న విజయ్.. మిల్కీ బ్యూటీ తమన్నా బాయ్ ఫ్రెండ్ గా మరింత పేరు తెచ్చుకున్నాడు. ఈ ఏడాది మొదట్లో ఈ జంట లిప్ కిస్ చేస్తూ కెమెరా కంటికి చిక్కింది. అప్పటినుంచి వీరిద్దరి మధ్య ప్రేమాయణం నడుస్తుందని పుకార్లు షికార్లు చేసాయి. ఇక ఈ మధ్యనే తమన్నా.. విజయ్ పై ప్రేమను అధికారికంగా రివీల్ చేసింది. అతనితో ఉంటే తనకు ఆనందంగా ఉంటుందని, తనను పూర్తిగా అర్థం చేసుకున్న వ్యక్తి విజయ్ అని చెప్పుకొచ్చింది. ఇక విజయ్ సైతం తమన్నాపై ఒక్క మాట కూడా పడకుండా కాపాడుకుంటూ వస్తున్నాడు. ఇంకోపక్క వీరిద్దరూ త్వరలోనే పెళ్లి కూడా చేసుకోబోతున్నారని తెలుస్తోంది.

%ఝుఌఝుఅఝుష్ట దీష్ట్రఘ్ఝు%: మహిళా బిల్లు ఆమోదం.. హర్షం వ్యక్తం చేసిన మిల్కీ బ్యూటీ

ప్రస్తుతం తమన్నా, విజయ్ తమ కెరీర్లను సెట్ చేసుకొనే పనిలో ఉన్నారు. ఇక విజయ్ వర్మ ప్రస్తుతం జానే జాన్ అనే వెబ్ సిరీస్ లో నటిస్తున్నాడు. ఇందులో కరీనా కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. త్వరలోనే ఈ సిరీస్ స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఇక ఈ సిరీస్ ప్రమోషన్స్ లో భాగంగా కరీనా గురించి విజయ్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. " కరీనా కపూర్ తో నటించడం ఎంతో ఆనందంగా ఉంది. ఆమె ఒక గొప్ప నటి. మంచి మనసున్న మనిషి.. ఆమెతో ఎప్పటినుంచో నటించాలని అనుకున్నాను .. ఇప్పటికి తీరింది. ఇక కరీనాతో శృంగార సన్నివేశాలు చేయాలంటే.. భయమేసింది. ఇంకా చెప్పాలంటే.. నా శరీరం మొత్తం భయంతో వణికింది" అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

## వీడే సింగిల్ విడుదలకి టైమ్ లాక్



వంశీ దర్శకత్వంలో టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ 'టైగర్ నాగేశ్వరరావు' సినిమా ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ సినిమాలో బాలీవుడ్ గ్లామర్ బ్యూటీ కృతి సనన్ సోదరి నుపుర్ సనాన్ అండ్ ప్రముఖ మోడల్ గాయత్రీ భరద్వాజ్ హీరోయిన్స్ గా నటించనున్నారు.అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టైగర్ నాగేశ్వరరావు సినిమా యొక్క రెండవ సింగిల్ ని వీడే అనే టైటిల్ తో ఈరోజు రాత్రి 07:02 గంటలకు పూర్తి పాటను అధికారికంగా విడుదల చేయనున్నట్లు చిత్ర నిర్మాతలు ప్రకటించారు. అనురాగ్ కులకర్ణి పాడిన ఈ పాటకి ప్రతిభావంతులైన చంద్రబోస్ లిరిక్స్ అందించారు.ఈ చిత్రం అక్టోబర్ 20, 2023న గ్రాండ్ రిలీజ్ కానుంది. అనుపమ్ ఖేర్, రేణు దేశాయ్ మరియు జిషు సేన్‌గుప్తా ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు.

## జవాన్' 13 రోజుల వరల్డ్ వైడ్ కలెక్షన్స్

సౌత్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుక్ ఖాన్ నటించిన 'జవాన్' సినిమా సెప్టెంబర్ 7, 2023న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

ఈ సినిమా విడుదలైన అన్ని చోట్ల పాజిటివ్ టాక్ ని సొంతం చేసుకుంటుంది. లేటెస్ట్ రిపోర్ట్స్ ప్రకారం, ఈ సినిమా వరల్డ్ వైడ్ బాక్స్‌ఆఫీస్ వద్ద 906.85 కోట్లు వసూళ్లు చేసినట్లు సమాచారం.

ఈ మూవీలో షారూఖ్ ఖాన్ సరసన జోడిగా లేడీ సూపర్ స్టార్ నయనతార నటిస్తుంది. ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌లో కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి,



ప్రియమణి, సన్యా మల్హోత్రా అండ్ సునీల్ గ్రోవర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ సినిమాని నిర్మిస్తుంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనున్నారు.

## అజిత్‌తో దూకుడు మిస్ అయిన శ్రీను వైట్ల

ప్రతి సినిమాతో ఫ్యాన్స్ ని అలరిస్తున్న అజిత్ డిఫరెంట్ కథలతో వస్తుంటారు. తెలుగు దర్శకులు తమిళ హీరోలను డైరెక్ట్ చేయడం కొత్తేమి కాదు. అయితే అజిత్ ని డైరెక్ట్ చేసే అవకాశం ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్ల మిస్ చేసుకున్నారట.
సూపర్ స్టార్ మహేష్ తో దూకుడుతో శ్రీను వైట్ల అందుకున్న సక్సెస్ ఏంటో తెలిసిందే. టాలీవుడ్ స్టార్స్ ని డైరెక్ట్ చేసిన శ్రీను వైట్ల అజిత్ ని డైరెక్ట్ చేసే అవకాశం వచ్చిందట. ఒకసారి అజిత్ ని కలిసినప్పుడు ఆయన దూకుడు సినిమా చూసి బాగా నచ్చిందని అన్నారట.
కుదిరితే దాన్ని తమిళంలో రీమేక్ చేద్దామని అన్నారట. అయితే అజిత్ దూకుడు రీమేక్ కు రెడీ అని చెప్పినా ఆ టైం లో శ్రీను వైట్ల ఎన్.టి.ఆర్ తో బాద్షా సినిమా చేస్తుండటం వల్ల ఆ ఛాన్స్ వదులుకున్నారట. అయితే శ్రీను వైట్ల కాదనే సరికి అజిత్ కూడా దూకుడు రీమేక్ ని లైట్ తీసుకున్నారట.

# పూజల కోసం వెళితే..పెళ్లి అంటూ ర్యూమర్



**నటి సాయిపల్లవి పెళ్లిపై అసలు నిజం ఇదే**

సాయి పల్లవి, దర్శకుడు రాజ్ కుమార్ పెరియాస్వామి పెళ్లి చేసుకున్నారు అని, ఇదే సాక్ష్యం అన్నట్లుగా దండలు వేసుకుని ఉన్న ఫోటోలను చాలా మంది షేర్ చేస్తున్నారు. సాయి పల్లవి ఈ మధ్య కాలంలో సినిమాలు కాస్త తగ్గించింది. పెళ్లి చేసుకోవడం కోసమే సాయి పల్లవి సినిమాలను తగ్గించి ఉంటుందేమో అంటూ కొందరు మాట్లాడుకుంటున్నారు

. సోషల్ మీడియాలో వైరల్ అయిన పెళ్లి వార్తలు పూర్తిగా అవాస్తవం. ఒక సినిమా పూజా కార్యక్రమాల సందర్భంగా తమిళ్ సాంప్రదాయం ప్రకారం యూనిట్ సభ్యులు అంతా కూడా మెడలో దండలు వేసుకుని పూజ లో పాల్గొన్నారు. సాయి పల్లవి మరియు దర్శకుడు రాజ్ కుమార్ వరకు క్రాప్ చేసి చాలా మంది ఇద్దరి పెళ్లి అంటూ ప్రచారం చేస్తున్నారు. ఒబెనీ ఫీ।జీట - మల్లె తీగరోయ్ మనసే లాగుతోందిరోయ్..! శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తుంది. ఆ సినిమా పూజా కార్యక్రమం సందర్భంగా మెడలో ఉన్న దండలతో కనిపించడంతో పెళ్లి వార్తలు మొదలు అయ్యాయి. సాయి పల్లవి తో విరాట పర్వం సినిమాను రూపొందించిన వేణు ఉడుగుల అసలు విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేశాడు. ఇన్నాళ్లు బ్రేక్ తీసుకున్న సాయి పల్లవి మెల్ల మెల్లగా స్పీడ్ పెంచింది

. తెలుగు లో చాలా కాలం తర్వాత నాగ చైతన్య హీరోగా అల్లు అరవింద్ నిర్మిస్తున్న సినిమా లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధికారికంగా ఈ సినిమా ప్రకటన వచ్చింది. హీరోయిన్ గా
ఇంత బిజీగా ఉన్న సమయంలో సాయి పల్లవి పెళ్లి చేసుకోవడం అనేది పూర్తిగా అవాస్తవం అని తెలిసినా కూడా జనాలు మాత్రం ఫోటోలు చూడగానే ఏదో ఉంది అన్నట్లుగా నమ్ముతున్నారు.